# ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ
(Primary Health Care)

## డి. ప్రాథమిక వైద్య పరిచర్య
(Primary Medical Care)

శ్రీమతి బి.ఎల్.పి. హెలెన్ రాజకుమారి

సిస్టర్ ట్యూటర్, ఎమ్‌పిహెచ్‌డబ్ల్యు (ఎఫ్) స్కూల్, ఆర్.టి.సి. (ఎఫ్) స్కూల్

కర్నూలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము

సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ మిడ్‌వైఫరి ట్రైనింగ్ (సి.ఎ.ఎమ్.టి)

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్

వెంగళరావునగర్, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రం

## విజ్ఞప్తి

స్త్రీ ఆరోగ్య కార్యకర్త విద్యకు సంబంధించి రూపొందించబడిన పాఠ్యాంశాల మొదటి ప్రతి విడుదల చేయబడినది. పాఠ్యాంశాలు సంబంధిత నర్సింగ్ నిపుణులచే వ్రాయబడినవి. నాణ్యతా పెంపుకై పాఠ్యాంశాలను నిష్ణాతులచే తుది మెరుగులు దిద్దబడినవి. ఇందులో ప్రధాన పాత్ర వహించు అధ్యాపకులుగా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించు సమయంలో అచ్చు మరియు సాంకేతిక తప్పులను గుర్తించగలరు. వాటిని జాబితాగా రూపొందించి కమీషనర్, కుటుంబ సంక్షేమశాఖ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్, హైదరాబాదు వారి దృష్టికి తీసుకువచ్చి పాఠ్యాంశాల నాణ్యతాభివృద్ధికి ప్రధాన నిర్దేశకులు కాగలరని ఆశిస్తున్నాము.

**తెలియచేయవలసిన చిరునామా**


జాయింట్ డైరెక్టర్ (పిఎస్ఎస్పి)
కమీనరేట్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ
కోఠి, హైదరాబాద్

డైరెక్టర్
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్‌ఫేర్
వెంగళరావు నగర్, హైదరాబాద్
ఫోన్ : 040-23810400 / 23810416
E-mail : iihfw6_hyd@rediffmail.com
ceo_iihfw@talangana.gov.in

# ముందుమాట

సమాజంలో ఆరోగ్యాభివృద్ధికి స్త్రీ ఆరోగ్య కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రాథమిక పాత్ర వహిస్తుంది. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో సత్‌సంబంధాలను కలిగి సమయానికి ప్రాథమిక ఆరోగ్య వైద్యము మరియు సలహా సూచనలను అందిస్తుంది. అవసరమైనప్పుడు మెరుగైన సేవల కొరకు ఉన్నత వైద్య సదుపాయాలకు రెఫర్ చేస్తుంది. ఆరోగ్య కార్యకర్త మాతాశిశు ఆరోగ్య సేవలందించి వారి ఆరోగ్యాన్ని కాపాడుటలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ మాతాశిశు మరణాలు తగ్గించుట కొరకు తన వంతు కృషి చేస్తుంది. వీటితో పాటుగా ప్రభుత్వముచే అమలుపరచబడు అన్ని ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సేవలు ప్రజలకు అందిస్తుంది. ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎదురగు ఆటంకాలను ఇతర విభాగాలు, స్థానిక సంస్థలు, నాయకులు, ప్రజల సమన్వయంతో అధిగమిస్తుంది. అదే విధంగా ఇతర విభాగాల సమన్వయ, సహాకారాలు అవసరమైన కార్యక్రమాలను వారి సహాయ సహకారాలతో విజయవంతంగా నిర్వర్తిస్తుంది.

ఇటు ప్రధాన పాత్ర పోషించి ప్రజా ఆరోగ్య సంక్షేమానికి తోడ్పడు ఆరోగ్య కార్యకర్త విద్యబోధనకు భారత ప్రభుత్వము ఇంటర్మీడియెట్ ప్రవేశ అర్హతగా నిర్ణయించి మొదటి వార్షిక పాఠ్యాంశాలైన సమాజ ఆరోగ్య పరిచర్య, ఆరోగ్య అభివృద్ధి, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, పిల్లల ఆరోగ్య పరిచర్య, ప్రధాన అంశాలుగా పొందుపర్చారు.

ఆరోగ్య కార్యకర్త విద్యార్హతను పొందుటకు అవసరమైన అంశాలకు సంబంధించిన సమాచారము అందించుటకు అనుకూలంగా పాఠ్యాంశ ప్రణాళికను రూపొందించి, వాటిని ఆయా రాష్ట్రాల భాషలలో రూపొందించు కొనవలసినదిగా నిర్దేశించినారు. తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పాఠ్యాంశాల రూపకల్పన బాధ్యతను, సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ మిడ్‌వైఫరీ ట్రైనింగ్ విభాగము, భారతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శిక్షణా సంస్థకు అప్పగించినారు. వారు సంబంధిత పాఠ్యాంశ నిపుణులచే రచింప చేసి, నిష్ణాతులచే తుది మెరుగులు దిద్దించి, నాణ్యతా పెంపుకై ప్రధాన పాత్ర వహించు అధ్యాపకుల సలహా సూచనల కొరకు తొలిప్రతిని విడుదల చేయుచున్నాము. ఈ మహోన్నత కార్యక్రమములో నాణ్యత పెంపుకై తోడ్పడు అధ్యాపకులు అభినందనీయులు.

ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి ఆరోగ్య కార్యకర్త కోర్సు విద్యార్థులకు పాఠ్యాంశాలను పుస్తకరూపంలో అందించుటకు నిరంతర సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహించిన కమీషనర్, శ్రీమతి పూనం మాలకొండయ్య, ఐ.ఎ.ఎస్., ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి కృతజ్ఞతలు.

పాఠ్యాంశ రచనాకర్తల కృషి హర్షణీయం. రచించిన పాఠ్యాంశాల నాణ్యత పెంపొందించుటకు నర్సింగ్ సిబ్బంది శ్రీమతి అన్నమేరి, శ్రీమతి ప్రమీలా రాణి మరియు శ్రీమతి సుందరి నిర్వర్తించిన పాత్ర గుర్తింపదగినది. తొలి ప్రతి విడుదలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన శ్రీ ఎస్. గోపికాంత్ రెడ్డి, సెక్రటరీ, భారతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శిక్షణా సంస్థ వారికి అభినందనలు.

ఈ పాఠ్యాంశాలలో పొందుపర్చబడిన పరిజ్ఞానాన్ని విద్యార్థులు కూలంకుషంగా అవపోషణ పట్టి ఆయా పాఠ్యాంశాలలో నిష్ణాతను, నైపుణ్యతను సాధించుకొని ప్రజా ఆరోగ్య సంక్షేమం కొరకు పాటు పడుతూ ఆరోగ్య సూచికలను మెరుగుపరచగలరని ఆశిస్తూ.....

**శ్రీ టి. గోపాల్ రెడ్డి**

**డైరెక్టరు**

భారతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శిక్షణా సంస్థ

2015

# ప్రాథమిక వైద్య పరిచర్య

**(Primary - Medical Care)**

థియరీ / పాఠ్యాంశము : 20 గం॥
చేసి చూపుట : 20 గం॥
మొత్తము : 40 గం॥

## విషయసూచిక


**యూనిట్-1 :** (థియరి : 5 గం॥; చేసి చూపుట : 4 గం॥; మొత్తం : 9 గం॥)

| | | |
|---|---|---|
| 1. | మందులు – రకములు | 1-13 |
| 1.1 | వివిధ చికిత్సా విధానములు : అల్లోపతి మరియు ఆయుష్ | 1 |
| 1.2 | మందుల వర్గీకరణ | 2 |
| 1.3 | మందుల రూపములు మరియు లక్షణములు | 4 |
| 1.4 | మందులు ఇచ్చుటలో వాడు సంక్షిప్త నామములు | 7 |
| 1.5 | మందుల నిర్వహణ | 10 |
| 1.6 | మందుల మోతాదును లెక్కకట్టుట | 11 |

**యూనిట్-2 :** (థియరి : 5 గం॥; చేసి చూపుట : 10 గం॥; మొత్తం : 15 గం॥)

| | | |
|---|---|---|
| 2. | మందులను ఇచ్చు విధానము | 14-31 |
| 2.1 | మందులను ఇచ్చు మార్గములు | 15 |
| 2.2 | మందులను ఇచ్చుటలో పాటించవలసిన సూత్రములు, జాగ్రత్తలు | 29 |
| 2.3 | గమనించవలసిన విషయములు మరియు నిక్షిప్తము లేక రికార్డు చేయుట | 31 |

**యూనిట్-3 :** (థియరి : 5 గం॥; చేసి చూపుట : 2 గం॥; మొత్తం : 7 గం॥)

| | | |
|---|---|---|
| 3. | చిరువ్యాధుల చికిత్సలలో వాడు మందులు | 32-38 |
| 3.1 | జ్వరము, జలుబు, దగ్గు, బాధలు, మరియు నొప్పులు కొరకు వాడు సాధారణ మందులు | 33 |
| 3.2 | ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రములోని మందుల పెట్టె (కిట్) లో ఉన్న మందులు మరియు సామగ్రి వాటి ఉపయోగము | 36 |
| 3.3 | మందులను భద్రపరచుట మరియు జాగ్రత్తలు | 37 |

**యూనిట్-4 :** (థియరి : 5 గం॥; చేసి చూపుట : 4 గం॥; మొత్తం : 9 గం॥)

| | | |
|---|---|---|
| 4. | అత్యవసర సమయములలో వాడు సాధారణ మందులు | 39-47 |
| 4.1 | ప్రోటోకాల్‌ను అనుసరించి మెథర్జిన్, మీసోప్రోస్టాల్, ఇంజక్షన్ ఆక్సిటోసిన్, ఐ.వి ద్రావకములు యాంటిబయోటిక్ మందులు మరియు మెగ్నీషియమ్ సల్ఫేటు మందు, డెరిఫిలిన్, ఎవిల్ మరియు ఇతర యాంటి హిస్టమినిక్ మందులు, పెథిడిన్, విటమిన్ కె, యాంటిరేబిస్ టీకా యాంటీస్నేక్ వెనమ్ (పాముకాటు విరుగుడు మందు) ఇచ్చుట | 39 |
| 4.2 | అత్యవసర మందులు ఇచ్చుటలో తీసికొను జాగ్రత్తలు | 46 |
| 4.3 | అత్యవసర మందులను భద్రపరచుట మరియు తీసుకొనవలసిన జాగ్రత్తలు | 46 |
| | అనుబంధము : అల్లోపతి మందుల ఉపయోగములు వాడు విధానముల సూచిక | 48-68 |

యూనిట్ - 1

# మందులు - రకములు

**పాఠ్యాంశము : 5 గం॥**

**చేసి చూపుట : 4 గం॥**

## నేర్చుకోవలసిన విషయములు

1.1 వివిధ చికిత్సా విధానములు : అల్లోపతి మరియు ఆయూష్

1.2 మందుల వర్గీకరణ

1.3 మందుల రూపములు మరియు లక్షణములు

1.4 మందులు ఇచ్చుటలో వాడు సంక్షిప్త నామములు

1.5 మందుల నిర్వహణ

1.6 మందుల మోతాదును లెక్కకట్టుట

## ఆశించిన ఫలితములు

- వివిధ చికిత్స విధానములను పేర్కొనుట
- సంక్షిప్త నామముల (Abbreviations) వాడుకను అర్ధము చేసుకొని వాడుక చేయించుట
- మందుల మోతాదులను లెక్కకట్టుట నేర్పించుట
- మందుల వర్గీకరణను అర్ధము చేయించుట

## ఉద్దేశ్యములు

ఆరోగ్య కార్యకర్త - విద్యార్థులు ఈ అధ్యాయము నేర్చుకొనుట ద్వారా

- మందులు ఇచ్చునపుడు చికిత్స విధానములను, వర్గీకరణను అవగాహన చేసుకొని ఆచరణలో పెట్టుదురు
- సంక్షిప్త నామములను నేర్చుకొనుట ద్వారా డాక్టరు ప్రిస్క్రిప్షన్ సరిగా అర్ధము చేసికొని మందులను ఇచ్చెదరు.
- మందుల మోతాదులను లెక్కకట్టుట నేర్చుకొని, సరి అయిన మోతాదులో మందుల ఇచ్చెదరు. బోధన మరియు నేర్చుకొను పద్ధతులు, లెక్చర్, చర్చ చేసి చూపించుట, ఫార్మసి విసిట్ మరియు వివిధ మందుల అధ్యయనము.

## బోధన అధ్యయన చర్యలు

- లెక్చర్; చర్చ; ఫార్మసి విజిట్ ; డ్రగ్‌స్టడి; మందుల మోతాదులను లెక్కకట్టుట

## 1.1 వివిధ చికిత్సా విధానములు : అల్లోపతి మరియు ఆయుష్

నిర్వచనము : ఫార్మకాలజీ అనగా వివిధ ఔషధములు పనిచేసే విధానాన్ని తెలుసుకునే శాస్త్రము. ఈ పదము 'పార్మకాన్' అనే గ్రీకు పదము నుంచి వచ్చినది. ఔషధము వలన ఉపయోగములు:

1. వ్యాధిని నయము చేయుటకు (కుదుర్చు ఔషధము)
2. వ్యాధిని నిరోధించుటకు (నిరోధక ఔషధము)
3. రోగ నిర్ధారణమునకు (ఉదా బేరియం)
4. లక్షణముల తాత్కాలిక ఉపశమనమునకు

వివిధ చికిత్సా విధానములు

1) అల్లోపతి (Allopathic)

2) ఆయుష్ (AYUSH)

A - Ayurveda (ఆయుర్వేద)

Y - Yoga (యోగ)

U - Unani medicine (యునాని)

S - Siddha (సిద్ధ)

H - Homeopathy (హోమియోపతి)

**ఔషధముల మూలములు (Sources of drugs)**

ఆహారము వలెనే ఔషధములు కూడ చాలా వరకు మొక్కల నుండి, ఖనిజముల నుండి, జంతువుల మూలముల నుండి లభించుచున్నవి. కొన్ని ఔషధములు వాయు రూపములో, రసాయన పదార్ధముల నుండి కృత్రిమముగ తయారు చేయబడును. వీటిని సింథటిక్ డ్రగ్స్ అందురు.

1. **మొక్కలు** – వేళ్ళు, ఆకులు, ఇతరభాగములు ఉపయోగపడును. ఉదాహరణ "పాక్స్‌గ్లోవ్" మొక్క ఆకులనుండి డిజిటాలిస్, కాఫీగింజల నుండి "కాఫీన్", బెల్లోడోనా నుండి అట్రోపిన్.
2. **ఖనిజములు** – కాల్షియం, ఇనుము, సోడియం, పోటాషియం, మెగ్నీషియం ఇతర లవణములు
3. **జంతువుల నుండి ఉత్పత్తి అగునవి** – ఉదా ఇన్సులిన్, థైరాయిడ్ నుండి తీసిన సారము, చేపనూనె వాక్సిన్‌లు, సీరమ్‌లు మొదలగున్నవి.
4. **రసాయన పదార్థములు** – సింతటిక్ డ్రగ్‌ల ఉత్పాదనలో వీటిని వాడుదురు – ప్రాణవాయువు, బొగ్గుపులుసుగాలి, నైట్రిస్ ఆక్సిడ్.
5. **యాంటీ బయోటిక్స్ :** ఇవి కొన్ని సూక్ష్మక్రిముల ఉత్పత్తి చేసే రసాయన పదార్ధములు. ఇవి ఇతర హానికరమైన క్రిముల పెరుగుదలను నివారించును. వీటిని కొన్నింటిని సింథటిక్‌గా తయారు చేయబడుచున్నవి. ఉదా : పెన్సిలిన్ ట్రైసైక్లిన్, క్లోరోమైసిటిన్

## 1.2 మందుల వర్గీకరణ

- అనాల్జసిక్స్ (Analgesics) : ఇవి నొప్పిని నివారించు ఔషధములు ఉదా : ఆస్పిరిన్, పారాసిటమాల్, పెతెడిన్
- ఎనస్థటిక్స్(Anaesthetic) : నాడీ వ్యవస్థ మొద్దు బారునట్లు చేయుటకు, బాధ తెలియకుండ చేయుటకు వాడు మందులు ఉదా : ఈథర్, నైట్రస్ ఆక్సైడ్, నోవాకైన్
- ఆంటాసిడ్స్ (Antacids) : ఇవి కడుపులోని ఆమ్ల లక్షణములను తగ్గించు మందులు ఉదా : మెగ్నీషియం, ట్రైసిలికేట్, అల్యూమినియం హైడ్రాక్సైడ్
- ఆంతెలెమింటిక్స్ (Anthelmentics) : ఇవి కడుపులోని పురుగులను చంపుటగాని లేదా బలహీనపరచి విరేచనములో బయటికి వచ్చునట్లు చేయుటగాని చేయు మందులు. ఉదా॥ పెపరజైన్ (ఆంటీపార్) బిఫీనియం (ఆల్కోపార్) టెట్రాక్లోరోతైలీన్ (TCE)
- ఆంటీబయోటిక్స్ (Antibiotics) : ఇవి ప్రాణుల నుండి తయారు చేయు సూక్ష్మక్రిమి సంహారక ఔషధములు ఉదా॥ పెన్సిలిన్‌ను బూజు (Mould) నుండి తయారు చేయుదురు. "ఆంపిసిలిన్" – ఒక రకమైన పెన్సిలిన్. మామూలు పెన్సిలిన్ కంటే ఇది ఎక్కువ రకముల సూక్ష్మజీవులమీద పనిచేయును. ఇతర ఆంటీ బయోటిక్స్‌లో పేర్కొనదగినవి. టెట్రాసైక్లిన్స్, క్లోరామిఫెనికోల్, ఎరిత్రోమైసిన్, స్ట్రెప్టోమైసిన్.
- విరుగుడు మందులు (Antidotes) : విషమునకు విరుగుడుగా ఇవి పనిచేయును ఉదా॥ ఆమ్ల సంబంధమైన విషమునకు పల్చన చేసిన క్షారము (Alkali) విరుగుడు.
- ఆంటీ హిస్టామిన్స్ (Anti-histamines) : ఎలర్జీ కూడిన ప్రతిచర్యలకు, వాంతులకు ఈ మందులు ఉపయోగపడును, వీని వలన నిద్రమత్తు కూడా ఏర్పడును. ఉదా : ప్రొమెతజైన్ (ఫెనర్గన్).
- ఆంటీ పైరెటిక్స్ (Antipyretics) : ఇవి జ్వరం వచ్చు కారణం మీద పని చేయవు. కాని తాత్కాలికముగా జ్వర తీవ్రతను తగ్గించు మందులు. ఉదా : పేరాసిటమాల్, ఆస్పిరిన్
- ఎపెరియంట్స్ (Aperients) : ఇవి ప్రేవులలో "పెరిస్టాల్‌సిస్" చలనమును ప్రేరేపించి విరేచనము అగుటకు తోడ్పడును.
- లాక్సిటెవ్స్ : ఇవి 1,2 విరేచనములు మాత్రమే అగునట్లు చేయును. ఉదా : లిక్విడ్ ఫారఫిన్, మిల్క్ ఆఫ్ మెగ్నీషియా భేది మందులు (షర్‌గెటివ్స్) మరింత తీవ్రముగా పనిచేసి ఎక్కువ విరేచనములగునట్లు చేయును. ఉదా : ఆముదము, మెగ్నీషియం సల్ఫేటు.
- కార్మినేటివ్స్ (Carminatives) : కడుపులోగాని, ప్రేవులలోగాని గ్యాస్ చేరినపుడు దానిని బయటకు వచ్చునట్లు చేయును. ఉదా : పెప్పర్‌మెంట్, అల్లము.
- డయూరెటెక్స్ (Diuretics) : మూత్రమును ఎక్కువ వచ్చునట్లు చేయు మందులు. ఉదా : పొటాషియం సిట్రేట్, లాసిక్స్

- ఎమెటిక్స్ (Emetics) : వాంతి కలిగించు పదార్థములు. ఉదా : ఉప్పు ఎక్కువగా కరిగించిన ద్రావణము, ఆవాలు.
- ఎక్స్‌పెక్టోరెన్ట్స్ (Expectorants) : దగ్గు వచ్చి కళ్ళె పడిపోవునట్లు చేయు మందులు. అవి శ్వాస నాళముల (Bronchi) లోని స్రావాలను పలుచన చేసి బయటికి వచ్చునట్లు చేయును. ఉదా : పొటాషియం అయోడైడ్, అమోనియం కార్బోనేట్.
- ఫంగిసైట్స్ (Fungicides) : నోటిలోని తెల్లపొర (Thrush), తామర (Ringworm) వంటి వ్యాధుల మీద ఇది పని చేయును. ఉదా : నైస్‌టాటిన్, జెన్షన్ వైలెట్, విట్‌ఫీల్డ్ ఆయింట్‌మెంట్.
- హిప్నోటిక్స్ (Hypnotics) – ఇవి నిద్రను కలిగించును కాని నొప్పిని మాత్రము తగ్గించక పోవచ్చును. ఉదా॥ బ్రోమైడ్, బార్బిట్యురేట్స్.
- ఇన్‌సెక్టిసైడ్స్ (Insecticides) : ఇవి పేలు మొదలగు వానిని నిర్మూలించు మందులు. ఉదా : గెమెక్సిన్, బెంజైల్ బెంజోయేట్, సల్ఫర్ ఆయింట్‌మెంట్.
- నార్కోటెక్స్ (Narcotics) : ఇవి బాధ తగ్గించుచూ నిద్దుర వచ్చునట్లు చేయు మందులు. ఉదా : మార్ఫియా
- సెడెటెవ్స్ (Sedatives) : ఇవి చిరాకుగా ప్రకంపనములతో (Convulsions) ఉండు రోగిని శాంతపరచు మందులు. ఉదా : ఫినబార్బిటోన్ (లూమినల్), ఫెరాల్డీహైడ్
- సల్ఫోనమైడ్స్ (Sulphonamides) : ఇవి మూత్రనాళపు ఇన్‌ఫెక్షన్ వంటి మామూలు ఇన్‌ఫెక్షన్‌లను తగ్గించుటకు ఉపయోగపడును. ఉదా॥ ట్రిపుల్‌సల్ఫా, సల్ఫాసిటమైడ్.
- టానిక్స్ (Tonics) : శరీరమునకు పుష్టి చేకూర్చి ఆహారలోపములను పూరించు ఔషధములు. ఉదా॥ ఇనుముతో తయారైన మందులు, ఈస్టు, విటమిన్‌లతో కూడిన మందులు.
- ట్రాన్క్విలైజర్స్ (Tranquillisers) : ఆతురతను, నరముల బిగువును తగ్గించు మందులు. ఉదా॥ లార్గాక్టిల్, డయాజిపామ్ (వాలియం) గర్భాశయ ప్రేరకములు (Uterine stimulants) – ఇవి గర్భాశయము సంకోచమగునట్లు ప్రేరేపించు మందులు ఉదా॥ ఎర్గాట్, మెతెర్జిన్, ఆక్సిటోసిన్ (పిట్యూట్రిన్).

## 1.3 మందుల రూపము Forms of Drugs:

నోటి ద్వారా లోపలికి ఇచ్చుటకు, బయట పూయుటకు, ఇంజక్షన్ చేయుటకు లేదా పీల్చుటకు వీలుగా వేరువేరు రూపములలో మందుల తయారు చేయబడును. వాటిలో కొన్ని ద్రవములు కొన్ని ఘనద్రవపదార్థములు, కొన్ని వాయు రూపంలో ఉండును.

### ద్రవములతో కొన్ని రకములు

1. సొల్యూలషన్‌లు (Solutions) : ఒక ఘన పదార్థమునుగాని, ద్రవ పదార్థమునుగాని, వాయువు గాని మరియొక ద్రవముతో అవి పూర్తిగా కరిగి పోవునట్లు కలిపిన మిశ్రమమును సొల్యూషన్ అందురు. అట్లు ఏర్పడు ద్రవము స్వచ్ఛముగ నుండును. సూక్ష్మ క్రిమి సంహారకములను, ఆంటీ

సెప్టిక్‌లను అగు ద్రవమును తరచు లోషన్ అంటారు. ఉదా॥ పి, పి, లోషన్ (పొటాషియం పర్మాంగనేట్).

2. మిక్చర్‌లు– (Mixtures) : రెండుగాని ఎక్కువగాని పదార్థములు కలిపి అవి పూర్తిగా కరిగి పోయిగాని, కరిగిపోకుండా గాని ఏర్పడిన మిశ్రమమును మిక్చర్ అందురు. ఉదా॥ మిస్ట్ (Mist) కార్మినేటివ్
3. ఎమల్షన్‌లు (Emulsions) : నీటిలో నూనె కలిపిన ఏర్పడు మిశ్రమమును ఎమల్షన్ అందురు.
4. టింక్చర్స్ (Tinctures) : నీటికి బదులుగా సారా (Alcohol)ను ఉపయోగించు మిశ్రమములు ఇది ఉదా॥ టింక్చర్ ఆఫ్ అయోడిన్ వీటిలోనే కొన్నింటిని స్పిరిట్‌లు అందురు. ఉదా॥ అరోమేటిక్ స్పిరిట్ ఆఫ్ అమోనియా.
5. లింక్టస్ (Linctus) : ఒక ఔషధముతో కూడిన పలుచని సిరప్‌ను లింక్టస్ అందురు, దగ్గు తగ్గించుటకు దీనిని వాడుదురు. ఉదా॥ లింక్టప్ కోడీయన్
6. లినిమెంట్ (Liniment) : ఇది చర్మము మీద వేసిరుదు ద్రవము ఉదా : కాంఫర్ ఇన్ ఆయిల్ (నూనెలో కలిపిన హారతి కర్పూరము).

## ఘన పదార్థములతో కొన్ని రకములు

1. పౌడర్‌లు – మందును మెత్తని పొడిగాచేసి విడి విడి డోసులుగా “పాక్” చేయిదురు.
2. టాబ్లెట్లు – మందును మ్రింగుటకు వీలుగా బిళ్ళలుగా తయారు చేయుదురు. ఉదా : ఆస్పిరిన్ టాబ్లెట్లు.
3. మాత్రలు (Pills) : మందుకు రుచికరముగా చేయుటకు పైన పంచదార పూత పూయుదురు. ఉదా : ఐరన్‌మాత్రలు.
4. కాప్స్యూల్స్ – మందును జెలటిన్ (Gelatine) గొట్టములో సరఫరా చేయుదురు. ఉదా॥ క్లోరోమైసిన్ కాప్స్యూల్‌లు.
5. సపోజిటరీలు – (Suppositories) : మందును జెలటిన్‌తో కప్పి శంఖువు (Cone) ఆకారముగా చేసి ఆసనములో వుంచుటకు వీలుగా తయారు చేయుదురు. ఉదా: గ్లిసరిన్ సపోజిటరీలు
6. ఆయింట్‌మెంట్‌లు – మందును వాజ్‌లైన్ వంటి క్రొవ్వు పదార్థముతో కలిపి పైన పూతగా పూయుటకు వీలుగా తయారు చేయుదురు. ఉదా: సల్ఫర్ ఆయింట్‌మెంట్.
7. ‘పేస్ట్‌లు’, ‘క్రిములు’, ‘జెల్టీలు’ (Pastes, Cream, and Jellie) ఇవి కూడా పైన పూయుటకు వీలుగా తయారు చేసిన మందులే

**వాయువులు** (Gases)

ప్రాణవాయువు, బొగ్గుపులుసు వాయువు, నైట్రాస్ ఆక్సిడ్ మొదలైనవి. వీటిని సిలిండర్‌లతో ఒత్తిడితో నింపి సరఫరా చేయుదురు.

ఇంజక్షన్ చేయు మందులు – ఇవి పౌడర్ రూపమునగాని ద్రవ రూపమునగాని సరఫరా చేయబడును.

1. ఆంప్యూల్స్ – మందును గాజుగొట్టములో నింపుదురు. ఆ గొట్టమును కోయుటకు ఒక చిన్న రంపము అవసరము.

2. వయాల్స్ (Vials) – రబ్బరు మూతగల ఒక చిన్న సీసాలో మందు నింపబడును. రబ్బరు మూత గుండా సూదిని లోనికి పంపి సిరెంజ్ లోనికి మందును తీయుదురు.

**మందుల రక్షణములు** Characteristics of Drugs:

1. స్థానికముగ పనిచేయవలసి ఉన్న మందును అవసరమైన స్థానమువద్ద చర్మము మీదగాని, మ్యూకస్ మెంబ్రేన్ మీదగాని రాయుదురు. స్థానికముగ పనిచేయుటకు నోటిద్వారా ఇచ్చు మందులను పల్చన చేయకుండా దాని జీర్ణము ఆలస్యమగుటకు వీలుగా ఆహారము తీసికొనిన వెంటనే ఇత్తురు. ఉదా॥ ఆంటాసీడ్స్.

2. మొత్తము శరీర తత్త్వము మీద పనిచేయు మందు రక్తములో కలిసి అది పనిచేయవలసి ఉన్న అవయవమునకు లేక ధాతువుల వద్దకు చేర్చబడును. సరిగా రక్తములో కలిసి ఆ మందులు పనిచేయవలెననిన సరి అయిన మార్గము ద్వారా సరి అయిన ప్రక్రియలో ఆ మందులను వాడవలెను.

3. వాంతులు, విరేచనములు మొదలగు లక్షణములు మందులు జీర్ణమై రక్తములో కలియుటకు అవరోధము కలిగించును, అట్టి సందర్భములలో మందును – నోటిద్వారా కాక ఇంజక్షన్ ద్వారా ఇచ్చుట అవసరము కావచ్చును.

4. కొన్ని మందులు కడుపులో మంట పుట్టించును. అట్టి మందులను భోజనము మధ్యగాని, భోజనమైన వెంటనే గాని ఈయవలెను. ఉదా॥ ఇనుము (Iron), ఆస్పిరిన్.

5. మందులు శరీరము నుండి బహిష్కరింపబడు వేర్వేరు విధములుగ ఉండును. వేగముగ శరీరము నుండి బహిష్కరింపబడు మందులను కొద్ది కొద్ది వ్యవధానములలో ఈయవలెను. డిజిటాలిస్ చాల మెల్లగా బయటికి వచ్చును. ఇది శరీరములో ఎక్కువ మొత్తము ప్రోగుపడినచో విషముగ పరిణమింపగలదు.

6. కొన్ని మందులు శరీరమునకు అలవాటుపడు లక్షణములు గలవి. ఫలితము కనిపింపవలెనని వాటిని పెద్ద మోతాదులో ఇచ్చుట అవసరమగును. ఉదా : నిద్రమాత్రలు, ఎపెరియంట్స్.

7. చాల మందులు ప్రక్క దుష్ఫలితములు (sideeffects) కలిగించును. ఒక్కొక్కపుడు అవి ప్రమాదకరములు కూడ అగును.

8. కొందరు వ్యక్తుల మీద చిన్న మోతాదులలో మందులిచ్చినను ప్రతిచర్య (reaction) కన్పించవచ్చును. రోగులను అట్టి మందులు ఇచ్చుటకు ముందు అంతకు పూర్వము ఆ విధమైన ప్రతిచర్య కలిగినదేమో ప్రశ్నించవలెను.

9. ఒక మందు డోసు ఎక్కువైనచో విషలక్షణములు కనిపించి మృత్యువునకు కూడా దారితీయ వచ్చును.

## 1.4 మందులు ఇచ్చుటలో వాడు సంక్షిప్తనామములు Abbreviations used in medication

రోగికి ఇవ్వవలసిన మందులను ఉత్తరువు చేయునపుడు వైద్యులు సాధారణముగా కొన్ని సంక్షిప్తనామములను ఉపయోగించెదరు. వాని విషయము ఆరోగ్య సేవికకు అవగాహన ఉండవలెను.

**1. మందులు తయారు చేయు విషయములలో**

Rx — తీసికొనుము (తీసుకొనవలసిన చికిత్స)

aq — నీరు

C — తో

S — లేకుండా

**2. మందు రూపము విషయముతో**

Liq — ద్రవము

Mist — మిశ్రణము

Oil — తైలము

Tr — టింక్చర్

Pul — పొడి , పౌడరు

Co — కాంపౌండు

Rx — స్పిరిట్

Ung — ఆయింట్‌మెంట్

Lin — లినిమెంట్

Gutt — చుక్కలు (Drops)

**3. మోతాదు విషయములో ద్రవపు కొలతలు**

Ad lb — యధేచ్ఛగా

SS — సగము

ml — మిల్లీ లీటరు

L — లీటరు

cc — క్యూబిక్ సెంటీమీటర్ (మిల్లీ మీటరుతో సమానము)

pt — పైంట్

oz — ఔన్స్

**ఘనపు కొలతలు**

mgm — మిల్లీగ్రామ్

gm.g — గ్రాము

kg — కిలో గ్రాము

lb — పౌను

mg — మైక్రోగ్రాము

**4. సమయము విషయంలో**

a.c — భోజనమునకు పూర్వము

p.c — భోజనానంతరము

b,d; b.i.d — రోజుకు రెండుసార్లు

t.d,s; t.i.d — రోజుకు మూడుసార్లు

| | |
|---|---|
| a.m — ఉదయము | q.i.d — రోజుకు 4 సార్లు |
| p.m — సాయంత్రము | q.4.h — ప్రతి 4 గంIIలకు |
| h.s — పడుకొనుటకు ముందు | q.6.h — ప్రతి 6 గంIIలకు |
| o.d — రోజుకు ఒకసారి | p.r.n — అవసరమైనప్పుడెల్లా |
| stat — వెంటనే | SOS — అవసరమైనచో ఒకసారి మాత్రమే (ఒకేసారి) |

**5. మందులిచ్చు విధానము విషయములో**

| | |
|---|---|
| P.o — నోటిద్వారా | i.v — రక్తనాళముద్వారా |
| p.r — ఆసనము ద్వారా | i.m — కండరముద్వారా |
| p.v — భగము ద్వారా | s.c — చర్మపు అడుగుభాగమున కల కణజాలము లోనికి |

## మందులు వాడుటకు పాటించవలసిన నియమములు

మందులు వాడటము చాలా బాధ్యత గలపని, దానిని తేలికగా తీసికొనరాదు. సరైన మోతాదులో మందులు వాడుట చాల ముఖ్యము. దానివలన సరైన ఫలితాలు పొందగలము మందు వాడిన తర్వాత సత్ఫలితాలు రావలయునన్న నియమబద్ధముగా వాడవలెను. మందు వాడునపుడు ఏవైన పొరపాట్లు చేసిన ప్రమాదములు జరుగును.

ఇవి తెలిసి ఉండుటయేకాక ఆరోగ్య సేవిక డాక్టరు ఆదేశించిన మందులను మాత్రమే శ్రద్ధగాను, ఖచ్చితముగాను ఇచ్చును వాటిని నమోదు చేయవలెను. అట్లు చేయుటలో ఆమె ఈ క్రింది "ఐదు సరి అయిన" అంశములను పాటించవలెను.

1. సరైన రోగి (Right Patient)
2. సరైన సమయము (Right Time)
3. సరైన మందు (Right Drug)
4. సరైన డోసు (Right Dose)
5. సరైన మందునిచ్చు విధానము (Right Route)

ఆరోగ్య సేవిక ఈక్రింది ప్రధానమైన అంశములను గుర్తుంచుకొని వానిని ఆరోగ్యబోధనలో ఉపయోగించ వలెను.

1. మందులను తయారు చేసి, ప్రకటనలు ఇచ్చి, అమ్మి అనేకులు ధనవంతులగుచుందురు. అట్లు అమ్ము మందులలో చాల భాగము అనావశ్యకములు. కొన్ని నిష్ప్రయోజకములు. తక్కిన విహానికరములు అట్టి మందులపై ధనవ్యయము చేయరాదని ప్రజలకు బోధింపుము చాలా ఆరోగ్య సమస్యలను మందులు వాడకుండ గానే పరిష్కరించు కొనవచ్చును.
2. తాము ఎవరిద్ద మందులు కొనుచున్నారో జాగ్రత్తగా గమనింపుడని ప్రజలను హెచ్చరింపుడు. మందులు అమ్ము వారిలో చాల మంది అసిక్షితులు (Quacks) గ్రామములలోని కొట్లలో అమ్ము

మందులలో కొన్ని ఉపయోగకరములు కావచ్చును. తక్కినవి నిష్ప్రయోజకరములు. నీవు మందులు కొనవలసి వచ్చినచో అవిభద్రమైనవనియు, ఉపయోగకరమైనవనియు రూఢిచేసికొనుము.

3. ఆస్పిరిన్, ఆవిరిపట్టుట, నీరు ఉప్పు కలిపి సేవించుట వంటి సరళమైన మందులు వ్యాధిని నిర్మూలింప గలవి కొన్ని ఉన్నవి. తగినంత విశ్రాంతి, పుష్టి కరమైన ఆహారము, మనస్సునకు చికాకులు లేకుండుట కూడా చాలా వరకు స్వస్థతను చేకూర్చుటకు, ఆరోగ్యము కాపాడుటకు తోడ్పడును.

4. జలుబు వంటి సాధారణ వ్యాధులకు కూడ ఆంటీబయోటిక్స్ వాడుట సర్వసాధారణ మైపోయినది. ఇది అనేక ఆరోగ్య సమస్యలను కలిగింపవచ్చును. ఆంటీ బయోటిక్స్‌ను మరింత తీవ్రమైన అంటువ్యాధులకు మాత్రమే వాడవలెను. నీళ్ల విరేచనములు, జలుబు, ఇన్‌ఫ్లూయింజా మొదలైన వాటికి కూడా క్లోరోమైసిన్, స్ట్రెప్టోమైసిన్ వంటిబలమైన మందులు వాడరాదని ప్రజలకు హెచ్చరింపుము. ఆంటీబయోటిక్స్ ప్రాణమును కాపాడునవే గాని చాలా ప్రమాదకరములు కూడా కాగలవు. డాక్టరు సలహా మీద మాత్రమే వాటిని వాడవలెను డోసు, తీసికొనవలసిన సమయము, ఎంతకాలము తీసికొనవలెను మొదలగు అంశములలో డాక్టరు సూచనలను ఖచ్చితముగా పాటింపవలెను.

5. కొందరు వ్యక్తులు ఒకేసారి ఎక్కువ మందులను వాడి త్వరగా మందులను పూర్తి చేసినచో మరింత త్వరగా తమకు స్వస్థత చేకూరునని భ్రమింతురు. అది సరికాదు. పైగా ప్రమాదకరము. ముఖ్యముగా చిన్న పిల్లల విషయములో డాక్టరు ఆదేశములను ఖచ్చితముగా పాటించవలెను.

6. కొందరు తాము పూర్తి డోసును తట్టు కొన లేమని భయపడి తక్కువ డోసు తీసికొందురు. అప్పుడు మందు పని చేయదుసరికదా వ్యాధి క్రిములు బలపడి మందును నిరోధించు శక్తిని పొందుటకు అది దొహదముచేయును.

7. ఒక చికిత్స ప్రణాళికను (Course) డాక్టరు ఆదేశించినపుడు మధ్యలో రోగికి కొంత నయమని-పించినను చికిత్సను ఆపుచేయరాదు. ఆప్రణాళిక పూర్తి కావలెను. లేకున్న చో సమస్యతిరిగి తల ఎత్తి దీర్ఘవ్యాధిగా పరిణమించినయము చేయుట మరింత కష్టమగును.

8. నోటి ద్వారా తీసికొను మందుల కంటే ఇంజక్షనులు ఎక్కువ ప్రయోజనకరమైనవని ప్రజలలో ఒక దురభిప్రాయము కలదు. నొటి ద్వారా తీసికొను మందులు కూడా సాధారణముగా అంతే శీఘ్రముగాను పనిచేయునని ప్రజలకు బోధించుము. ఇంజక్షన్‌లు ఒక్కొకపుడు ప్రమాదకరములు కావచ్చును. ముఖ్యముగా సుశిక్షితుడు కాని వ్యక్తి ఇంజెక్షన్ ఇచ్చినపుడు.

9. అన్నిటి కంటే ప్రధానమైన విషయమేమనగా ఏమందును వాడినను ఎంతో కొంత రిస్క్ (ప్రమాదము) కలదను సత్యమును ఆరోగ్య సేవిక ప్రజలకు చెప్పవలెను.

## 1.5 మందులు నిర్వహణ విధి విధానములు మరియు చట్టములు

మందుల తయారి, కొనుగోలు, విక్రయము, నిలువ చేయుట, పంపిణి, వినియోగము, డాక్టరు మందులను ఇచ్చునపుడు వాటి వాడకమునకు సంబంధించి ప్రతి దేశములో, రాష్ట్రములో కొన్ని విధి విధానములు (policies) మరియు చట్టములు చేయబడియుండును. వాటి ననుసరించియే తయారిదారు నుండి వాడుక వరకు ఆ చట్టముల నియమములను పాటించవలయును. నియమములు పాటించబడుచున్నవో లేవో పర్యవేక్షించుటకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ ఆపై అధికారులు ఉందురు. చాలా దేశములలో పాటించు ఒక సాధారణ చట్టము వైద్యుని ప్రిస్క్రిప్షన్ (ఆదేశము) ఉన్నప్పుడే మందులు విక్రయింపవలెను.

**తెలిసికొనవలసిన ముఖ్యమయిన మరియు ఖచ్ఛితమైన నియమములు**

ఈ నియమములు ఎందుకనగా

- ❖ కొన్ని మందులు అపాయకరమైనవి వాటి మోతాదు ఎక్కువైన ప్రాణాపాయము సంభవించును.
- ❖ మరికొన్ని అలవాటుగా మార్చుదును. ఎక్కువ కాలము వాడిన వాటికి అలవాటుపడి, వ్యసనముగా మార్చబడును. ఇది నేరములకు, దొంగతనములకు మానసిక రోగములకు, వ్యక్తిత్వ సమస్యలకు దారి తీయును.

అందువలన కొన్ని మందులను "నియంత్రణ మందులు" (controlled drugs) గా చట్టములో పేర్కొనబడినవి – ఉదా : ఓపియమ్, కొకైన్ మొదలగునవి. మాంద్యకారక మందులు అయిన పినోబార్బిటోన్, పెథిడిన్ మరియు చురుకు పుట్టించుటకు (stimulant) వాడు ఆంఫిటమిన్ వంటివి రోగులు కొన్నిసార్లు డాక్టర్లు, నర్సులు కూడా వీటికి అలవాటు పడు ప్రమాదములు కలవు. కాబట్టి మందుల నిర్వహణ అవసరము.

**మందులిచ్చు విషయములో చట్టపరమైన అంశములు** (Legal aspects of Drug Administration)

1. వ్రాతపూర్వకమైన ఆజ్ఞ (Order) ఉన్నప్పటికి చట్టరీత్య నర్సు వారి యొక్క పనికి బాధ్యులు
2. నర్సు మందులిచ్చునపుడు మందు యొక్క తక్కువ మోతాదు మరియు ఎక్కువ మోతాదు గురించి దాని యొక్క ఇతర దుష్ఫలితములు (side effects) తెలిసికొని యుండవలయును.
3. నార్కోటిక్ (నిద్రనిచ్చు) మందులు ఇచ్చునపుడు వాటి చట్టము గురించి తెలిసికొని యుండవలెను. ఈ మందులు ప్రత్యేకమైన బీరువాలో లేక షెల్ఫ్‌లో పెట్టి తాళము వేసి వార్డు ఇన్‌చార్జి సిస్టరు యొక్క లేక డ్యూటిలో ఉన్న సీనియర్ నర్సు వద్ద ఉంచవలయును.
4. ఈ నార్కోటిక్ మందుల కొరకు ప్రత్యేకముగ రిజిష్టరును నిర్వహించవలయును. దీనిలో రోగిపేరు, మందు ఆదేశించిన డాక్టరు పేరు, మందు ఇచ్చిన నర్సు పేరు record చేయవలయును.
5. తప్పులు లేకుండ ఉండుటకు మందుల 5 సరి అయిన (five rights) విధానములను పాటించవలయును.
6. లైసెన్సు పొందిన వ్యక్తులు మరియు సంస్థలు మాత్రమే నార్కోటిక్ మందుల స్టాక్ ఉంచుకొనవచ్చును.

**మందులుంచు బీరువ దానిలోని మందుల జాగ్రత్తలు**

1. మందులను ఫార్మసి నుండి పొందినపుడు వాటిని పరిశీలించవలయును.
2. మందుల బీరువ వార్డుకు దగ్గరగా లేక లోపల ఉంచవలయును.
3. అపాయకర మందులను ప్రత్యేకమైన అర్డరు ఉన్నపుడే ఇవ్వవలయును మరియు ప్రతి మోతాదును ఖచ్చితముగ ఉండవలయును.
4. అపాయకర మందులను ప్రత్యేకమైన వేరు బీరువాలో పెట్టి తాళము వేసి దాని కీని వార్డు సిస్టరు వద్ద లేక డ్యూటిలో ఉండు సీనియర్ సిస్టరు వద్ద ఉంచవలయును.
5. అపాయకర మందుల లెక్కను సరిచూచునట్లు ప్రత్యేక రిజిష్టరును నిర్వహించవలయును.
6. ఆయింట్‌మెంటులు (లేపనములు) బయట చర్మమునకు వాడు (బాహ్యపూరిత) మందులు మరి వేరు బీరువాలో ఉంచవలయును.
7. ఈ అపాయకర మందు సీసాలకు స్పష్టముగ కనబడునట్లు లేబిల్స్ వేయవలయును. వెలుతురు వచ్చు ప్రదేశములో ఉంచవలయును.
8. బీరువాలో మాత్రలకు, పౌడరు రూపములో ఉండు మందులు, ద్రవ రూపములో ఉండు మందు, ఇంజక్షన్లు వేరువేరు అరలలో ఉంచవలయును.
9. గుర్తు పట్టుటకు వీలుగ ఇంగ్లీషు అక్షర క్రమములో క్రమముగ పెట్టవలయును.
10. డేటు అయిపోవు (expiry date) మందులను బీరువాలో ముందు వరుసలో ఉంచి, తేదికి ముందే వాడవలయును.
11. మందుల ఎక్స్‌పైరి డేటులను వాటి క్రమ పద్ధతిలో ఒక పట్టికలో వ్రాసి బీరువాకు అంటించిన యెడల వాటిని ముందే వాడుటకు వీలగును.
12. అత్యవసర సమయమునకు అవసరమగు మందులను అందుబాటు స్థలములో ఉంచవలయును.

## 1.6 డోసేజ్‌ని లెక్క కట్టుట (Calculation of dosage)

డోస్‌ను ఖచ్చితముగా లెక్క కట్టుటలో మిక్కిలి జాగరూకత అవసరము. డోసు మరీ తక్కువ అయినచో అది పని చేయదు. ఎక్కువ అయినచో చెడు ఫలితములు సంభవించుట కొన్నిసార్లు మరణమునకు దారి తీయును. చాలా మందుల డోసేజ్ వయస్సు మీదను, రోగి బరువు మీదను ఆధారపడి ఉండును. పిల్లలకు, వృద్ధులకు ఇతరులకంటె చిన్న డోసులు సరిపోవును. ఒక్క పలుగా నుండు రోగులకంటె స్థూలకాయులకు పెద్దడోసు అవసరము కావచ్చును.

రోగుల శరీరపు బరువులో కిలో గ్రామునకు రోజునకు ఇన్ని మిల్లీ గ్రాముల ఔషధము అవసరము అని డాక్టరు వ్రాయవచ్చును. ఉదా॥ 100 mg/kg/day.

ఒక రోజు అనగా 24 గంటలు లేదా ఒక పగలు, ఒక రాత్రి మామూలుగా రోజుకు ఇచ్చు డోసును రోగి బరువును బట్టి నిర్ణయించి రోజులో ఆ మొత్తమును కొన్ని డోసులుగా విభజింతురు. ఉదా॥నకు టైఫాయిడ్

జ్వరముతో బాధపడు రోగికి చేయు చికిత్సలో సాధారణముగా ఇచ్చు క్లోరోమైసిటిన్ డోసు ఈ క్రింది విధముగనుండును. 50–100 mg/kg/day.

ఈ మందు సాధారణముగా 250 మి.గ్రాల క్యాప్స్యూల్‌గా సరఫరా అగును. దానిని Q6h అనగా 6 గంటలకొకసారి లేదా రోజుకు 4 పర్యాయములు ఈయవలెను. టైఫాయిడ్ జ్వరముతో బాధపడు ఒక పిల్లవాడు 20 కి.గ్రాల బరువు ఉన్నాడనుకొనుము. అప్పుడు

50 mg x 20 = 1000 — రోజుకు 4 డోసులలో

$$\frac{1000}{4} = 250 \text{ mg}$$

ప్రతి 6 గంటలకు ఒకసారి మామూలుగా ఉదయము 6 గం.లకు మధ్యాహ్నము 12 గం.లకు అర్ధరాత్రి 12 గం॥లకు ఒక్కొక్క క్యాప్స్యూల్ చొప్పున ఈయవలెను. వయోజనునకు ఒక మందును ఇచ్చు సగటు డోసు మీకు తెలిసి ఉన్నచో ఒక కుర్రవాని డోసును అతని వయస్సును బట్టియు బరువును బట్టియు ఈ క్రింది విధముగా లెక్కగట్టవచ్చును.

| | సగటు బరువు కిలో గ్రాములు | డోసు |
|---|---|---|
| వయోజనుడు | 60 | 1 డోసు |
| బాలుడు (8–13 సం॥లు) | 30 | 1/2 డోసు |
| బాలుడు (4–7 సం॥లు) | 15 | 1/4 డోసు |
| పసిబిడ్డ (1–3 సం॥లు) | 8 | 1/8 డోసు |

ఏడాదిలోపు పిల్లలకు వయోజనుని డోసులో 1/8వ వంతు ఇమ్ము. ఏమైనను అట్టి పసిబిడ్డను డాక్టరుకు చూపించుట మంచిది.

**తూకములు కొలతలు** (Weight and measures)

ఘన పదార్థ రూపములో ఉండు మందులు సాధారణముగా మిల్లీ గ్రాములలో సరఫరా చేయబడును. మిల్లీ అనగా 1000 అని అర్థము.

1000 మిల్లి గ్రాములు (mg) — 1 గ్రాము (gm)

1000 గ్రాములు — 1 కిలోగ్రాము (kg) 2.2 పౌనులు

500 గ్రాములు — 1/2 కిలో గ్రాము.

200 గ్రాములు — 0.2 గ్రా.లు అనికూడ వ్రాయుదురు

250 మి.గ్రాలను — 0.25 గ్రా.లు అని కూడ వ్రాయుదురు

500 మి.గ్రాలను — 0.5 గ్రా.లు లేక 1/2 గ్రాము అని కూడ అందురు.

మందులను వేరువేరు తూకములలోను, సైజులలో సరఫరా చేయుదురని గుర్తించుట చాలా అవసరము. మందు మీది లేబిల్‌ను డాక్టరు ఆదేశముతో సరిచూచుట అవసరము. ఉదా॥ డాక్టరు ఆదేశించిన డోసు ట్రిపుల్ సల్ఫా 250 మి.గ్రా అని ఉండి నీవద్ద 500 మిగ్రా టాబ్‌లెట్‌లు ఉన్నచో 1/2 టాబ్‌లెట్‌ను మాత్రమే డోసుగా వాడవలెను.

## ద్రవరూపమగు మందులు

| | | |
|---|---|---|
| 1000 మిల్లీ లీటర్‌లు | — | 1 లీటరు |
| 1 పింట్ | — | సుమారు 1/2 లీటరు లేక 500 మిల్లీలీటర్లు |
| ఒక మిల్లీ లీటరు | — | 1 cc (క్యూబిక్ సెంటీ మీటరుకు సమానమని గుర్తుంచుకొనుము) |

ద్రవరూపమగు మందులను కొలుచుటకు 5 మిల్లీ లీటర్‌ల మొదలు 30 మిల్లీ లీటర్లకు గీతలు గీసి ఉన్న మందు గ్లాసును గాని, సిరెంజ్‌నిగాని వాడవలెను.

### ఇంటిలోని కొలమానములు

| | | |
|---|---|---|
| 1 చిన్న టీ స్పూన్ | — | 3 1/2 మీటర్‌లు |
| 1 పెద్ద టీ స్పూన్ | — | 5 మిల్లీ లీటర్‌లు |
| 1 టేబుల్ స్పూన్ | — | 15 మిల్లీ లీటర్‌లు లేక 1/2 ఔన్సు |
| 1 కప్పు (సుమారుగా) | — | 200 మి.ల్లీ.లు 1 ఆలక్ (Ollock) |

**పసిపిల్లల మందులు చుక్కల రూపమున వేయవలసి వచ్చినచో 20 చుక్కలు 1 మిల్లీ లీటరు అగునని గుర్తుంచుకొనుము**

## ప్రశ్నలు

1) మందులు పనులను బట్టి మందుల వర్గీకరణమును ఉదాహరణలతో వివరింపును.
2) మందుల వివిధ రూపములను గురించి వ్రాయుము
3) మందుల - లక్షణములను వివరించుము
4) మందులపై చట్ట నియంత్రణ గురించి వ్రాయుము
5) మందుల నిచ్చుటలో ఆరోగ్య సేవిక బాధ్యతలు
6) మందుల డోసీజ్‌ను లెక్క కట్టుటను వివరింపును

## గ్రంథ సూచిక

1. ఆరోగ్య సేవకుల పాఠ్య పుస్తకము - భాగము 2, ఎ.ఎమ్.చాక్లె
2. టెక్స్టుబుక్ ఆఫ్ నర్సింగ్ ఫౌండేషన్ - క్లెమెంటు

యూనిట్ – 2

# మందులను ఇచ్చు విధానము

# (Administration of Drugs)

పాఠ్యాంశము : 5 గం॥

చేసి చూపుట : 10 గం॥

## నేర్చుకోవలసిన విషయములు

2.1 మందులను ఇచ్చు మార్గములు

2.2 మందులను ఇచ్చుటలో పాటించవలసిన సూత్రములు, జాగ్రత్తలు

2.3 గమనించవలసిన విషయములు మరియు నిక్షిప్తము లేక రికార్డు చేయుట

## ఆశించిన ఫలితములు

- ❖ మందులు ఇచ్చు విధానమును చేసి చూపించుట
- ❖ గమనించుట మరియు నిక్షిప్తము (recording) చేయుట యొక్క ప్రాముఖ్యతను వివరించుట

## ఉద్ధేశ్యములు

ఆరోగ్య కార్యకర్త – విద్యార్థులు ఈ అధ్యాయము నేర్చుకొనుట ద్వారా

- ❖ మందులు ఇచ్చు విధానములను నేర్చుకొని వాటిని ఖచ్చితముగ ఆచరణలో పెట్టుదురు.
- ❖ మందులను ఇచ్చునపుడు తగు జాగ్రత్తలను, సూత్రములను పాటించెదరు.
- ❖ మందులను ఇచ్చుటలో గమనించుటను, నిక్షిప్తము చేయుటను (record) చేయు ప్రాముఖ్యతను అర్థము చేసికొని, పాటించెదరు.

## బోధన మరియు నేర్చుకొను పద్ధతులు

- ❖ లెక్చరు (Lecture), చర్చ (Discussion), చేసి చూపించుట (Demonstration), తిరిగి చేసి చూపించుట (Redemonstration)

## పారిభాషిక పదములు

I.M - ఇంట్రామస్క్యులర్ (కండరములలోనికి)

P.O - పర్ ఓరల్ (నోటి ద్వారా)

I.V - ఇంట్రావీనస్ (రక్తనాళములోనికి)

P.R - పర్ రెక్టమ్ (ఆసనములోనికి)

P.V - పర్ వజైన (భగము ద్వారా)

## పరిచయము

మందులను క్రింది అంశములననుసరించి వివిధ మార్గముల ద్వారా ఇచ్చుట జరుగును.


1. స్థానికమైన ఫలితమా? లేదా మొత్తము శరీర వ్యవస్థ మీద ఫలితమా? ఏదికావలెను?
2. రోగి ఉన్న పరిస్థితి
3. ఔషదపు రకము, ఇవ్వవలసిన మోతాదు
4. ఫలితమెంత త్వరగా కావలెను?

## 2.1 మందులనిచ్చు మార్గములు (Routes of administration of drugs)

1) నోటిద్వారా (Oral administration)
2) ఇంజక్షన్ ద్వారా (మందును నేరుగా శరీరములోనికి పంపుటకు సిరెంజి సూదిని ఉపయోగించుట.
3) ఉచ్ఛ్వాసముద్వారా (ఆవిరి, గ్యాస్ లేక మత్తుమందులను ఊపిరితిత్తులలోనికి పీల్చుట)
4) వేయుటద్వారా (కంటిలోను, ముక్కులోను ముందు చుక్కలు వేయుదురు)
5) ఊదుట ద్వారా (శరీరములోని ఒక అరకిలో పొడరు, ఆవిరి గ్యాసు మొదలైన వాటిని ఊదుట)
6) పూయుట ద్వారా (నూనెతో, లేదా క్రొవ్వుతో కలిపిన మందును చర్మముపై మర్థన చేయుట)
7) ఆసనము ద్వారా (సపోజిటరీలు, మందుతో కూడిన ఎనీమాలు)

## ఇంజక్షన్‌లలో రకములు

- ఇంట్రాడర్మల్ చర్మములోనికి ID
- సబ్‌క్యూటేనియన్ లేక హైపోడెర్మిక్ – చర్మము క్రింది భాగమునకు
- ఇంట్రామస్క్యులర్ (కండరములోనికి) IM





- ఇంట్రాపెరిటోనియల్ (పొత్తి కడుపు అరలోనికి) IP

## నోటి ద్వారా మందుల నిచ్చుట

నోటి ద్వారా మందులనిచ్చుట సర్వసాధారణముగా పాటించు విధానము. అది చాలా సరళము, నొప్పి లేనిది సౌకర్యము, పొదుపుతో కూడినది. కనుక ఈ విధానము తరచుగా వాడబడును.

## అవసరమగు వస్తువులు విధానము

- మందులకు లిఖిత పూర్వకముగ ఆదేశములు (ఛార్టులు, మెడిసిన్ కార్డులు)
- పరిశుభ్రమైన నీటిలో కూడిన ఒక బేసిన్




- ఒక పాత్రలో మంచినీరు
- ఒక కొలపాత్ర

మందులను కలువుటకు ఒక గాజుకడ్డీ (ఇంటిలో చెంచా) బిళ్లలను పొడి చేయుటకు చిన్న కల్వము లేదా నూరెడి పరికరము, దంతములపై మరకలేర్పడు ఔషధముల నిచ్చునప్పుడు వాడుటకు పీల్చేడి గొట్టములు, లేదా(స్ట్రాలు ఉదా: పొటాషియం అయోడైడు వంటి ఔషధములు మందు సీసాలు, మందు గ్లాసులను తుడుటకు టవల్ మందు గ్లాసులు బిళ్లలను ఉంచుటకు చిన్న పాత్రలు లేక చెంచాలు

**విధానము**

- పూర్తి శ్రద్ధతో పనిచేయాలి.
- డాక్టరు ఆదేశమును చదివి దానిలో చెప్పిన మందును తీసిదాని చీటీమీద ఆర్డరులోని మందు పేరు ఉన్నదా లేదో సరిచూడాలి.
- మిక్చర్ కొలుచుటకు ముందు మందు సీసాను కుదుపుము. చీటీ ఉన్న మందు సీసాను పై భాగమున పట్టుకొనుము.
- మరియొకచేతిలో కొలపాత్రను పట్టుకొని డాక్టరు ఆదేశించిన పరిమాణమును తెలిపెడి గీత నీ కంటికి సూటిగా ఉండునట్లు చూచుచు, దానిలోకి మందు పోయుము. జాగ్రత్తగా సరి అయిన ప్రమాణము మందునే పోయునట్లు చూడుము.
- మందు సీసామూతిని తుడిచి మూతపెట్టి దాని మీద చీటీ మరియొకసారి చదివి దానిని యధాస్థానమున ఉంచుము.
- కొల పాత్రలోని మందును మందు గ్లాసులో పోసి సరి అయిన రోగికి ఇచ్చుటకు దానిని సిద్ధము చేయుము.
- మందు టాబ్‌లెట్, మాత్రలేక క్యాప్సూల్ రూపమున ఉన్నచో వాటిని చేతితో తాకకుండ ఒక చిన్న పాత్రలోనో, చెంచాలోనో, కాగితము మీదనో వేయుము. అవసరమైనచో టాబ్లెట్‌లను కల్వములో వేసి పొడి చేయుము. ఆ పొడిని రోగి నోటిలో వేయుటకు ముందు, తరువాత (Before and aftert) అతని చేత నీరు త్రాగించుము.

- నీవు స్వయముగా తయారు చేసిన మందునే రోగికి ఇమ్ము. మందు ఇచ్చిన తరువాత రోగికి తాగుటకు నీరుఇమ్ము. రోగి మందును మ్రింగు వరకు అతని చెంతనే ఉండుము. రోగి మందును తీసికొననిచో దానిని డాక్టరుకు రిపోర్టు చేయుము.
- నీవు రోగికి మందు ఇచ్చిన తరువాతనే తప్ప ముందుగా ఎప్పుడును చార్టులో నమోదు చేయరాదు. ఎవరు మందును ఇచ్చెదరో వారే చార్టులో నమోదు చేసి సంతకము చేయవలెను.
- అన్ని వస్తువులను పరిశుభ్రముగను, యధాస్థానములోను ఉంచుము.

గ్రామములలో నీవు ఎవరికైనా మందు మిక్సరు సీసా లేక మాత్రలు మొదలైనవి ఇచ్చినచో వాటిని ఎప్పుడెప్పుడు ఏ విధముగ వారు తీసికొనవలెనో వారికి అర్ధమగునట్లు చెప్పి రూఢి చేసికొనుము. ఉదా: Tid అని వ్రాసిన మందులను, ఉదయము, మధ్యాహ్నము, రాత్రి ఒక్కొక్క డోసు చొప్పున తీసికొనవలెను. Qid అనగా రోజుకు నాలుగు డోసులు అని అర్ధము. ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము, రాత్రి వాటిని తీసికొనవలెను.

ఆస్పిరిన్, ఇనుము మాత్రలు, విటమిన్ మాత్రలు మొదలగు వాని నిచ్చునపుడు కడుపులో త్రిప్పకుండ ఉండుటకు వాటిని భోజనముతో కలిపిగాని, భోజనము తర్వాత గాని తీసికొనవలెను. ఆంటాసీడ్‌లు ఖాళీ కడువు మీద తీసికొనుట మంచిది.

**పిల్లలకు మందులు ఇచ్చుట:**

- సరైన డోసు కొలుచుటలో శ్రద్ధ వహింపుము
- ద్రవరూపమైన మందులలో సిరప్ చేరి ఉండుట గాని లేదా తేనె, చక్కెర మొదలైన వాటితోగాని వాటిని తీపిగా చేయుట మంచిది.
- తేలికగా మ్రింగుటకు వీలుగా బిళ్లలను పొడి చేయవలెను. మందును, పాలతోనో, ఆహారముతోనో ఎన్నడును కలుపవద్దు. దానివలన పిల్లలకు ఆహారము పట్ల అయిష్టత ఏర్పడును.
- పిల్లలు కూర్చుండుట గాని లేదా తలను, భుజములను పైకెత్తుటగాని చేయవలెను. మందును తల్లిగాని బిడ్డ ప్రేమను సాధింపజాలిన ఆరోగ్య సేవిక గాని ఈయవలెను.
- మందు రుచిగా ఉండనిచో రుచిగా ఉండునని చెప్పి పిల్లల విశ్వాసమును కోల్పోరాదు. వారితో ధృఢముగాను, అయినను ప్రేమతోను వ్యవహరించవలెను. మందు చక్కగా వేసికొనిన బిడ్డను పొగుడుము. బిడ్డ ముక్కు మూయుటగాని, బలవంతము చేయుట గాని తగదు. అట్లు చేసినచో మందును అతడు ఎగబీల్చుట (Aspirate) జరుగవచ్చును. తను స్వయంగానే మందును మ్రింగునట్లు, నీతో పాటు చెంచా పట్టుకొనునట్లును ప్రోత్సహింపుము.
- బిడ్డ ఒకానొక మందును తీసికొనుటకు ఎప్పుడు పెనుగులాడుచు నిరాకరించుటగాని, వాంతి చేసి కొనుట గాని జరుగుచున్నచో ఆసంగతి డాక్టరుకు తెలుపవలెను.

Parenatal అనగా నోటి ద్వారా కాకుండా ఇతర మార్గముల ద్వారా మందులు ఇచ్చుట.

## ఇంజక్షన్‌లు - ద్రవముల నెక్కించుట

ఈ క్రింది కారణముల వలన ఇంజక్షన్‌ల నిచ్చెదరు.

1. మందు త్వరగా పనిచేయుట కొరకు
2. రోగికి వాంతులు అగుచుండుటగాని గాస్ట్రిక్ సక్షన్ ఉన్నప్పుడుగాని మందు శరీరములోనికి పంపుటకొరకు
3. రోగి మన స్పృహలో లేనపుడుగాని లేదా మందును మ్రింగజాలనపుడుగాని మందును ఇచ్చుటకొరకు
4. నోటిద్వారా ఇచ్చినచో పనిచేయని మందుగాని, నోటిద్వారా ఈయరాని మందును ఇచ్చుటకొరకు
5. ఇంజక్షన్ ఇచ్చిన స్థలము వద్దనే మందు ఫలితము సాధించుట కొరకు
6. ఇంజక్షన్ ద్వారా మందును ఇవ్వడము ద్వారా చర్య కొంత త్వరగా నుండును.
7. కొంత మోతాదు ఇవ్వవలసి వచ్చినప్పుడు డెల్టాయిడ్ (చేతి కండకు ఇవ్వవలెను), ఎక్కువ మోతాదు ఇవ్వవలసి వచ్చినపుడు (గ్లూటియల్) పిరుదులలోని కండకు ఇవ్వవలెను.

## ఇంజక్షన్ ఇచ్చునపుడు తీసుకొనవలసిన ముందు జాగ్రత్తలు

1. నోటి మార్గము కంటే ఇంజెక్షన్ మార్గము ఎక్కువ ప్రమాదకరమైనది. కావున ఇంజక్షన్ తప్పనిసరి అయినపుడు మాత్రమే దానిని ఉపయోగింపవలెనని గుర్తుంచుకొనుము.
2. ఒకసారి ఇంజెక్షన్ చేసిన తరువాత ఆ మందును బయటికి తీయుటకు వీలు లేదు. అందుచేత ఇంజెక్షన్ మందును డోసును గురించి ఆ మందు ఫలితములను గురించి నీకు స్పష్టముగ తెలిపి వుంటే తప్ప ఇంజెక్షన్ ఈయరాదు.
3. మందు తాజా సరుకు అని రూఢీ చేసుకొనుము. దాని ఎక్స్‌పైరీ డేటును గమనింపుము.
4. అనవసరముగ రోగికి బాధకలిగించకుండ పదునైన సూదులను వాడుము. వీలయినచో వాడి పారవేసే సిరంజిలను వాడుము.
5. తగిన సైజు సూదులను ఎంచుకొనుము. సూదినంతటిని దేహములోనికి గుచ్చకుము. అట్లు చేసినచో అది విరిగి పోవచ్చును.
6. స్పృహ కోల్పోయిన రోగులకు, అదుపు చేయరాని రోగులకు పిల్లలకు ఇంజెక్షన్‌లు ఇచ్చునపుడు మరొకరి సహాయము తీసికొనుము.
7. సరైన స్థలములో సరైన పద్ధతి ఉపయోగించి ఇంజెక్షన్ చేయు విషయములో శ్రద్ధ వహింపుము.
8. ఇంజెక్షన్ గడ్డ వంటి ఇన్ఫెక్షన్‌ల ప్రమాదమును గుర్తుంచుకొనుము. ఇంజెక్షన్ చేయుట ఒక స్టెరైల్ ప్రక్రియ. నీపరికరములు సక్రమముగా శుభ్రపరచబడి స్టెరైల్ చేయబడినవని రూఢీగా చేసికొనుము. చేతులు శుభ్రముగా కడుగుకొని సిరెంజని, సూదిని కలుషితము కాకుండా వ్యవహరింపుము.

9. ముందుగా టెస్ట్ డోస్ ఇచ్చి చూచి (ప్రతిస్పందన టెస్ట్) రోగికి ఎలర్జీ లేదని తేల్చుకొనిననూ, ఒకవేళ ఎలర్జీ షాక్ వచ్చినచో ఇచ్చుటకు అడ్రినలిన్ ఆంప్యూల్‌లను ఎప్పుడు సిద్ధముగా ఉంచుకొనుము.

10. పెన్సిలిన్, ఆంపిసిలిన్, ఆంటిటాక్సిన్‌లు, ఆంటీవీనమ్ వంటి కొన్ని మందులు ప్రమాదకరమైన ప్రతిస్పందనలను కలిగింపజేయునవి. ఇంజెక్షన్ ఇచ్చిన వెంటనే అవి ఎలర్జీషాక్‌ను కలిగింప వచ్చును. రోగి అంతకు ముందు అట్టి ఇంజెక్షన్ తీసికొని ఉన్నచో ముఖ్యముగ దురద, వాపు, శ్వాసలో కష్టము వంటి ప్రతిస్పందనములు కలిగి ఉన్నచో ప్రమాదము మరింత ఎక్కువ. ఇంజెక్షన్ ఇచ్చుటకు ముందు రోగికి అంతకు ముందు ఆ ఇంజెక్షన్ తీసికొనిన సంగతి దురదవంటి ప్రతిస్పందనలు కలిగిన సంగతి అతనిని అడిగి తెలిసికొనుము. అతనికి అట్టి ప్రతిస్పందనలు కలిగినచో ఇంజెక్షన్ ఈయవద్దు ప్రతిస్పందనలు లేనిచో పూర్తి ఇంజెక్షన్ ఇచ్చుటకు ముందు ఒక టెస్ట్‌డోసు ఇచ్చి 30 నిముషాల పాటు అతని ప్రతిస్పందనలను పరిశీలింపుము.

11. ఇంజెక్షన్ చేసిన తర్వాత రోగి పాలిపోవుటగాని, మైకము కమ్ముటగాని శ్వాసలో కష్టముగాని కనిపించినచో వెంటనే అడ్రినలిన్ మందును 1/2 ఆంప్యూల్‌ను (పిల్లలకు 1/4 ఆంప్యూల్) కండరము ద్వారా ఇంజెక్షన్ ఇమ్ము అవసరమైనచో 10 నిమిషముల తరువాత మరొక ఇంజక్షన్ ఇమ్ము.

## ఇంజెక్షన్ చేయుటకు అవసరమైన వస్తువులు

- డిస్పోసబుల్ సిరంజిలు, సూదులు
- స్టెరిలైజ్ చేసిన దూది ఉండలు (Cotton swabs)
- ఇంజెక్టు చేయవలసిన మందులు, ఆంప్యూల్ రూపములో ఉన్నచో వాటిని కోయుటకు చిన్న రంపము
- డిస్టిల్ వాటర్ గల ampules లేక సీసా
- చర్మమునకు రాయుటకు స్పిరిట్
- ఒకకిడ్నీట్రే, వాడిన దూదిని పడవేయుటకు కాగితపు సంచి
- వాడినసిరంజిలు, నీడిల్స్ పడవేయుటకు ఒక బేసిన్‌లో నీరు
- Needle Cutter

## సిరెంజిలు – సూదులు

- ఇంట్రాడెర్మల్ – (చర్మముపై పొరలోనికి ఇచ్చు ఇంజక్షన్) ఇందక్షన్‌కు 0.1 మి.లీల మందును మాత్రమే ఎక్కించవలసి ఉండుటచే సూక్ష్మమైన గీతలుగల సిరెంజిని వాడుము. ఒక సెం.మీ. పొడవు 26 గేజ్‌గల సూదిని వాడుము.
- సబ్‌క్యూటేనియస్ (చర్మము అడుగ భాగమునకు ఇచ్చుట) ఇంజెక్షన్‌కు 1 లేక 2 మి.లీల సిరెంజ్‌ని 1 1/2 సెం.మీ.ల పొడవు, 25 గేజ్ గల సూదిని వాడుము.

❖ ఇంట్రామస్కులర్ (కండరములోనికి చేయుట) : ఇంజక్షన్ విషయంలో 2 మి.లీల సిరెంజిగాని, 5 మి.లీల సిరంజిని గాని వాడుము. "వయల్" నుండి మందు లాగుటకు 20-21 గేజ్, $3^{1}/_{2}$ సెం.మీల పొడవుగల సూదిని వాడుము. ఇంజెక్షన్ ఇచ్చునపుడు 22 గేజ్, $3^{1}/_{2}$ సెం.మీల పొడవు గల సూదిని వయోజనులకు 23 గేజ్, $1^{1}/_{2}$ సెం.మీల పొడవుగల సూదిని పిల్లలకు వాడుము.

❖ ఇంట్రావీనస్ : ఇంజెక్షన్‌కు 5 మొదలు 30 మి.లీల సిరెంజ్‌ని 20-22 గేజ్, 31/2 సెం.మీల పొడవు ఉండు సూదిని వాడుము.


❖ ఇంట్రామస్క్యులర్ ఇంజక్షన్ : నీవు ఈయవలసి వచ్చు ఇంజెక్షన్‌లలో చాలా భాగము కండరములోనికి ఇచ్చు ఇంట్రామస్కులర్ ఇంజక్షన్‌లే ఉండును.


## ఇంట్రామస్కులర్ ఇంజక్షన్ - ప్రయోజనములు

1) చర్మము క్రింది భాగమునకు ఇచ్చినచో చిరాకు కలిగించు మందును ఎక్కించుటకు
2) చర్మము క్రింది భాగమునకు చేయు ఇంజక్షన్ కంటే శీఘ్రముగా ఫలితములను సాధించుటకు
3) చర్మము క్రింది భాగమునకు చేయు ఇంజెక్షన్ (SC) లో కంటే ఎక్కువ మందును (5 మి.లీ.ల వరకు) ఎక్కించుటకు
4) శీగ్రముగ రక్తములో కలిసిపోని మందులను ఎక్కించుటకు

## ఇంజక్షన్ చేయు స్థలములు


1) పిరుదుల మీది గ్లూటియల్ (Gluteal) కండరములు, ఊహలో ప్రతి పిరుదు నాలుగు భాగాలుగా విభజించుకొనవలెను. వాటిలో ఎగువను ఉండు బయటి నాల్గవ భాగములో ఇంజక్షన్ చేసి తద్వారా పెద్ద సయాటిక్ (sciatic) నాడికి హాని కలుగకుండ చూడవలెను. ఇట్టి ఇంజెక్షను పసి పిల్లలకీయరాదు. నడక ప్రారంభించిన తరువాతగాని వారిలో గ్లూటియల్ కండరములు ఏర్పడవు.





2) చేతిపై భాగమున భుజమునకు 2,3 వేళ్ళ దిగువను ఉండునది డెల్టాయిడ్ కండరము దీని బయటి భాగమున ఇంజక్షన్ ఈయవలెను.

3) క్వాడ్రిసెప్స్ కండరము (Quadriceps) ఇది తొడపై భాగమున బయటివైపున ఉండును. ఈ కండరము పసిపిల్లలో బాగా అభివృద్ధి చెందును. రెండేళ్ళలోపు పిల్లలకు ఇచ్చట ఇంజక్షన్ ఇచ్చుట ప్రశస్తము



## I.M. ఇంజెక్షన్ ఇచ్చు విధానము

1) డాక్టరు ఆదేశమును శ్రద్ధగా చదివి, ఇంజెక్షన్ ఈయవలసిన మందును ఎంచుకొనుము.

2) చేతులు శుభ్రముగా కడుగుకొని పరిశుభ్రమైన తువాలుతో తుడుచుకొనుము.

3) ఒక ఫోరెప్స్‌తో ఒక స్టెరైల్ దూది ఉండను తీసికొని ఆంటీసెప్టిక్ ద్రావణములో దానిని ముంచి వయల్ యొక్క రబ్బరు మూతను లేదా ఆంప్యూల్ మెడను శుభ్రపరచుటకు దానిని ఉపయోగింపుము, ఆంప్యూల్ మెడవద్ద రంపముతో కోసి దూది ఉండతో దాని విరిచి వేయవలెను.

4) సిరంజిని సిద్ధము చేసికొనుటలో ప్లంజర్‌ను హ్యాండిల్ వద్ద తప్ప దానిని ఎక్కడ తాకకుండ శ్రద్ధ వహింపుము

5) ఒక ఫోర్‌సెప్స్‌తో సూదిని తలవద్ద పట్టుకొని తీసికొని దానిని సిరెంజికి బిగించవలెను. అట్లు చేయునపుడు నీ వ్రేళ్ళు తలకు మాత్రమే తాకునట్లు చూడుము.

6) మందు పౌడర్ రూపములో ఉన్నచో అవసరమైనంత డిస్టిల్ వాటర్‌ను సిరెంజితో తీసికొని రబ్బరు మూత ద్వారా వయల్‌లోనికి ఇంజెక్ట్ చేయుము. మందు పూర్తిగా ఆ నీటిలో కరిగిపోవు వరకు వయల్‌ను కుదుపుము.

7) ఎంత మందును సిరంజిలోనికి తీసికొనవలెనో అంతవరకు సిరంజిని గాలితో నింపుము.

8) గాలిని మందు ద్రావణములోనికి పంపి వయెల్‌ను తల క్రిందులుగా చేసి డాక్టరు ఆదేశము ప్రకారము నీరు కావలసిన మందును సిరంజిలోనికి తీసికొనుము. ప్లంజర్‌కు (Plunger) నీ బొటన వ్రేలితోను, మూడవ వ్రేలితోను పట్టుకొని 1వ 2వ వ్రేళ్ళతో బ్యారెల్‌ను (గొట్టము) పట్టుకొనుము.

9) దాని సూది తీసివేసి ఇంజక్షన్‌కు మరొక సూదిని వాడవలయును. ప్లంజర్‌ను నొక్కుట ద్వారా సిరెంజిలోని గాలినంతటిని బయటికి పంపవేయుము. నీ కంటి స్థాయిలో వుంచి మందు ఎంతవరకు ఉన్నదో గమనింపుము.

10) సూదిని ఒకరైల్ దూదితో కప్పి సిరెంజిని స్టెరిలైజ్ చేసిన పాత్ర మూత వంటి ప్రదేశములో ఉంచుము.

11) మందు, డోసు, రోగి సరిగా ఉన్న సంగతిని మరియొకసారి రూఢీ చేసికొనుము.

12) రోగికి ప్రక్రియ వివరించి అతని సహకారము సాధించి ఇంజెక్షన్‌కు తగిన పొజిషన్‌లో అతనిని ఉంచుము. గ్లూటెయల్ కండరములోనికి చేయు ఇంజక్షన్ విషయంలో రోగి బోర్లా తిరిగి గాని ప్రక్కకు తిరిగికాని పడుకొన్నచో ఇంజెక్షన్ చేయవలసిన స్థలమును ఎంచుకొనుట మరింత వీలుగా ఉండును. డెల్టాయిడ్ కండరమునకు రోగి కూర్చొని ఉండి తన చేతిని కదల్చగుండా చేయుట అవసరము. పిల్లవాని చేయి ప్రక్కకు ఆనించి ఉంచవలెను.

13) ఇంజెక్షన్ చేయవలసియున్న స్థలమును నిర్ణయించి అక్కడ చర్మమును ఆంటీసెప్టిక్ దూది ఉండతో తుడిచి సిద్ధము చేయవలెను.

14) ఒక చేతితో చర్మము సాగదీయుము. సిరంజిని పెన్ పట్టుకొని నట్లు పట్టుకొని సూదిని చర్మమునకు లంబ ($90^0$ డిగ్రీల) కోణములో ఉండునట్లు ఉంచి ఒకే శీఘ్ర చలనముతో దానిని లోనికి చొనుపవలెను. సూదికండరములో బాగుగా లోతునకు పోవలెను.

15) మందును ఇంజెక్టు చేయుటకు ముందు ప్లంజరును స్వల్పముగా పైకి లాగుము రక్తములోనికి పీల్చ బడినచో వెంటనే సూదిని బయటికి తీసివేసి మరొక స్టైరైల్ సూదిని అమర్చి మొదటి స్థలమునకు 1 సెం.మీ. దూరంగా దానిని దేహములోనికి చొనపవలెను.

16) రక్తము కనిపించకున్నచో ప్లంజరును మెల్లగా నొక్కుచు మందును ఇంజెక్టు చేయవలెను.

17) దూది ఉండను ఇంజెక్షను చేసిన స్థలమువద్ద నుంచి సూదిని బయటికి తీయవలెను. దూదితో ఆ ప్రాంతమును మెల్లగా రుద్ది ఆ దూదిని డస్ట్‌బిన్‌లో పడవేయవలెను. రోగికి సౌకర్యముగా ఉండునట్లు చూడుము.

18) ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే సిరంజిగల సూదిని కట్టర్‌తో సూది హబ్ భాగాన్ని విరచి పడవేయాలి.

19) రికార్డులో తేదీ, సమయము, మందుపేరు, డోసు రోగి ప్రతిస్పందన నమోదుచేసి సంతకము చేయుము.

## తక్కిన ఇంజక్షలు

- సబ్‌క్యూటేనియస్ (SC) సరైన సైజు సిరంజిని, సూదిని ఎంచుకొని పల్చని ద్రావణములను ఘాటైన మందుల చిన్న మోతాదు ఈ విధముగా ఇచ్చెదరు. ఉదా॥ అడ్రినలిన్, ఇన్సులిన్, మార్ఫియా, అట్రోపిన్ మొ॥నవి
- చర్మమును పైకెత్తి దాని అడుగు భాగమున ఉండు సబ్‌క్యూటేనియస్ ధాతువులోనికి ఈ ఇంజక్షన్ ఇచ్చెదరు. మందు లింఫాటిక్ నాళముల ద్వారా రక్తప్రసరణలో చేరును. ఈ ఇంజెక్షన్‌ను చేతి మీదగాని చేయిదురు. అరుదుగా రొమ్ము తొడకుగాని, పొత్తికడుపు 45 మొదలు 60 వరకు కోణము చేయుచు సూదిని చర్మము క్రింది గుచ్చుదురు.

## ఇంట్రాడెర్మల్ ఇంజక్షన్‌లు

చాలా చిన్న సూదిని ఉపయోగించుచు చర్మముపై పొర అడుగు భాగమునకు ఇచ్చెదరు. చర్మము శుభ్రపరచి ఆరబెట్టవలెను. సిరంజిని చర్మము మీద ఆన్చి బల్ల పరుపుగా పట్టుకొనుము తర్వాత సూదిని లోనికి పోనియ్యాలి. 0.1 మి.లీ. మందును చర్మము లోనికి పంపినచో చిక్కుడు గింజ సైజులో చర్మముపైకి ఉబ్బును.

### ఉపయోగములు

- రోగ నిర్ధారణ కొరకు ఉదా॥ క్షయ వ్యాధిని కనుగొనుటకు చేయు ట్యూబర్క్యులిన్ పరీక్ష మరియు డిఫ్తీరియా జబ్బుకనుగొనుటకు చేయు షిక్ Schick పరీక్ష
- పెన్సిలిన్ మొదలగువాని ప్రతిస్పందన పరీక్ష కొరకు (టెస్టు డోస్)
- బి.సి.జి టీకా కొరకు

**చేయు స్థలములు**

- ముంజేయిలొపలివైపు, (టెస్టుడోస్ కొరకు) మోచేతికి, మణికట్టుకు మధ్య భాగమున ఇక్కడ చర్మము పలుచగా ఉండి రొమరహితముగా ఉండును.
- ఎడమ చేతి భాగమున భుజమునకు కొద్దిగా దిగువ భాగమున బి.సి.జి టీకా ఇచ్చెదరు.

## ఇంట్రాడెర్మల్ ఇంజెక్షన్ చేయు విధానము

ఒక చిన్న సూదిని ఉపయోగించి ఇంజక్షన్ చర్మపు పై పొర క్రింద భాగమునకు చేయుదురు. చర్మమును శుభ్రపరచిన తరువాత దానిని ఆరబెట్టవలెను. సిరెంజిని చర్మము మీద బల్ల పరపుగా పట్టుకొనుము.

అది ప్రతి స్పందన పరీక్ష (Test dose) అయినచో 0.1.మి.లీల మందును చర్మము క్రింది భాగమునకు ఎక్కించి ఆభాగము చిక్కుడు గింజవలె ఉబ్బునట్లు చేయుము. సూదిని తీసివేసి ఉబ్బెత్తు భాగము చుట్టూ పెన్నుతో గీత గీయాలి. 30నిముషాలపాటు ఆభాగము ఎర్రపడునేమో, వాచునేమో మరియు ఇతర ఎలర్జీ ప్రకటించునేమో అని, అతని సాధారణ శరీర స్థితిని కూడా గమనింపుము.

## సబ్‌క్యుటేనియస్ లేక హైపోపెర్మిక్ ఇంజక్షన్ (చర్మము క్రింది లేక అడుగు భాగమునకు)

చర్మము పైపొరల క్రింద నుండు క్రొవ్వు కణజాలములోని మందును ఇంజక్షను ద్వారా పంపించుట. నిదానముగ మందు పని చేయుటకు కొంచెము మోతాదులో మరియు జీర్ణవాహిక ద్వారా సరిగ పనిచేయని మందులను. జీర్ణ వాహిక ద్వారా సమర్ధవంతముగ పని చేయని మందులను, తక్కువ మోతాదులో నిదానముగ మందు పనిచేయవలెనని ఆశించినచో ఈ పద్ధతి ఎంచుకొనబడును.

## ఇంజక్షను ఇచ్చు స్థలములు

- ముంజేతి యొక్క వెలుపలి భాగము
- వీపులో స్కాపుల క్రింది భాగము
- తొడ యొక్క ముందటి, ప్రక్క భాగములో
- బొడ్డుచుట్టు

## తీసుకొనవలసిన ముందు జాగ్రత్తలు

- చర్మముపై ఎటువంటి అంటు సూచనలు లేకుండుట
- ఎముకలపై భాగముపై సూది ఇవ్వకూడదు
- పెద్ద రక్తనాళములు, నరములు లేనిచోట ఉదా : ఇన్సులిన్, ఎడ్రినలిన్, కొన్ని సమయములలో ఎక్కువ ద్రావములు నిదానముగ పీల్చుకొనవలెనన్న కూడ ఈ రూటును ఎంపిక చేయుదురు.

## సూచనలు మరియు జాగ్రత్తలు

- 5/8 సూదిని $90^0$ కోణములో చర్మము లోపలికి గ్రుచ్చవలయును.

- 3/4 సూదిని 450 కోణములో చర్మములోనికి గ్రుచ్చవలయును
- ఇంట్రామస్క్యులర్ సూదిని ఎలాగ ఇవ్వబడునో అదే పద్ధతిని వాడవలయును.

2. కొంచెము మోతాదులో, చిరాకు పుట్టించని మందులను ఇవ్వవలయును.
3. చర్మము పొరలోపలికి సూదిని గుచ్చునట్లు జాగ్రత్త వహించుము
4. సూది ఇచ్చిన తరువాత చర్మమును రుద్దకూడదు.
5. తీవ్ర దుష్పరిణామము లేక రియాక్షను సూచనలు గుర్తు కొరకు పరిశీలింపుము.
6. ఇంజక్షన్ ఇచ్చిన తరువాత రికార్డు చేయుము
7. పరికరములన్నింటిని తిరిగి వాటి యథాస్థానములో ఉంచుము లేక సిరంజి, దూది మొదలైన వాటిని వాటికి సంబంధించిన బయో మెడికల్ డబ్బాలలో వేయుము.

**అవసరమగు సామాను**

- ఒక మిల్లీలీటరు విభాగింపబడిన ఇన్సులిన్ సిరంజి
- హైపోడెర్మిక్ నీడిల్స్ (24-25 గేజ్ లేక 1/2 ఒఏ 5/8 నీడిల్స్)
- స్టైరైల్ దూది ఉండలు
- కిడ్నీ ట్రేలో పేపరు
- ఆదేశించిన సూది మందు
- చిన్న స్టైరైల్ ట్రే - తయారు చేసిన ఇంజక్షను రోగి దగ్గరకు తీసుకొని వెళ్ళుటకు

**ఇచ్చు విధానము**

- డాక్టరు ఆదేశమును స్పష్టముగా చదువుము
- చేతులు కడుగుకొనుము
- మరియొకసారి డాక్టరు ఆదేశమును చదివి 5 రైట్స్‌ను పాటించుము.
- ఇంజక్షను మందు ఉండు సీసాను బాగా కదిలించి అవసరమగు మోతాదును సిరంజిలోనికి తీసికొనుము.
- రోగి బెడ్డు దగ్గరకు, స్టైరైల్ ట్రేలో తీసుకొని వెళ్ళుము. రోగిని పేరు అడిగి, గుర్తించి ఇంజక్షను ఇవ్వుము.

**ఇంట్రావీనస్ ఇంజక్షన్**

- సాదారణముగా ఈ ఇంజక్షన్ డాక్టర్ ఇచ్చును ఈ ఇంజక్షన్ ఏసిర (Vein) లోనికి అయినను ఇవ్వవచ్చును. మామూలుగా ఉపయోగించు స్థలము మోచేతి లోపలి భాగము ఉపరితలము, చేతి లేదా మణికట్టు వెనుక భాగము.

**ఇంట్రావీనస్ ఇంజక్షన్ ఉపయోగములు**

- మందు ఫలితము శీఘ్రముగా పొందుటకు
- ఎక్కువ మందు ఎక్కించవలసినపుడు
- రోగి దేహము ద్రవహీనతకు లోనయినపుడు (జలరహితమైనపుడు) ద్రవమును సరఫరా చేయుట
- నోటి ద్వారా ఆహార పానీయములను తీసుకోలేని స్థితిలో వానిని దేహములోనికి ఎక్కించుటకు
- షాక్ చెందిన పరిస్థితిలో రక్తమును, ధాతు ద్రవములును సమకూర్చుటకు
- రక్తమునకు మామూలు ఎలెక్ట్రోలైట్ సమతౌల్యమును చేకూర్చుటకు అవసరమైన పదార్థములను సరఫరా చేయుట
- విష పదార్థములను పలుచగ చేయుటకు, మూత్రపిండములను ప్రక్షాళనముచేయుట

## విధానము

1. సంవృత విధానము (Closed method) : ఒక సూదిని చర్మము గుండా రక్తనాళములోనికి పంపి దానిని ఇన్‌ఫ్యూషన్ సెట్‌తో అనుసందించుట
2. వివృత విధానము (Open method) : శస్త్ర చికిత్స ద్వారా రక్తనాళముకోసి దానిలోనికి ఒక గొట్టమును చొప్పించి, పాలితిన్ గొట్టమును దానిలోనికి పోనిచ్చి కట్టివేయుదురు. సూది విధానము కంటే మరింత భద్రతతో కూడిన విధానము.

ఇంట్రావీనస్ మార్గమే కాకుండా ఇంట్రాఆర్టరీ మార్గము కూడ ఒక మార్గము. ధమనిలోనికి మందులను ఎక్కించుట. ఉదా : ఎక్సరే కాంట్రాస్ట్ మీడియా

## ఆసనమునకు చికిత్సలు (Rectal treatments)

1. సపోజిటరీలు
2. క్షాళన ఎనిమా
3. ఫ్లేటస్ గొట్టము (Flatustube) : పెద్దప్రేవులలో గ్యాస్ తొలగించి, పొత్తికడుపు ఉబ్బును, అసౌకర్యాన్ని తొలగించుటకు.

## సపోజిటరీలు

ఒక మందును ఆసనములో ప్రవేశపెట్టి అది అక్కడ కరిగి స్థానికముగ ప్రభావము కలుగునట్లు చేయి పద్ధతిని సపోజిటరీ అందురు. ఈ సపోజిటరీని ఉపయోగించు ఎక్కువ సాధారణ కారణములలో ఒకటి ప్రేవులకు ప్రేరణ కలిగించి కోలన్ (పెద్ద ప్రేవులలోని భాగము)ను ఖాళీ చేయు ప్రక్రియ. ఎనిమాలకు బదులు ముఖ్యముగా రోగి స్పృహ కోల్పోయిన ఉన్నప్పుడు, దిగువ పొత్తికడుపునకు పక్షవాతము వచ్చినపుడు, కొందరు వృద్ధుల విషయములోను సపోజిటరీలు వాడుదురు.

**వాడుకలో ఉన్న సపోజిటరీలు**

1. గ్లిజరిన్– ఇది కోలన్ గోడల నుండి ద్రవమును పీల్చుకొని గట్టిగా ఉన్న మలమును వృదువుగా చేయును.
2. డల్ కోలాక్స్– ఇది విరేచనకారి అయిన సపోజిటరీ

**లినిమెంట్ (Liniments)**

ఇవి లోపలి భాగమున ఉన్న నొప్పులు, వాపులు, నయము చేయుటకు, చర్మము పై పూయు తైలం రూపమగు ఔషధములు ఉదా॥ కండరములు లేదా కీళ్ళ నొప్పులు. కొన్ని లినిమెంట్స్‌లు ఉదా॥ లినిమెంట్ టర్పెంటైన్, ఆయిల్ ఆఫ్ వింటర్ ఎంటర్ గ్రీన్, లినిమెంట్ కాంఫరేటేడ్ ఆయిల్.

## ఎగపీల్చుట మరియు ఆక్సిజన్ చికిత్స

ఎగపీల్చుట (inhalation) అనగా ముక్కుతోగాని, నోటితోగాని గాలిని లేదా ఆవిరిని ఊపిరితిత్తుల లోనికి పీల్చుట. మైకము వచ్చినపుడు చేయు చికిత్సలో అమోనియా వంటి దానిని ఎగపీల్చుట ఒక భాగము. "అంజైన" (Angina) గుండెనొప్పి వ్యాధిలో బాధోపశమనమునకు అమిల్‌నైట్రైట్‌ను ఎగపీల్చుట జరుగవచ్చును. ఈ చికిత్సలు మొత్తము శరీరము మీద ఫలితము ఆశించినపుడు చేయుదురు. తరచు ఆవిరిని ఎగపీల్చుట స్థానిక ఫలితముల నాశించినపుడు జరుగును.

**ఆవిరిని ఎగపీల్చుట వలన ప్రయోజనములు**

- శ్లేష్మపు పొరల వాపు, సంకోచము వలన కలుగు జలుబు, సైనసైటిస్ లక్షణములను తగ్గించుట.
- శ్లేష్మమును పలుచగా చేసి దగ్గు బాధాకరము కాకుండ చూచుట
- లోనికి పోవు గాలి వెచ్చ బరచి, చెమ్మ కలిగించి వాయు నాళములలోని వాపును, డిస్నియా, (Dyspnoea) ను తగ్గించుట.

ఆవిరిని ఎగపీల్చుట యొక్క విలువ ముఖ్యముగా దాని చెమ్మలోని, వేడిమిలోను కలదు. ఆవిరికి చేర్చు మందులలో కొన్ని

1 టించర్ బెంజాయిన్ 1 టీ స్పూన్

2 మెంథాల్ (పుదీనా – కొన్ని చుక్కలు గాని, 2 పలుకులుగాని)

3 యూకలిప్టస్ నూనె – కొన్ని చుక్కలు లేదా కొన్ని యూకలిప్టస్ ఆకులు

**ఆక్సిజన్ చికిత్స**

ప్రాణవాయువు – రంగు, వాసనలేని గాలికంటె బరువైన వాయు పదార్థము, తెలుపు, నలుపు సిలిండర్‌లలో ఎక్కువ ఒత్తిడితో దానిని నిలువచేయుదురు.

**ఆక్సిజన్ చికిత్సకు కారణాలు**

- రక్తములో ప్రాణవాయువు తక్కువగా ఉన్నదని సూచించుచు శరీరము నీలిరంగుగా మారిన రోగులకు

- శ్వాసక్రియ కష్టమై గుండె శ్వాసకోశపు వ్యాధులతో బాధపడురోగులకు
- షాక్‌వలన రక్త ప్రసరణ ఆగిపోవుట వలన బాధపడు సందర్భములలోను
- రక్తస్రావము జరిగి ఊపిరి అందని సందర్భాలలో (Air Hunger)
- ఆస్ఫిక్సియాతో బాధపడు పురిట బిడ్డలకు

  1) ముక్కునకు గొట్టము తగిలించి ఆక్సిజన్ ఇచ్చెదరు (లేదా) Catheter Method

  2) ముఖము తొడుగు (Mask) విధానము – రెండు రకములు

     ఎ) ముక్కును మాత్రము ఆవరించు విధానము

     బి) ముక్కు, నోటిని రెండింటిని ఆవరించు రకము తొడుగు రోగి ముఖమునకు సరిపోవలెను. తలపట్టిని (head band) సవరించి రోగి సహకారము పొందవలెను. మధ్య మధ్య అతని ముఖమును శుభ్రము చేయుటకు, ఆహారము నిచ్చుటకు రోగి తొడుగు (Mask) ని తొలగించవలెను.

  3) ఆక్సిజన్ గుడారము – ఈ పరికరము ఎక్కువ వ్యయముతో కూడినది

**స్థానికముగా పూయు మందులు – చికిత్సలు**

- కొన్ని ఆయింట్‌మెంట్‌లు, స్ప్రేలు, జెల్‌లు నొప్పిని తగ్గించుటకు ఉపయోగింతురు. మరికొన్ని యాంటీబయోటిక్స్ ఆయింట్‌మెంట్లుఉ, పుండ్లకు, చర్మపు కోతలకు ఉపయోగింతురు.
- స్థానికముగా వేడిని ఉపయాగించుట – వేడిని చర్మము మీద ప్రయోగించినచో అచ్చటి రక్తనాళములు వ్యాకోచము చెంది ఎక్కువ రక్తము అచటికి చేరును.

**వేడిమిని ప్రయోగించుట వలన ప్రయోజనములు**

- బాధను తగ్గించుట
- వాపు తగ్గించుట
- వ్యాధినివారణకు, రక్త ప్రసారమునకు ఉత్తేజము కలిగించుట
- చీమును ఒకచోట ప్రోగుపడునట్లు చేసిదానిని ఉపరితలమునకు తెచ్చుట.
- మూత్రము బంధించినపుడు ఉపశమనము కలిగించుట

**వేడినీటిసంచి** (Hot water bag) : వేడిని పొడిగా ప్రయోగించుటకు ఇది ఒక ఉదాహరణము తరచుగా రోగికి సుఖము కలిగించుటకు కూడా వాడెదరు.

**వేడి కాపడము** (Hot fomentation) : చర్మము పగిలి ఉండని సందర్భాలలో మాత్రము కాపడము చేయవచ్చు

**వేడి నీటిలో ముంచుట** : (సిట్జ్ స్నానము) చేతినిగాని, పాదమునుగాని వేడినీటిలో ముంచవలసి వచ్చినపుడు ఒక బకెట్‌నుగాని లేక అందుకు తగిన మరియొక పాత్రనుగాని వాడుము. సిట్జ్ స్నానమునకు రోగి తన పిరుదులు మునుగునట్లు కూర్చుండుటకు వీలైన తొట్టెనుగాని, పెద్ద బేసిన్‌ని గాని వాడుము.

**ప్రయోజనములు**

- బాధనుండి వాపునుండి ఉపశమనము
- ఆ భాగములో రక్త ప్రసారమును ఉత్తేజపరచుట, ఇన్‌ఫెక్షన్‌ను నివారించుట
- గట్టి చర్మమును మృదువుగా చేయుట
- బాధతో కూడిన మొలల వ్యాధి పీడితులకు, భగములో దురద (pruritis vulva) గలవారికి, డిస్మెనోరియా (Dysmenorrhea) వ్యాధి పీడితులకు, మూత్రము బంధింపబడి బాధపడువారికి సిట్జ్ స్నానము సహాయపడవచ్చును. వాడు మందులు ఉదా॥ పొటాషియం పర్మాంగనేటు (లేక) డెట్టాల్

## శీతలము ప్రయోగించుట (Cold applications)

చర్మము మీద శీతలము ప్రయోగించుట వలన అచ్చట రక్తనాళములు సంకోచము చెంది ఆ ప్రదేశములో రక్త ప్రసారము తగ్గును.

**ప్రయోజనములు**

- జ్వర తీవ్రతను తగ్గించుట
- మొదటి దశలో వాపును నిరోధించుట
- బాధకు ఉపశమనము కలిగించుట
- వాపును నిరోధించుట లేక తగ్గించుట ఉదా॥ బెణుకులు
- రక్తస్రావమును అరికట్టుట ఉదా॥ ముక్కునుండి రక్తస్రావము
- దురదలకు తేలుకాటు మొదలైన వాటికి ఉపశాంతి కలిగించుట.

**పద్ధతులు**

- **కోల్డ్‌కాంప్రెస్** : జ్వర తీవ్రతను తగ్గించుటకు, తలనొప్పి తగ్గించుటకు నుదిటమీద వేయుదురు.
- **మంచు ముక్కలసంచి** (Ice cap) : ఇది స్థానికముగా పొడిగా శీతలమును ప్రయోగము చేయు పరికరము.
- **కోల్డ్ పాక్** (Cold pack) : ఎండ దెబ్బ వంటి సమయాలలో వచ్చు అత్యధికమైన టెంపరేచరును తగ్గించుటకు వాడుదురు. దుప్పట్లను లేక తువాళ్ళను చల్లని నీటిలో ముంచి పిండి శరీరముపై కప్పుదురు.
- **చల్లని స్పాంజ్** (Cold sponging) : టెంపరేచరు 103°F గాని ఎక్కువగాని ఉన్నపుడు ఉపయోగింతురు.

## నేత్ర చికిత్స మరియు ENT చికిత్స

- కన్నులు శుభ్రపరచి మందు చుక్కలు వేయాలి

- నేత్రక్షాళనము (Eye irrigation) కంటికి స్నానముచేయుట
- కంటిమీద వేడిపట్టి (Hot compress for the eye)
- కంటికి చల్లని పట్టి (Cold compress)
- కంటికి ఆయింట్‌మెంట్ పెట్టుట

**చెవికి చికిత్స**

చెవులు చాలా సుకుమారమైనవి, అజాగ్రత్తగా చెవిలో పుల్లలతో కెలుకుట, చెవి గూబకు, ఇతర నిర్మాణములకు హాని కలుగును. చికిత్సలు – చెవిలో మందు చుక్కలు, చెవి ప్రక్షాళనము (ear irritation)

**ముక్కు, గొంతు చికిత్సలు**

ముక్కులో మందు చుక్కలు, ముక్కులో మందు స్ప్రే చేయుట. గొంతుకు మందు పూయుట (Painting the throat) ఉదా॥ గొంతునొప్పి తగ్గించుటకు – మాండిల్స్‌పూత

**నాసోగాస్ట్రిక్ చికిత్సలు**

- రైల్స్ ట్యూబు ద్వారా కడుపులోని పదార్థములు బయటకు తీయుట ఉదా॥ మ్రింగిన విషాన్ని తీయుటకు
- గొట్టము ద్వారా ఆహారమిచ్చుటకు

## 2.2 మందులను ఇచ్చుటలో పాటించవలసిన జాగ్రత్తలు, సూత్రములు

**జాగ్రత్తలు**

మందులు ఇచ్చునపుడు నర్సులు తగు జాగ్రత్తలు పాటించవలయును లేని యెడల దుష్ఫలితములు, రియాక్షను సంభవించును. డాక్టరు ఆదేశమున్నప్పటికి, ఆమె కూడ చట్ట ప్రకారము జవాబుదారి కాబట్టి తగు జాగ్రత్తలు పాటించవలయును. వాటిలో ముఖ్యమయినవి.

- డాక్టరు వ్రాతపూర్వక ఆదేశము లేకుండ ఏ మందు ఇవ్వకూడదు
- మందులు ఇచ్చుటకు పూర్వ డాక్టరు లిఖితపూర్వక ఆదేశము ఉన్నదా గమనించుము.
- స్పష్టమయిన లేబుల్ సీసాల మీద, టాబ్లెట్ కవర్ మీద ఉన్నచోటయితేనే మందులు ఇవ్వవలయును.
- ద్రవరూపములో ఉండు మందులు ఇచ్చునపుడు ఔన్సు, గ్లాసు శుభ్రముగాను, పొడిగ ఉండునట్లు చూచుకొనుము.
- ద్రవరూపములో ఉండు మందులు ఇచ్చుటకు ముందు సీసాను బాగా కదిలించుము
- మందువాడిన తరువాత మందుసీసా మూతిని తుడిచి మూత గట్టిగా పెట్టి దాన్ని యథాస్థానములో ఉంచుము.
- మందు సీసాలోని మందును వంపునపుడు లేబుల్ పైభాగమునకు ఉండునట్లు సీసాను పెట్టి ఒంపుము

- మందుసీసాలోని మందును బయటకు ఒంపిన తరువాత కలుషితము కాకుండునట్లు తిరిగి సీసాలోనికి పోయకూడదు.
- మందులను సరి అయిన సమయమునకు ఇచ్చి, రోగి ఆ మందులను మ్రింగునట్లు చేయుము.
- నీవే సిద్ధము చేసిన మందును రోగికి ఇవ్వుము.
- మందులు ఇచ్చిన తరువాత నిక్షిప్తము చేయుము

## మందులు ఇచ్చునపుడు నర్సు బాధ్యతలు

- మందు యొక్క తత్వము, తయారు చేయు విధము, మోతాదు, ఇచ్చు పద్ధతి, విధానము మరియు దుష్ఫలితములు తెలిసికొని యుండవలయును.
- మందు ఆదేశము యొక్క ముఖ్య విషయములు మందు ఆదేశములో వాడిన సంక్షిప్త నామములు, గుర్తులు తెలిసి యుండవలయును.
- కొలతలు మరియు బరువులు, మోతాదు లెక్కకట్టుట తెలిసి యుండవలెను.
- మందులను భద్రపరచు విధానము
- మందులను ఇచ్చు సూత్రములు తెలిసి యుండవలయును.
- మందుల నైతిక మరియు చట్టపరమైన అంశములు తెలిసి యుండవలయు.

## సూత్రములు

మందులు ఇచ్చునపుడు పాటించవలసిన "5 సరి అయిన" అంశములను పాటించవలయును.

1. సరైన రోగి (Right Patient)
2. సరైన సమయము (Right Time)
3. సరైన మందు (Right Drug)
4. సరైన డోసు (Right Dose)
5. సరైన మందునిచ్చు విధానము (Right Route)

- అన్ని రకముల మందులు హాని కలిగించునవి మరియు దేహమునకు అన్యమైనవి కాబట్టి అతి స్పందనను (reaction) కలిగించును.
- గ్లాసులో నీటి అధిక పీడనము వలన ద్రవ పదార్థములను క్రిందికి వంపును కలిగించును. దీనిని మినిస్కస్ అందురు.
- రుచి అను ఇంద్రియము తీవ్రముగ ఉండుట వలన unpleasant రుచి, వాంతిని కలిగించును. కాబట్టి చల్లని పానీయములు నాలుకను మొద్దు బారచేయును.
- కొన్ని మందులు కడుపు mucus membrane ను irritate చేయును. బాగా పలుచగా చేయబడిన మందులు మరియు ఖాళీ కడుపు మందు పీల్చుకొనుటకు Favours

❖ మెడికల్ రికార్డులు చట్టపరమైనవి

## మందులు ఇచ్చునపుడు పరిశీలించవలసినవి

1) డాక్టరు ఇచ్చు అదేశము రోగిచార్టు యందు పేరు, సంక్షిప్తనామము, మోతాదు, నిర్దేశించిన సమయము మరియు ప్రత్యేకమైన లేక అదనపు సూచనలు ఉన్నవేమో గమనించుము.
2) "5 సరి అయిన" సూత్రములు ఖచ్చితముగ పాటించుము
3) మందులపై ఉన్న లేబుల్ చదివి గుర్తించాలి కాని దాని రంగు, పరిమాణము, వాసన చూచి ఇవ్వకూడదు.
4) మందు ఇవ్వకు ముందు దాని దుష్ఫలితములు, దాని లాభములు, దాని మోతాదు, రియాక్షను తెలిసికొని పరిశీలించవలెను.

## 2.3 నిక్షిప్తము చేయుట

❖ మందులు ఇచ్చిన వెంటనే రికార్డు చేయవలెను.
❖ రికార్డు చేయునపుడు (Standard) సంక్షిప్త నామములను మాత్రమే వాడుము
❖ మందు ఇచ్చిన సమయము, మోతాదు, ఇచ్చిన రూటును రికార్డు చేయుము
❖ ఇచ్చిన మందులు గూర్చియే రికార్డు చేయుము
❖ మందు ఇచ్చిన తరువాత వాటి యొక్క తీవ్ర స్పందనలు, దుష్ఫలితములు రికార్డు చేయుము.
❖ రికార్డులు చట్టపరమైనవని మరియు అధ్యయనములు, పరిశోధనలు జరుపుటకు అవసరమని గుర్తించి సరిగా నిర్వర్తించవలయును.

## ప్రశ్నలు

1) మందులు ఇచ్చు మార్గములు గూర్చి వ్రాయుము
2) ఇంజక్షన్‌లలోని రకము ఏవి? ఇంజక్షన్ చేయి స్థలములు ఏవి?
3) మందులు ఇచ్చునపుడు పాటించవలసిన జాగ్రత్తలు ఏవి?

### గ్రంథ సూచిక

1. ఆరోగ్య సేవకుల పాఠ్యపుస్తకము (ఎ.ఎన్.ఎమ్) భాగము 2
2. టెక్ట్సు బుక్ ఆఫ్ నర్సింగ్ ఫౌండేషన్ – ఐ. క్లెమెంటు
3. ఎ టెక్ట్సు బుక్ ఫర్ హెల్త్ వర్కర్స్ (ఎ.ఎన్.ఎమ్) – వాల్యూమ్ 11

యూనిట్ – 3

# చిరు వ్యాధుల చికిత్సలో వాడు మందులు

## (Drugs used in Minor Ailments)

**పాఠ్యాంశము : 5 గంll**

**చేసి చూపుట : 2 గంll**

## నేర్చుకోవలసిన విషయములు

3.1 జ్వరము, జలుబు, దగ్గు, బాధలు, మరియు నొప్పులు కొరకు వాడు సాధారణ మందులు

3.2 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రములోని మందుల పెట్టె (కిట్) లో ఉన్న మందులు మరియు సామగ్రి వాటి ఉపయోగము

3.3 మందులను భద్రపరచుట మరియు జాగ్రత్తలు

## ఆశించిన ఫలితములు

- ❖ చిరు వ్యాధులకు మందులను ఇచ్చుట
- ❖ చిరువ్యాధులకు వాడు మందులను గూర్చిన జాగ్రత్తలు

## ఉద్దేశ్యములు

ఆరోగ్య కార్యకర్త – విద్యార్థులు ఈ అధ్యాయము నేర్చుకొనుట ద్వారా

- ❖ చిరు వ్యాధులనగానేమి నేర్చుకుందురు
- ❖ చిరు వ్యాధులకు సాధారణముగా వాడు మందులను గురించి అవగాహన పెంచుకొని అవసరతలను బట్టి మందులను ఇచ్చెదరు.
- ❖ సబ్‌సెంటర్‌లోని మందుల పెట్టె గూర్చి నేర్చుకొని దానిలోని మందులు, సామగ్రి గురించి తెలుసుకొని ఉపయోగించెదరు.
- ❖ వాటిని నిల్వ ఉంచుట మరియు జాగ్రత్తలను గురించి నేర్చుకొని పాటించెదరు.

## బోధన మరియు నేర్చుకొను పద్ధతులు

- ❖ లెక్చరు (Lecture), చర్చ (Discussion), చేసి చూపించుట (Demonstration), ఫీల్డు విజిట్‌లో సబ్‌సెంటరు దర్శించుట

## 3.1 చిరు వ్యాధులకు చికిత్స

| | మందుపేరు | ఉపయోగాలు | మోతాదు వాడు విధానములు |
|---|---|---|---|
| 1. | ఓ.ఆర్.ఎస్ | నీళ్ళ విరేచనాలు<br>డయేరియా, డీసెంట్రీ<br>శరీరంలో నీటికొరత<br>వడదెబ్బ తగులుట | 1 ప్యాకెట్ ఓ.ఆర్.ఎస్ పొడిని 1 లీటరు కాచి చల్లార్చిన నీటిలో కలిపి శుభ్రమైన మూత ఉన్న పాత్రలో భద్రపరచి 24 గంటలలో త్రాగించాలి మిగిలినట్లయితే వాడకుండా పడవేయాలి. 5 నుంచి 6 చెంచాలు ప్రతి 10 నుండి 15 నిముషాలకు ఇవ్వాలి. |
| 2. | క్లోరోక్విన్ బిళ్ళలు<br>(150 మి.గ్రా) | మలేరియా<br>(presumptive treatment) | 1-4 సంఃలు 150 మి.గ్రా. - ఒక మోతాదు 1 బిళ్ళ<br>5-9 సంఃలు 300 మి.గ్రా. - ఒక మోతాదు 2 బిళ్ళలు<br>10-14 సంఃలు 450 మి.గ్రా. - ఒక మోతాదు 3 బిళ్ళలు<br>15- ఆపైన - 600 మి.గ్రా. గల - ఒక మోతాదు 3 బిళ్ళలు |
| 3. | పెపర్‌జిన్‌సిట్రేట్ | ఏలిక పాములు<br>నులిపురుగులు | రోజుకు 2 బిళ్ళల చొప్పున 2 సార్లు - 6 రోజులు<br>1-4 సంఃలు రోజుకు 2 బిళ్ళలు 6 రోజులు<br>5-15 సంఃలు 2 బిళ్ళల చొప్పున రోజుకు 2 సార్లు - 6 రోజులు |
| 4. | ఐరన్ మరియు<br>ఫోలిక్ ఆసిడ్<br>మాత్రలు | రక్తహీనతకు<br>పోషకాహార లోపమునకు | 1 బిళ్ళ రోజూ భోజనము చేసిన పిదప |
| 5. | జెంటామైసిన్<br>కన్ను, చెవి, ముక్కు<br>చుక్కలు | కంటి, చెవి, ముక్కు<br>సమస్యలకు | 2-4 చుక్కలు రోజుకు 3 నుండి 4 సార్లు వేయాలి |
| 6. | బెంజైల్ బెంజియేట్<br>ఎమల్షన్ | గజ్జి | స్నానము చేసి శరీరాన్ని పొడిగా తుడవాలి<br>మందును మెడనుంచి క్రిందికి పూయాలి, 3 దినములు రోజూపూసి 3వ దినమున స్నానము చేయాలి.<br>శరీరపు దుస్తులు, దుప్పట్లు ఉతికి ఎండలో 8 గంః ఆరబెట్టాలి.<br>పెద్ద పిల్లలకు సమాన పరిమాణంలో నీరు కలపాలి<br>చిన్న పిల్లలకు ఒక భాగమందు, మూడు భాగాలు నీళ్ళు కలపాలి. |
| 7. | ఆల్బండజోల్ | కడుపులో నట్టలు<br>కడుపు నొప్పి | పిల్లలకు సగం మాత్ర ఒక్క మోతాదు<br>పెద్దలకు 1 మాత్ర ఒక డోస్ ఇవ్వాలి |
| 8. | గ్లైకోడిన్ | పొడిదగ్గు | అర్థచెంచా రోజుకి 3 సార్లు |
| 9. | నీబా సల్ఫే చల్లుపొడి | అప్పుడే తగిలిన<br>గాయములకు<br>చిన్నకురుపులు | గాయమును ఆంటీ సెప్టిక్ ద్రావణముతో శుభ్ర పరచవలెను.<br>దూదితో తడి లేకుండా తుడవాలి పొడిని చల్లి గాజు గుడ్డలో కట్టు కట్టాలి ఇలా రోజుకు రెండుసార్లు చేయాలి |
| 10. | విట్‌ఫీల్డ్<br>ఆయింట్‌మెంట్ | తామర, ఫంగస్ చర్మంపై<br>తెల్లమచ్చలు | పూతగా ఉదయం, సాయత్రం పూయాలి |
| 11. | మెతర్జిన్ మాత్రలు | కాన్పు తరువాత గాని<br>గర్భస్రావము జరిగిన<br>తర్వాతగాని గర్భ సంచి<br>నుండి గర్భ స్రావం<br>జరుగుతున్న యెడల | 1 బిళ్ళ చొప్పున రక్తస్రావము ఆగని యెడల 1/2 గంట తర్వాత మరల ఇవ్వాలి |
| 12. | విటమిన్-ఎ<br>ద్రావణము | కండ్ల తడి ఆరిపోతున్నపుడు<br>(Dryness) | 2 మి.లి చొప్పున పిల్లల నాలుక మీద డ్రాపరుతో వేయాలి<br>ఈ మోతాదు 6 నెలలకు ప్రారంభించి 5 సంః నిండే వరకు ఇవ్వాలి. |

## కో[టైమాక్సజోల్ మా[తలు

- చిన్న పిల్లలలో న్యుమోనియా నివారణకు ఉపయోగిస్తారు.
- బిడ్డకు, దగ్గు, జలుబు, ఆయాసం, ఉండినచో
- డొక్కలు ఎగరివేయడంగాని, ఛాతీలోపలికి పోవునపుడు ఇంటివద్ద బాగుచేయగలరు. ఉదయం సాయ[తం ఇవ్వాలి 5 రోజులు ఇవ్వాలి.

### [కింది విధంగా డోసు ఇవ్వాలి

| బిడ్డ వయస్సు | మా[తలు | కో[టైమాక్సజోల్ | |
|---|---|---|---|
| | | ఉదయం | సాయ[తం |
| ఒక నెలవరకు | 1/2 | 1/2 | 1/2 |
| 1–2 నెలల వరకు | 1 | 0 (1) | 0 (1) |
| 2–12 నెలల వరకు | 2 | 00 (2) | 00 (2) |
| 1–5 సం॥రాల లోపు | 3 | 000 (3) | 000 (3) |

## చిరు వ్యాధుల చికిత్స

### పారాసిటమాల్

- జ్వరము, ముక్కు దిబ్బడ, తలనొప్పి బాధను తగ్గించును

### ఆరోగ్య కార్యకర్త బాధ్యతలు

- ఆహారం తిన్న తర్వాత ఈ మా[త ఇవ్వాలి
- జ్వర తీ[వతను బట్టి డోస్ ఎన్నసార్లు ఇవ్వాలో నిర్ణయించాలి
- ఎక్కువ [దవాహారం తీసుకోవాలి ఉదా॥ టెంకాయి నీళ్ళు, గ్లూకోజ్,–డి నీరు, పండ్ల రసాలు ఎక్కువగా ఇవ్వాలి.

### జలుబు

- వైరస్‌వలన వచ్చు జబ్బు
- క్లోర్‌ఫినరమైన్ (సె[టిజిన్) ఉదయం సాయం[తం ఇవ్వాలి
- కో[టైమాక్స్‌జాల్ పైన చెప్పిన విధంగా 5 రోజులు ఇవ్వాలి

### దగ్గు

- కో[టైమాక్స్‌జాల్ 5 రోజులు ఇవ్వాలి. దగ్గుకు కారణమును బట్టి చికిత్స చేయాలి
- ఎక్కువ [దవాహారం ఇవ్వాలి

**నొప్పి మరియు బాధ** (Aches and pains)

- ఈ మందులను ఆహారం తిన్న తర్వాత వాడాలి
- నొప్పులు ఉన్నచోట వేడితో కావాలి
- టీ, కాఫీ వంటి వేడి ద్రవాలను సేవించాలి.

## గృహవైద్యం

**దగ్గు, జలుబు**

- రోగికి క్రింద తెలిపిన ద్రవము మిశ్రమం త్రాగించాలి
- దగ్గు తగ్గించడానికి రోగికి బాగా గోరు వెచ్చని నీళ్ళు త్రాగించాలి
- పాలు, తేనె, నిమ్మరసం లేదా 10-12 తులసి ఆకుల రసము లేదా అల్లం ముక్క రసాన్ని రోగికి 2 లేక 3 గంటలకు ఒకసారి ఒక పెద్ద చెంచా పరిమాణంలో త్రాగిస్తూ ఉండాలి.
- పెద్ద పిల్లలు అరచేతిలో ఉప్పునీటిని పోసుకొని ముక్కుతో పీల్చాలి. ఈ ప్రక్రియవల్ల మూసుకున్న ముక్కు రంధ్రాలు తెరచుకుంటాయి.
- పసిపిల్లలకు తక్కువ వ్యవధిలో కొద్ది కొద్ది పాలు ఇవ్వాలి.
- రోగివున్న గది కిటికీలు తెరచి ఉంచాలి. తాజాగాలి రోగికి అవసరం అయితే రోగికి చలిపెట్టకూడదన్న విషయాన్ని గమనించాలి.
- పొయ్యినుండి వచ్చె పొగ, చుట్ట, బీడీ, సిగరెట్లు కాల్చడంవల్ల దగ్గు ఎక్కువ అవుతుంది. సిరప్‌లు వాడరాదు. హెర్బల్ టీ లేదా అల్లంటీ ఇవ్వాలి.

**జ్వరం**

- సిరప్‌లు వాడరాదు హెర్బల్ టీ లేదా అల్లంటీ ఇవ్వాలి
- 18 సం॥లు కన్న ఎక్కువ వయస్సు వారికి పారాసిటమాల్ మాత్రలు రోజుకి 3 సార్లు ఒక్కొక్క టీ చొప్పున ఇవ్వాలి
- రోగి శరీరం మీదనుంచి బట్టలన్నింటినీ ఊడదీయాలి, లేదా పలుచని బట్టలు వేయాలి
- దుప్పటి కప్పరాదు
- చల్లని నీటిలో ముంచిన శుభ్రమైన బట్టను పిండి రోగి నుదుటపై ఛాతీపై పరచాలి. దానివల్ల రోగి శరీరం చల్లబడుతుంది
- వీలైనంత ఎక్కువగా నీటిని త్రాగించాలి.

**జ్వరము, జలుబు, దగ్గు, నొప్పులు, మరియు బాధలకు వాడు మందులు** Common drugs for fever, cold and cough, aches and pains etc.,

| వ.నం. | మందుపేరు | ఉపయోగములు | మోతాదు – వాడు విధానము |
|---|---|---|---|
| 1. | పారాసిటమాల్ (ఆంటీ పైరటిక్) | జ్వరము, తలనొప్పి ఒళ్ళు నొప్పులు వడదెబ్బ | **పిల్లలకు–** సిరప్ రూపంలో దొరుకును లేదా మాత్రల రూపంలో ఇవ్వాలి. చిన్న మోతాదులో తరచుగా జ్వర తీవ్రతను బట్టి ఇవ్వాలి.<br>1–5 సం॥ పిల్లలకు – పావు మాత్ర మంచి నీటితో త్రాగించాలి<br>6–12 సం॥ పిల్లలకు సగం మాత్ర ఇవ్వాలి.<br>**పెద్దలకు–** జ్వరం తీవ్రంగా ఉంటే రోజుకు 4 నుండి 4 మాత్రలు 3 పూటలా ఇవ్వాలి. జ్వరం తక్కువగా ఉంటే 2 మాత్రలు రెండుపూటలా ఉదయం, సాయంత్రం ఇవ్వాలి. తలనొప్పికి ఒక మాత్ర చాలు<br>– నోటి ద్వారా ఇచ్చిన 30 ని॥లకు జ్వరం తగ్గును |
| 2. | సెప్ట్రాన్ | జ్వరము, జలుబు దగ్గు | 1 సం॥ 100 మి.గ్రా రెండు సార్లు రోజుకు<br>1–5 సం॥లు – 100 మి.గ్రా రెండుసార్లు<br>5–10 – 1/2 మాత్ర రెండుసార్లు<br>10 – పైబడిన వారికి – 1 మాత్ర రెండుసార్లు |
| 3. | సెట్రిజిన్ (CPM) | జలుబు, దగ్గు | 1 సం॥ సిరప్ – 1/2 టీ స్పూన్ రెండు సార్లు ఉదయం, సాయంత్రం<br>1–5 సం॥ – 1 టీ స్పూన్ రోజుకు రెండు సార్లు ఉదయం, సాయంత్రం |
| 4. | క్లిట్రిమాక్సిజల్ | జలుబు దగ్గు | (Same as above (పైన చెప్పినట్లు) |
| 5. | (Furazolidine) ఫ్యూరజాలిడిన్ | నీళ్ళ విరేచనములు డయేరియా డీసెంట్రీ | Syrup రూపంలో<br>1 సం॥ – 3 మి.గ్రా రెండు లేదా మూడు సార్లు<br>2–5 సం॥లు 5 మి.గ్రా రెండు లేదా మూడు సార్లు<br>5–10 సం।లు 1/2 మాత్ర రెండు లేదా 3 సార్లు పరిస్థితిని బట్టి |
| 6. | మెట్రోజిల్ | విరేచనాలు | 2–5 సం॥లు – 100 మి.గ్రా రెండు సార్లు రోజుకు<br>5–10 సం॥లు 200 మి.గ్రా రెండు సార్లు రోజుకు<br>10 సం॥ ఆపై బడి – 500 మి.గ్రా రెండుసార్లు రోజుకు |
| 7. | డైక్లోఫినాక్ సోడియం | ఒంటినొప్పులు | 10 సం॥ ఆపైన – 50 మి.గ్రా/రోజుకు 1/2 మాత్ర (25 మి.గ్రా) రెండు సార్లు ఉదయం సాయంత్రం |
| 8. | (డెమాక్రడిన్) | వాంతులు | Infents 2మి.లి. రెండుసార్లు ఉదయం సాయంత్రం, భోజనానికి 1/2 గంట ముందు ఇవ్వాలి.<br>2–5 సం॥లు 5 మి.లి. రెండుసార్లు 5–10 సం॥లు 1/2 మాత్ర<br>5–10 సం॥లు 1/2 మాత్ర<br>10 సం॥ 11 above మాత్ర రెండుసార్లు |

## 3.2 సబ్ సెంటర్‌లో మందుల కిట్

### కిట్ – ఎ నందుండు మందులు

1) ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ (ఓ.ఆర్.ఎస్) – 150 ప్యాకెట్లు

2) IFA (పెద్దవి) మాత్రలు – 15,000 – రక్తహీనతకు ఇస్తారు

3) IFA (చిన్నవి) మాత్రలు – 13,000 రక్తహీనతకు పిల్లలకు ఇస్తారు

4) విటమిన్–ఎ ద్రవణము – సీసాలు (100 మి.లి) – కంటి జబ్బులు నివారణకు

5) Cotrimaxizole tablets పిల్లలకు – 1000 తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులలో

**కిట్–బి నందు ఉండు మందులు**

1) మిథైల్ ఎర్గోమెట్రిన్ మాలియేట్ (0.125 మి.గ్రా. – 500 మాత్రలు)

2) పారసిటమాల్ మాత్రలు – (500 మి.గ్రా.) – 500 మాత్రలు

3) మిథైల్ ఎర్గోమెట్రిన్ మాలియేట్ ఇంజక్షన్ – 10 (0.2 మి.గ్రా./మి.లి. 1 మి.లి. ఆంప్యూల్)

4) మెబెండజోల్ 100 మి.గ్రా మాత్రలు – 300 మాత్రలు

5) డైసైక్లోమైన్ హెచ్.సి.ఎల్. (10 మి.గ్రా) – 250 మాత్రలు

6) క్లోరాంఫినికాల్ కంటి ఆయింట్‌మెంట్ – 500 అప్లికాప్స్ (applicaps)

7) పొవిడన్ అయోడిన్ 5% ఆయింట్‌మెంట్ – 5 ట్యూబులు

8) సెట్రిమైడ్ పొడి – 125 గ్రాములు

9) అబ్‌సార్బెంట్ కాటన్ – 1 రోలు

10) కాటన్ బ్యాండేజి – 120 రోలు (4 సెం.మీ. వెడల్పు x 4 మీటర్ల పొడవు)

## 3.3 మందులను భద్రపరచుట మరియు జాగ్రత్తలు

1. మందులన్నింటిని తాళమువేసిన కప్‌బోర్డ్‌లోనుంచాలి. మందులను స్పష్టముగ చూచుటకు వీలుగా మంచి వెలుతురు ఉండాలి.
2. విషపూరిత ఔషధములను విషము అని ఎర్ర అక్షరాలతో వ్రాసిన చీటి అంటించి ప్రత్యేకముగా ఉంచవలెను.
3. మిక్చర్‌లు, సొల్యూషన్‌లు, టాబ్‌లెట్‌లు, మాత్రలు ఇంజక్షన్‌లు మొదలగు వాటిని వేరువేరు స్థలములలో ఉంచవలెను.
4. పైన పూయు మందులను ప్రత్యేకముగా ఉంచవలెను.
5. మందులను ఆక్షరాది క్రమములో (Alphabetical) అమర్చుకొన్నచో వాటిని తేలికగా గుర్తించవచ్చును. షెల్ఫులు చిన్నగా ఉన్నను తగినన్ని ఉండవలెను.
6. చీటీలు మాసిపోయి అక్షరములు కన్పించకుండా పోవునంత వరకు ఆగిపోకుండా వెంటనే వాటిని మారుస్తుండవలెను. ఏ మందులను పేరు లేకుండా (label) ఉంచరాదు.
7. మందురంగుగాని, వాసనగాని, గట్టిదనముగాని మారినచో వెంటనే వాటిని ఫార్మసీకి పంపి కొత్త మందులను తెప్పించుకొనవలెను.
8. మందులకొరకు అభ్యర్థన పంపునపుడు అవసరమగు మొత్తమునకు మాత్రమే పంపవలెను.

9. మందుల సంచి, కప్‌బోర్డ్‌ను పరిశుభ్రముగాను, తాళమువేసి ఉంచాలి. తాళపు చెవులు ఎల్లపుడు ఇన్‌చార్జి వ్యక్తి వద్ద ఉండాలి.
10. కొన్ని మందులను చల్లని ప్రదేశములో (రిఫ్రిజిరేటర్‌లో) భద్రపరచుట అవసరము. ఉదా॥ వాక్సిన్‌లు, ఇన్సులిన్
11. మందులను తీసికొన్న తరువాత వాటిని Stock Register నందు రికార్డు చేయాలి
12. వాడిన మందులను రికార్డులో వ్రాయాలి.
13. Expiry అయిన మందులను తీసివేసి రికార్డులో రాయాలి.
14. Stock Register మరియు Issue Register న నిర్వహించాలి.
15. కొత్త మందును తీసికొన్న వెంటనే రికార్డులో వ్రాయవలెను.
16. నెలాఖరున బాలెన్సు చూడాలి.
17. పర్యవేక్షకురాలికి చూపి సంతకము చేయించాలి.

యూనిట్ - 4

# సాధారణ అత్యవసర మందులు

## (Common Emergency Drugs)

పాఠ్యాంశము : 4 గం॥

చేసి చూపుట : 9 గం॥

## నేర్చుకోవలసిన విషయములు

4.1 ప్రోటోకాల్‌ను అనుసరించి మెథర్జిన్, మీసోప్రోస్టాల్, ఇంజక్షన్ ఆక్సిటోసిన్, ఐ.వి ద్రావకములు, యాంటిబయోటిక్ మందులు మరియు మెగ్నీషియమ్ సల్ఫేటు మందు, డెరిఫిలిన్, ఎవిల్ మరియు ఇతర యాంటి హిస్టమినిక్ మందులు, పెథిడిన్, విటమిన్ కె, యాంటిరేబిస్ టీకాయాంటీస్నేక్ వెనమ్ (పాముకాటు విరుగుడు మందు) ఇచ్చుట

4.2 అత్యవసర మందులు ఇచ్చుటలో తీసికొను జాగ్రత్తలు

4.3 అత్యవసర మందులను భద్రపరచుట మరియు తీసుకొనవలసిన జాగ్రత్తలు

సాధారణముగా వాడుకలో ఉన్న మందుల పట్టిక

## ఆశించిన ఫలితములు

❖ జాగ్రత్తలు పాటించుచు అత్యవసర మందులను ఇచ్చుట

## ఉద్ధేశ్యములు

ఆరోగ్య కార్యకర్త - విద్యార్థులు ఈ అధ్యాయము నేర్చుకొనుట ద్వారా

❖ ప్రోటోకాల్ ప్రకారము వివిధ మందులను ఇచ్చుట

❖ సాధారణ అత్యవసర మందులను గూర్చి జాగ్రత్తలు పాటించుట

❖ అత్యవసర మందుల నిల్వ ఉంచుట, జాగ్రత్తలు తెలుసుకొని పాటించుట.

## బోధన మరియు నేర్చుకొను పద్ధతులు

❖ లెక్చరు (Lecture), చర్చ (Discussion), చేసి చూపించుట (Demonstration), ఫార్మసి దర్శనము అందులో మందుల అధ్యయనము

## 4.1 సాధారణంగా అత్యవసర సమయంలో వాడు మందులు

**మెథరిజిన్** (Methergine)

ఎర్‌గాట్ నుండి తయారు చేయబడినది అందుకే ergometrine అని కూడా అంటారు. ఇది మాత్రలు, ఇంజక్షన్ రూపంలో దొరుకును, దీన్ని 1 M, IV @ oral గా కూడా ఇస్తారు, ఇచ్చిన 5-7ని॥లలో పనిచేసి గర్భాశయాన్ని బాగా సంకోచింపచేస్తుంది.

**ఇచ్చు సమయాలు** (Indication)

- ప్లసెంటా డెలివరీ తర్వాత (ప్రసవము 3వ దశలో)
- కాన్పు తర్వాత వచ్చే రక్తస్రావము నందు లేదా ఎటోనిక్ గర్భ సంచి ఉంటే ఇవ్వాలి.

**డోస్ :** (Dose) 0.5 నుండి 1 మి.లి. (0.1 నుండి 0.2 మి.గ్రా)

**ఇవ్వకూడని సమయాలు** (Contraindications)

- PIH ప్రెగ్నెన్సీ ఇండ్యూస్డ్ హైపర్ టెన్షన్ (గర్భము వలన వచ్చు రక్తపోటు)
- గుండె జబ్బులు
- ఎక్లాంప్సియా, ప్రీఎక్లాంసియా
- మందుకు అలర్జీ ఉన్నపుడు

Side effects: వాంతులు, అధికరక్తపోటు, తలనొప్పి చెవిలో అసాధారణ శబ్ధాలు వినబడుట

**మీసోప్రెసాల్** (Misoprostol) –

- గర్భకోశంలోని కండరపొరను ప్రేరేపించి మావి వెలపలికి వచ్చుటను ప్రేరేపించును తద్వారా రక్తస్రావమును తగ్గించును.
- ప్రసవానంతర రక్తస్రావమును తగ్గించుటకు ఉపయోగపడును

**ఇవ్వకూడని సమయాలు**

- అలర్జీ, ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నచో
- PID – పెల్విక్ఇన్ఫ్ల మేటరీజబ్బు ఉన్నచో
- గుండె జబ్బులు ఉన్నయెడల

Side effects : విరేచనాలు, నడుమునొప్పి, చల్లగా అగుట, కళ్ళు తిరుగుట, వాంతులు

**ఆక్సిటోసిన్** (Oxytocin)

- గర్భాశయము బాగా సంకోచ వ్యాకోచాలను కలిగించి, ముఖ్యంగా ఫండస్ భాగము బాగా సంకోచించి సర్విక్స్ బాగా విచ్చుకొనునట్లు చేయును.
- గర్భవతులలో – ప్రసవ సమయంలో లేదా ప్రసవానంతరము వాడుదురు.
- ప్రసవసమయంలో నొప్పులు సరిగా లేనప్పుడు వాడుతారు, మావి ప్రసవము కొరకు మరియు రక్తస్రావము నివారించుటకు.
- ఆక్సిటోసిన్ 5 మరియు 10 యూనిట్ల ఆంపూల్స్ రూపంలో లభించును.

**ఇవ్వకూడని సమయాలు**

- మందుకు అధిక అలర్జీ ఉన్నపుడు

- PET మరియు గుండె జబ్బులు
- సిజేరియన్ అయిన వారికి
- 5 కంటె ఎక్కువ కాన్పులు మరియు ఫీటల్ డిస్ట్రెస్ ఉన్నపుడు
- ఆక్సిటోసిన్ ఇచ్చేటపుడు IV గుండా నెమ్మదిగా ఇవ్వాలి 12–15 drops/mt ఇవ్వాలి
- ప్రతి 30 ని॥లకు గర్భాశయ గోడలను గమనించాలి
- FHS (Fetal heart sounds) సరిగా లేకపోతె drip ఆపాలి.

**I.V. ద్రవములు**

- అధికంగా డీహైడ్రేషన్ ఉన్నపుడు, రక్తస్రావము అయినపుడు, హైపోఓలీమిక్ షాక్, అత్యవసర పరిస్థితులలో, దీర్ఘకాల ప్రసవములో కష్ట పరిస్థితులలో I.V. ద్రవాలు ఇవ్వాలి. ఉదా॥ రింగర్ లాక్టెట్, 5% dextrose, నార్మిల్‌సలైన్, డెక్స్ట్రోస్ సలైన్ మొ॥లనవి.
- I.V. fluids డాక్టరు అనుమతి లేనిదే ఇవ్వరాదు
- I.V. ఇచ్చునపుడు వచ్చు వాపును ఇన్‌ఫిల్ ట్రేషన్ అందురు.
- ఇన్‌టేక్ మరియు అవుట్‌పుట్ చార్టులో ఇచ్చిన ద్రవాలను వివరించాలి
- డ్రాప్ రేటును డాక్టరు సలహా మేరకు క్రమ పరచాలి.

**ప్రయోజనములు**

- రోగి దేహము జలరహితమైనపుడు ద్రవమును సరఫరా చేయుటకు
- రోగి నోటి ద్వారా ఆహార పానీయములు తీసికొన లేని స్థితిలో వానిని దేహములోనికి ఎక్కించుట
- షాక్ చెందిన పరిస్థితిలో రక్తమును, ధాతు ద్రవమును సమకూర్చుటకు
- రక్తమునకు మామూలు ఎలక్ట్రోలైట్ సమతుల్యమును చేకూర్చటకు అవసరమైన పదార్థములను సరఫరా చేయుట.
- విష పదార్థములను పలుచగా చేయుట మరియు మూత్రపిండములను క్షాళనము చేయుట

## ఆంటీ బయోటిక్స్

**పెన్సిలిన్**

ఇవి గ్రామ్ పాజిటివ్, గ్రామ్ నెగటివ్ సూక్ష్మజీవులు రెండింటినీ ప్రభావితము చేస్తాయి

**పెన్సిలిన్ హానికర చర్యలు**

వీటి అతి ముఖ్యమైన హానికర చర్య హైపర్ సెన్సిటివిటి, అత్యధిక ప్రతిచర్య (reaction) వచ్చును. కాబట్టి test dose తప్పక ఇవ్వాలి.

- చర్మంపై తట్టు రావటం
- ఔషధం జ్వరం

- అవయవాలు వాచి పోవుట

**ఇవ్వవలసిన విధానం** : నోటిద్వారా మరియు కండరములలోనికి

- **పెన్సిలిన్‌లోని రకములు** : బెంజైల్ పెన్సిలిన్ – ఇంజక్షన్ ద్వారా కూడా ఇస్తారు. స్ట్రెప్టోకాకల్, మెనింగోకాకల్, యాంథ్రక్స్, డిఫ్తీరియా, సిఫిలిస్, గోనోరియా మొదలగు ఇన్‌ఫెక్షన్‌లకు ఇస్తారు.

  **డోస్** : పెద్దలకు 600–240 మి.గ్రా. ప్రతి 6 గంటలకు

- **ప్రొకైన్ పెన్సిలిన్** : ఇంజక్షన్ ద్వారా ఇస్తారు. బాక్టీరియల్ మరియు వైరల్ ఇన్‌ఫెక్షన్‌లో ఇస్తారు.

  **డోస్** : 300 మి.గ్రా. ప్రతిరోజూ 4 lakhs మోతాదు

- **ఆంపిసిలిన్** : ఆంపిసిలిన్ ఇంజక్షన్/నోటిద్వారా ఇవ్వవలసిన పరిస్థితులు – స్టెప్టోకోకల్, సాల్మనెల్లా, షిగెల్లా ఏరోబిక్ గ్రామ్ నెగటివ్ బాసిల్లై. ఇవ్వవలసిన మోతాదు – 250–1000 మి.గ్రా ప్రతి 6 గంటలకు ఒకసారి.

- **ఎరిత్రోమైసిన్ :** ఇవ్వవలసిన పరిస్థితులు– పెన్సిలిన్ ఎలర్జీ ఉన్న పేషెంట్‌కు ఎరిత్రోమైసిన్ ఇవ్వవచ్చు. గ్రామ్ పాజిటివ్ సూక్ష్మజీవులు కలుగచేసే వ్యాధులలో
  - కోరింతదగ్గు
  - శ్వాసకోశ వ్యాధులు

**ఇవ్వవలసిన మోతాదు** : 250 నుండి 500 మి.గ్రా 6 గంటలు ఒకసారి నోటిద్వారా

**దుష్ఫరిణామాలు** (Side effects) – విరేచనాలు, వాంతులు, కడుపునొప్పి, 10 రోజులకన్నా ఎక్కువ వాడితే అరుదుగా కామెర్ల వ్యాధి వస్తుంది.

**ఎజిత్రోమైసిన్**

హెచ్ ఇన్‌ఫ్లూయంజాతో సహా కొన్ని గ్రామ్ నెగిటివ్ సూక్ష్మజీవులపై దీని ఆక్టివిటి ఎరిత్రోమైసిన్ కన్నా ఎక్కువైతే గ్రామ్ పాజిటివ్ సూక్ష్మ జీవులపై దీని ప్రభావము స్వల్పం. ప్లాస్మాలో కణ జాలంలో దీని గాఢత ఎక్కువ ఇవ్వ వలసిన మోతాదు – 500 మి.గ్రా రోజుకు ఒకసారి.

**ఇవ్వవలసిన పరిస్థితులు** : హెచ్ ఇన్‌ఫ్లూయంజా, ఎ–టిపికల్ న్యూమోనియా

**క్లోరాంఫినికాల్ :** బాక్టీరియా వల్ల కలిగే కళ్ళ కలక చుక్కల మందు రూపంలో, ఆయింట్‌మెంట్ రూపంలో ఇస్తారు.

**ఇవ్వవలసిన మోతాదు :** పెద్దలు 1–3 గ్రాములు ప్రతిరోజు

**కోట్రైమోక్సజోల్** (Co Trimoxyzole)

**ఇవ్వవలసిన పరిస్థితులు**

- దీర్ఘకాలిక బ్రాంకైటిస్
- మూత్రవ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు

**డోస్** : పెద్దలకు 2 మాత్రలు నోటిద్వారా – 5 రోజులకు 1సం॥ పిల్లలకు 1 మాత్ర రెండుసార్లు – 5 రోజులకు.

**హానికర చర్యలు** : తెల్ల రక్తకణాల్లోని త్రాంబోసైట్ల సంఖ్య క్షీణించటం రక్తహీనత వచ్చే అవకాశం ఉంది.

**సిప్రోఫ్లాక్సాసిన్**

**ఇవ్వవలసిన పరిస్థితులు** : అనేక బాక్టీరియాల మీద పని చేస్తుంది. ముఖ్యంగా ఏరోబిక్ గ్రామ్ నెగటివ్ బాసిల్లై సాల్మోనెల్లా, షిజెల్లా, సూడోమోనాస్ వ్యాధుల చికిత్సలో అతి సమర్థంగా పనిచేస్తుంది.

**ఇవ్వవలసిన మోతాదు :** నోటి ద్వారా 250–750 మి.గ్రా. ప్రతి 12 గం॥లకు, ఎగువ, దిగువ శ్వాసకోశ ఇన్‌పెక్షన్‌లకు, జీర్ణకోశము ప్రేవులకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్‌లకు ఇస్తారు.

**మెగ్నీషియం సల్ఫేట్** (MgSO4)

- ఎక్లాంప్షియా ప్రీ ఎక్లాంషియాలో అధిక రక్తపోటును తగ్గించడానికి డ్రిప్‌లోను ఉపయోగిస్తారు. దీన్ని ఆంటీ కన్వలసెంట్ అందురు.
- మెగ్నీషియం సల్ఫేటు ద్రావణాన్ని ఇంట్రావీనస్‌గా నిదానముగా 5 ని॥లు ఇవ్వాలి.

**డోసు** : 5 గ్రాముల మెగ్నీషియం సల్ఫేటు 10 మిల్లీలీటర్లు ఒక ఇంజక్షను చొప్పున రెండు ఇంజక్షనులు రెండు గ్లూటియల్ కండరములోనికి ఇవ్వాలి.

- 15 ని॥లలో మళ్ళీ ఫిట్స్ వస్తే మెగ్నీషియం సల్ఫేటు I.V. రూపంలో నిదానంగా ఇవ్వాలి.
- మెయిన్‌టెనెన్స్ డోసు ప్రతి 4 గంటలకు మెగ్నీషియం సల్ఫేటు 2 మి.గ్రా మరియు 1 మి.లి లిగ్నోకెయిన్ 2% ఒకే సిరంజిలోకి తీసుకొని గ్లూటెయల్ కండరానికి మార్చి మార్చి (పిరుదులకు) ఇవ్వాలి. ఈ ఇంజక్షను చేసిన ప్రదేశంలో పిరుదులు కొద్దిగా వేడిగా ఉంటుంది, వాంతికి వచ్చినట్లు, దాహముగా ఉంటుంది.
- ప్రసవానంతరము ఫిట్స్ ఉంటే 24 గం॥లవరకు మెగ్నీషియం సల్ఫేటు ఇవ్వాలి
- మూత్ర విసర్జన గంటకు 30 మి.లి కంటే తక్కువ ఉండిన మెగ్నీషియం సల్ఫేటు ఇవ్వరాదు
- శ్వాస నిముషానికి 14–16 కంటె ఎక్కువ ఉంటే మెగ్నీషియం సల్ఫేటు ఇవ్వరాదు

**ఆరోగ్యకార్యకర్త బాధ్యతలు**

- ప్రతి 15 నిముషాలకు నాడి, శ్వాస, బిపి చెక్ చేయాలి
- మూత్ర విసర్జన తప్పక I/o చార్టు ద్వారా రికార్డుచేసి మెయిన్‌టెయిన్ చేయాలి.
- రోగి స్పృహ గమనించాలి.
- ఆంటీ డోట్ కాల్షియం గ్లూకనేట్‌ను రెడీగా ఉంచుకోవాలి.
- రక్తపీడనము నార్మల్ కంటె తగ్గిపోయిన ఇవ్వడము ఆపాలి
- ఫిట్స్ ఎంతసేపు, ఏ సమయంలో వస్తున్నది రికార్డు చేయాలి

- మూత్ర విసర్జన ప్రతి గంటకు 30 మి.లి గంటకు వుండాలి. తగ్గిన వెంటనే డాక్టరుకు తెలపాలి మెగ్నీషియం సల్ఫేటు డ్రిప్ ఇవ్వడం ఆపాలి.
- శ్వాస ఆగిపోయినపుడు ఆంటీడోస్ కాల్షియం గ్లూకనేట్ 1 గ్రాము 10 మి.లి సొల్యూషన్ మెల్లగా I.V. ఇస్తూ, శ్వాస తీసుకొనేంత వరకు కొనసాగించాలి.
- కృత్రిమ శ్వాసకు అన్ని సిద్ధం చేయాలి ఉదా॥ మాస్క్, అనస్థీసియా పరికరాలు ఇన్‌టుబేషన్ ట్యూబు మొదలగునవి.

**డెరిఫిలిన్** (Deriphyllin)

దీన్ని బ్రాంకోడయలేటర్ అంటారు. శ్వాసనాళములు మూసుకొని పోకుండా వెడల్పు చేయుటకు ఇస్తారు, శ్వాసక్రియను, కేంద్రనాడి మండలమును ఉత్తేజపరుస్తుంది.

**ఇవ్వవలసిన పరిస్థితులు**

- క్రానిక్ బ్రాంకైటస్
- బ్రాంకియల్ ఆస్తమా
- ఎప్నియా (Apnea) ఎంఫైసీమా (emphysema) వంటి పరిస్థితులలో ఇస్తారు.

**డోసు** : మాత్ర రూపంలో ఇంజక్షన్ రూపంలో 200 నుండి 400 మి.గ్రా ఇస్తారు నోటిద్వారా లేదా కండరములోనికి ఇస్తారు.

- కండరములోనికి ఇచ్చునపుడు నిధానంగా ఇవ్వాలి
- నోటిద్వారా ఇచ్చేటపుడు భోజనము తర్వాత రోజుకు 3 మాత్రలు 3 సార్లు ఇవ్వాలి.

**ఆరోగ్య కార్యకర్త బాధ్యతలు**

- TPR గమనించాలి
- B.P. చెక్ చేయాలి
- I.V. ఇచ్చునపుడు నిధానంగా ఇవ్వాలి

**అవిల్** (Avil) **(క్లోర్‌ఫినరమైన్‌మాలియేట్)** (CPM)

- దీన్ని ఆంటీ హిస్టమిన్ అనికూడా అందురు. ఇవి సాధారణముగా మగతని కలిగిస్తాయి. ఇవి కేంద్ర నాడీ వ్యవస్థని మందకొడిగా చేసే ఔషదాలు, యాంటి హిస్టమిన్‌లు నిద్రాప్రేరక చర్యని అధికతరం చేస్తాయి. అలర్జీలను తగ్గిస్తాయి.

**ఇచ్చు పరిస్థితులు**

- అన్ని రకముల అలర్జీలు – ఉదా॥ సైనసైటిస్, అలర్జిక్ రియాక్షన్
- మోతాదు– 2–4 మి.గ్రా నోటి ద్వారా, కండరములోనికి

**ఆరోగ్య కార్యకర్త బాధ్యతలు**

- ❖ ఎక్కువగా నీరు త్రాగి నోటిని ఎండిపోకుండా చేయాలి
- ❖ TPR, B.P. చూడాలి.

**ఆంటీ హిస్టమిన్** (Anti histamine)

కొన్ని ఆంటీ హిస్టమిన్‌లు నిద్రను ప్రేరేపించవు. ఉదా॥ సెట్రిజిన్.

**ఇచ్చు పరిస్థితులు :** అలర్జిక్ రైనటిస్, అలర్జిక్ రియాక్షన్, అలర్జిక్ కంజెక్టివైటస్

**ఆరోగ్య కార్యకర్త బాధ్యతలు**

- ❖ TPR, B.P. check చేయాలి
- ❖ నీరు అధికంగా త్రాగాలి

**పెథిడిన్** Inj. (Pethedine)

- ❖ పెథిడిన్- ఇది నార్కోటిక్, అనాల్జసిక్ మరియు సెడెటెవ్‌గా పనిచేయును, ఇది సున్నితమైన కండరాల పై పని చేయును (smooth muscles)

  **డోస్ :** 50 మి.గ్రా 100 మి.గ్రా ఇంజక్షన్ రూపంలో లభించును
- ❖ కండరాలను సడలించిను, గర్భసంచి సంకోచ వ్యాకోచములకు అంతరాయము కలుగకుండా నొప్పిని తగ్గించును.

**హానికర చర్యలు** (Side effects)

- ❖ అడిక్షన్ (addiction) మత్తుకు అలవాటుపడుట
- ❖ మానసిక క్రుంగుదల, తలతిరుగుట మొ॥నవి

**విటమిన్-కె**

దీన్ని రక్తస్రావములను ఆపుటకు వాడుతారు. ఇది కాలేయంలో తయారగును. దీన్ని నవజాతి శిశువులలో కాలేయము అభివృద్ధి సరిగాలేక పోయినచో ఇస్తారు.

**డోసు :** పెద్దలలో 0.03 గ్రా./కి.గ్రా శరీరపు బరువు. నవజాత శిశువులకు 1 ఎమ్‌జి, బరువు తక్కువ నవజాత శిశువులకు 0.5 ఎమ్.జి.

విటమిన్-కె రక్తము గడ్డ కట్టుటకు అవసరము ఇది ప్రొత్రాంబిన్ స్థాయిని పెంచును. పుట్టిన వెంటనే బిడ్డకు విటమిన్-కె ఇంజక్షన్ ఇవ్వాలి. కొన్ని సార్లు తల్లి గర్భసమయంలో విటమిన్-కె మందు ఇవ్వాలి.

**ఆంటీ రేబీస్ వాక్సిన్** ARV (anti rabies vaccine)

కుక్క కాటువలన రేబీస్ అనే వ్యాధి రాకుండా నివారించుటకు ఈ వాక్సిన్ ఇస్తారు. Single dose - 1వయల్-1మోవాక్స్ రేబీస్ వాక్సిన్. **WHO** వారి ఉత్తర్వు ప్రకారము **ARV**ని కుక్క కాటుకు గురైన తర్వాత

ఇస్తున్నారు. ఇది చాలా శక్తివంతమైనది. సాధారణంగా 5 ఇంజక్షన్‌లు ఇస్తారు ఇందు ప్రతి దేహకాలు ఉంటాయి.

**డోస్ :** 1 మి.లి సబ్‌క్యుటేనియస్‌గా లేదా డెల్టాయిడ్ కండరములోనికి ఇస్తారు. కరిచిన రోజునుంచి– 0, 3వరోజు, 7వరోజు 14 వరోజు మరియు 30వరోజు. మరియు బూస్టరు 90 వరోజు మొత్తము 5 డోసులు ఇవ్వాలి. కాని ఇవి చాల ఖరీదైనవి. ఉదా॥ రేబీవ్యూర్ ఈ వ్యాక్సిన్ హ్యూమన్ డిప్లాయిడ్‌సెల్ లేదా HDC vaccine అంటారు. ఇది కాకుండా పాత విధానమైన Simple Vaccine కలదు.

**డోసు :** 2 నుండి 5మి.లి 7 నుండి 21 రోజులు కుక్క కరచిన తీవ్రతను బట్టి ఇస్తారు. కడుపు గోడకు (anterior abdominal wall) సబ్‌కుటేనియస్‌గా ఇస్తారు.

**హానికరచర్య :** కొన్నిసార్లు నరాల పక్షవాతం రావచ్చును.

**ఆరోగ్య కార్యకర్త బాధ్యతలు**

- Vaccine ఎన్ని రకాలుగా దొరుకుతుందో కుటుంబ సభ్యులకు వివరించాలి
- Vaccineతో పాటు, అనాల్జసిక్, మరియు ఆంటీ హిస్టమిన్‌లు ఇవ్వాలి
- డాక్టరు సలహా ప్రకారం అన్ని మోతాదులు క్రమంగా తీసుకోవాలని వివరించాలి

**ఆంటీస్నేక్‌వీనమ్** (Antisnake venum)

పాము కరిచినపుడు ఇస్తారు.

**డోస్ :** 1 వయల్ (నార్మల్ సలైన్) సోడియంక్లోరైడ్ 250 నుండి 500 మి.లిలోనికి 1 vial anti-snake venum కలిపి i.v. drip పెట్టాలి. రోగికి ఇచ్చే ముందు sensitivity test చేయాలి. sensitivity లేకుంటే 3–4 vials i.v. ద్రావణంలో కలిపి చాలా నెమ్మదిగా ఇవ్వాలి. కొన్నిసార్లు 5–8 vials గూడా ఇవ్వవచ్చును. డాక్టరు సలహా ప్రకారం ఇవ్వాలి. దీనితో పాటు Inj. T.T. కూడా ఇవ్వాలి.

## 4.2 మందు ఇచ్చుటలో జాగ్రత్తలు (Precautions)

- అత్యవసర మందులు కూడా ఇవ్వాలి
- Side effects గాని సెన్సిటివిటీగాని ఉంటే వెంటనే డాక్టరుకు తెలపాలి
- కుటుంబ సభ్యులకు మానసిక ఆందోళన తగ్గించాలి
- Test dose తప్పక ఇవ్వాలి. రియాక్షన్ గమనించాలి

## 4.3 అత్యవసర మందులను భద్రపరచుట మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు

ఉదా॥ డెకాడ్రాన్, అవిల్, సోడా బైకార్బనేట్ అడ్రినలిన్ వంటి మందులను ఎప్పటికప్పుడు చెక్‌చేసి replace చేయాలి.

- ప్రత్యేకమైన కబ్‌బోర్డులో, తాళంవేసి భద్రపరచాలి. తాళం చెవి ఇన్‌చార్జి వ్యక్తి వద్ద లభ్యము కావాలి.

- ❖ అత్యవసర మందులను జాబితా వ్రాసి వాటి ప్రకారం stock ఉంచాలి.
- ❖ వాడిన వెంటనే ఇన్‌డెంట్ (Indent) చేసి తెప్పించి భద్రపరచాలి.
- ❖ మందులను ఒక రిజిష్టరులో వ్రాసి maintain చేయాలి
- ❖ రిజిష్టరులో అత్యవసర మందులు ఇచ్చిన వారి సంతకముచేసి వైద్యుడి సంతకం చేయాలి
- ❖ మందులను తేమ, వేడి, గాలి తగలకుండా చల్లని ప్రదేశములో భద్రపరచాలి.

## ప్రశ్నలు

1. సాధారణంగా వాడు అత్యవసర మందులను గూర్చి వ్రాయుము
2. క్రింది మందులను వివరింపుము

| | | | |
|---|---|---|---|
| 1) | మెథర్జిన్ | 2) | మీసోప్రొస్టాల్ (Mesoprostal) |
| 3) | ఆక్సిటోసిన్ | 4) | మెగ్నీషియం సల్ఫేటు |

3) క్రింది మందులను గురించి వ్రాయుము

| | | | |
|---|---|---|---|
| ఎ) | పెన్సిలిన్ | బి) | డెరిఫిలిన్ |
| సి) | అవిల్ | డి) | పెథిడిన్ |
| ఇ) | ఆంటీ రేబీస్ వాక్సిన్ | | |

4) పాము కాటుకు వాడు anti snake venum గురించి వ్రాయుము

5) అత్యవసర మందులు భద్రపరచుటకు గురించి వ్రాయుము

## గ్రంథ సూచిక (Bibliography)


1. మందులు – వ్యాధులు పుస్తకము రాసినవారు – డాక్టర్ ఎస్.ఎ.రవూఫ్

2) డ్రగ్స్ Drugs of choice - Book by Vikas dhikav

3) Essentials of community nursing - Text book by K.Park 14th Edition

4) శిశు మరియు బాల్యదశ ఆరోగ్య సమగ్ర నిర్వహణ ఆరోగ్య కార్యకర్తల కరదీపిక ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమమశాఖ భారత ప్రభుత్వం.


## అధ్యయన అభ్యాసముల:

- ❖ సబ్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న మందులను వర్గీకరింపుము. మందుల విషయములో, మందుల కప్‌బోర్డు విషయంలో శ్రద్ధ వహించుట నేర్చుకొనుము.
- ❖ మందులను వివిధ మార్గముల ద్వారా రోగికి ఇచ్చుటను అభ్యాసము చేయుము.
- ❖ మందుల గురించి వివరణగా నేర్చుకొనుము.

## అనుబంధము

## అల్లోపతి మందుల ఉపయోగములు వాడు విధానముల సూచిక

### లోనికి తీసికొను మందుల జాబితా (కడుపు లోనికి ఇచ్చు)

| వరుస క్రమము | మందు (జాతియా సూత్రము | అసలు పేరు | ఉపయోగముల | మోతాదు, వాడు విధానము | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | 1-4 సం॥ | 5-9 సం॥ | 10-14 సం॥ | 15 సం॥ పైన |
| 1. | పై పర్‌జిన్ సిట్రేట్ బిళ్లలు (500మి.గ్రా) | అంటిపార్ | 1. ఏలిక పాములకు<br><br><br>2. సులి పురుగులకు | రోజుకు<br>2 బిళ్ళలు<br>6 రోజులు<br>పూటకు 1/2 బిళ్ల<br>రోజుకు 3 సార్లు<br>చొ॥ 7 రోజులు | రోజుకు<br>2 బిళ్ళలు<br>6 రోజులు<br>1 బిళ్ల చొ॥ రోజో<br>2 సార్లు<br>7 రోజు | రోజుకు<br>2 బిళ్ళలు<br>6 రోజులు<br>2 బిళ్లల చొ॥<br>రోజు 2 సార్లు<br>7 రోజు | రోజుకు<br>2 బిళ్ళలు<br>6 రోజులు<br>2 నుంచి 4 బిళ్లల<br>చొ॥ రోజు 2 సార్లు<br>7 రోజు |
| 2. | క్లొరోక్విన్ బిళ్లలు (150 మి.గ్రా.) | నివాక్విన్ | 1. మలేరియా (వూహించిన చికిత్స మాత్రము) (Presumptive treatment) | 150 మి.గ్రా. ఒకే మోతాదు 1 బిళ్ల | 200 మి.గ్రా ఒకే మోతాదు (2 బిళ్లలు) | 450 మి.గ్రా. ఒక మోతాదు 3 బిళ్లలు | 600 మి.గ్రా ఒక మోతాదు 4 బిళ్లలు |
| 3. | ట్రిపుల్ సలాఫ బిళ్ళలు | ట్రిపుల్ సల్ఫా | 1. వ్యాధి తీవ్రముగనున్నచో<br>2. గడ్డలు, చీము గడ్డలు, మరి ఇతర చర్మవ్యాధులకు<br>3. నీళ్ళ విరోచనములు ఎక్కువగ నున్నవుడు 5 రోజులనుండి 6 రోజులవరకు | మొదటి మోతాదు 1 బిళ్ళ తదుపరి మోతాదు 1/2 బిళ్ళ ప్రతి 6 గం॥ ఒకసారి (రోజుకు 4 సార్లు) 5 - 6 రోజుల వరకు | మొదటి మోతాదు 2 బిళ్లలుతదుపరి మోతాదులు 6 గం॥ ఒకసారి 1 బిళ్ళ (రోజుకు 4 సార్లు) 5 రోజుల నుండి 6 రోజులవరకు | మొదటి మోతాదు 2 నుండి 3 బిళ్ళలు తదుపరి మోతాదు 1 నుండి 1-1/2 బిళ్ళ 6 గం॥ ఒకసారి (రోజుకి 4 సార్లు) 5 రోజుల నుండి 6 రోజుల వరకు | మొదటి మోతాదు 4 బిళ్ళలు తరువాత మోతాదులు 6 గం॥ ఒకసారి 2 బిళ్ళలు (రోజుకి 4 సార్లు) 5 రోజుల నుండి 6 రోజుల వరకు |

| వరుస క్రమము | మందు (జాతియా సూత్రము | అసలు పేరు | ఉపయోగముల | మోతాదు, వాడు విధానము | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | 1-4 సం॥ | 5-9 సం॥ | 10-14 సం॥ | 15 సం॥ పైన |
| ఆరోగ్య కార్యకర్త కిట్టులో తీసుకోపోవలసిన మందులు. తక్కిన మందులు ఉపకేంద్రము దగ్గర పుంచవలసినవి. రోగి ఎక్కువ నీరు త్రాగునట్లు చూడవలెను. | | | | | | | |
| 4. | బెల్లడోనా మరియు ఫినోబార్బిటోన్ మాత్రలు | బెల్లడినాల్ బిళ్లలు | 1. మెలిత్రిప్పు కడుపు నొప్పికి<br>2. బహిష్టు వలన వచ్చే నొప్పికి | – | 1/2 బిళ్ల రోజుకి 2 సార్లు మాత్రలు నీటితో ఇవ్వవలెను. | 1/2 బిళ్ల రోజుకి 2సార్లు | 1 బిళ్ల రోజుకి మూడు పూటలు |
| 5. | బిస్మత్ కెవులిన్ మిక్చరు | – | 1. నీళ్ల విరోచనములకు | 1 చెంచా చొ॥ రోజుకి 3 నుంచి 4 సార్లు | 1 – 1/2 చెంచా చొ॥ రోజుకి 3 నుంచి 4 సార్లు | 2 చెంచాల చొ॥ రోజుకి 3 నుంచి 4 సార్లు | 2 చెంచాల చొ॥ రోజుకి 3నుంచి 4 సార్లు |
| | | | | మిశ్రమములోని పొడి క్రిందికి దిగి యుండును. కాబట్టి మందును యిచ్చు నపుడు సీసాను కుదిపి మందు కలియనిచ్చి యిచ్చుట ముఖ్యము. | | | |
| 6. | కార్మినేట్ మిక్చరు | – | 1. అజీర్తికి, కడుపులో వాయువు అధికమైనప్పుడు<br>2. కడుపు నొప్పికి | 2 చెంచాలు రోజుకి 3 సార్లు | 4 చెంచాల చొ॥ రోజుకు 3 సార్లు | 6 చెంచాల చొ॥ రోజుకు 3 సార్లు | 6 చెంచాల చొ॥ రోజుకు 3 సార్లు |
| 7. | మెగ్నిషియమ్ హైడ్రాక్సయిడ్ బిళ్ళలు | మిల్క్ ఆఫ్ మెగ్నిషియా బిళ్ళలు. (మిల్క్ ఆఫ్ మెగ్నీషియమ్) | 1. మల బద్ధకమునకు<br>2. అజీర్తికి | 1. బిళ్ళ | 1 నుంచి 2 బిళ్ళలు | 2 నుంచి 3 బిళ్ళలు | 3 నుంచి 4 బిళ్ళలు |
| | | | | రాత్రి పరుండబోవునపుడు నీటిలోగాని, పాలలోగాని కలిపి తీసికొనవలెను. ఒక మోతాదు 2 (రెండు ) బిళ్ళలు మెగ్నీషియపాలను మలబద్ధక ముండి వాంతులవుతున్న రోగికి ఇవ్వకూడదు. ఈ లక్షణములున్నవారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోనున్న డాక్టరు వద్దకు పంపించవలెను. | | | |

| వరుస క్రమము | మందు (జాతియా సూత్రము | ఆసలు పేరు | ఉపయోగముల | మోతాదు, వాడు విధానము | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | **1-4 సం॥** | **5-9 సం॥** | **10-14 సం॥** | **15 సం॥ పైన** |
| 8. | మెగ్నిషియమ్ సల్ఫేటు | ఎప్సమ్ సాల్టు | 1. మల బద్ధకమునకు | 5 సం॥లోపు పల్లలకు ఇవ్వకూడదు | 1/2 చెంచా | 1 చెంచా | 1-1/2 చెంచాలు |
| | | | | నులి వెచ్చని నీటిలో దీనిని కరిగించి పరుండుబోవుటకు ముందు తీసికొనవలెను. ఇది చేదుగ వుండును. కాబట్టి మందు తీసికొను పిదప నారింజబద్ద లేక నిమ్మ ముక్క చప్పరించవలెను.<br>మెగ్నీషియమ్ సల్ఫేటును మలబద్ధముండి వాంతులతోనున్న రోగికి ఇవ్వకూడదు. ఈ లక్షణములున్న వారిని ఆరోగ్యకేంద్రమునకు పంపవలెను.<br>(ఈ మందును పై పూతగా వాడుటకు పై పూతమందుల పట్టికలో చూడుము.) | | | |
| 9. | ప్యారఫిన్ ద్రవము | - | 1. మొల్లలుండి మల బద్ధకము దీర్ఘరోగముగ నున్నపుడు | 1 చెంచా | 2 చెంచాలు | 4 చెంచాలు | 6 చెంచాలు |
| | | | | ఫ్యారాఫిన్ ద్రవమును దీర్ఘకాలము తీసికొనకూడదు. | | | |
| 10. | మెఫిరమెన్ (అంటి - హిస్టమిన్ మాత్రలు) | అంటిసాన్ | అలర్జి వలన సంభవించు వ్యాధులు ఉ॥ ఉబ్బసము, ఆర్టికేరియా, తేనెటీగలు, కందిరీగలు, గట్టిగా కుట్టి నపుడు, దద్దులకు, ఆయాసము, ఆర్టికేరియా వ్యాధులకు | 1జ2 బిళ్ల చొ॥ రోజుకి 3 సార్లు | 1 బిళ్ళ చొ॥ రోజుకి 3 సార్లు | 1 బిళ్ళ చొ॥ రోజుకి 4 సార్లు | 2 బిళ్లల చొ॥న రోజుకి 6 సార్లు (4 గం ॥ లకొక సారి) |
| 11. | ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ బిళ్లలు ఎ. పెర్రస్ సల్ఫేటు 60 మి.గ్రాఫోలిక్ యాసిడ్ 0.1 మి.గ్రా | - | 1. రక్తహీనతకు,<br>2. పోషకాహారలోపమునకు<br>3. గమనిక: కుటుంబనియంత్రణ కార్యక్రమము క్రింద ఐరస్ అండ్ ఫోలిక్ యాసిడ్ బిళ్లలు ఈ క్రింది విధముగా ఇవ్వవలయును | ఎ. 1 బిళ్ల రోజూ భోజనము చేసిన పిదప | ఎ - | ఎ- | ఎ- |

| వరుస క్రమము | మందు (జాతియా సూత్రము | అసలు పేరు | ఉపయోగములు | మోతాదు, వాడు విధానము | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | 1-4 సం॥ | 5-9 సం॥ | 10-14 సం॥ | 15 సం॥ పైన |
| | బి. పెర్రస్ సల్ఫేటు 180 మి.గ్రా ఫోలిక్ యాసిడ్ | | ఎ. 10 నుంచి 12 గ్రా హెచ్. బి. లెవల్ వున్న గర్భిణీస్త్రీలకు బాలింతలకు. బి. హిమోగ్లోబిన్ ప్రమాణము 10 గ్రా. నుండి 12 గ్రాముల వరకు యున్న కుటుంబ నియంత్రణ పాటించుచున్న దంపతులకు సి. హెచ్.బి. లెవెల్ 8 నుంచి 12 గ్రా. 1 నుంచి 12 సం॥లోపు పిల్లలకు | బి | బి. 1 బిళ్లరోజూ భోజనము చేసిన పిదప | | |
| 12. | ఆస్పిరిన్, ఫినాసిటిన్, కేఫిన్ బిళ్ళలు | ఎ.పి.సి బిళ్ళలు | 1. జలుబునకు 2. తలనొప్పి, పంటి నొప్పి, వీపునొప్పి వంటి నొప్పులకు 3. జ్వరమునకు, 4. గొంతు నొప్పికి, | 1/2 బిళ్ళ | 1 బిళ్ళ | 1 నుంచి 1-1/2 బిళ్ళలు | 2 బిళ్ళలు |
| | | | | మాత్రలను నీటితో తీసికొనవలెను. ఏ.పి.సి. బిళ్ళలను కాళీ కడుపుతో తీసికొనకూడదు. | | | |
| | | | | 24 గం॥లలో మొత్తము మోతాదు 2 బిళ్ళలకు మించ కూడదు | 24 గం॥లలో మొత్తము 3 బిళ్ళలకు మించకూడదు | మొత్తము మోతాదు 24 గం॥లలో 4 బిళ్ళలకు మించ కూడదు. | మొత్తము మోతాదు 24 గం॥లలో 6 బిళ్ళలకు మించ కూడదు. |
| 13. | టించర్ కొడిన్ కో (దగ్గు మందు) | గ్లైకొడిన్ | 1. పొడిదగ్గు, గొంతులోన | 1 చెంచా రోజుకి 3 సార్లు | 2 చెంచాలు రోజుకి 3 సార్లు | 2 చెంచాలు రోజుకి 3 సార్లు | 4 చెంచాలు రోజుకి 4 సార్లు |
| 14. | సెడెటివ్ యక్స్ పెక్టరెంట్ మిక్చరు | బెనడ్రిల్ యక్స్ పెక్టరెంట్ | 1. కళ్లె చీమిడి. గట్టిగా నుండి సులభముగా దగ్గ లేని దగ్గులకు | 1 చెంచా రోజుకి 3 సార్లు | 1 చెంచా రోజుకి 3 సార్లు | 2 చెంచాలు రోజుకి 3 సార్లు | 2 చెంచాలు రోజుకి 3 సార్లు |
| 15. | ఆల్కలైన్ మిక్చరు | - | 1. జ్వరమునకు 2. మూత్రావయవముల రుగ్మతకు | - | 2 చెంచాలు రోజుకి 4 సార్లు | 2 చెంచాలు రోజుకి 4 సార్లు | 2 చెంచాలు రోజుకి 4 సార్లు |

| వరుస క్రమము | మందు (జాతియా సూత్రము | అసలు పేరు | ఉపయోగముల | మోతాదు, వాడు విధానము | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | 1-4 సం॥ | 5-9 సం॥ | 10-14 సం॥ | 15 సం॥ పైన |
| 16. | ఎర్గాట్ మాత్రలు (150 మి.గ్రా) | మెతర్జిన్ మాత్రలు | 1. కన్న తరువాత గాని, గర్భ విచ్ఛిత్తి జరిగికాని గర్భనంచినుండి రక్త స్రావము జరుగుచున్నపుడు | - | - | - | 1 బిళ్ల చొప్పున రక్తస్రావము ఆగని యెడల 1/2 గంట తర్వాత మరల ఇవ్వవలెను. |
| 17. | విటమిన్ ఎ. ద్రావణము (ఒక మిల్లీలీటరు ద్రవణములో ఒక లక్ష అంతర్జాతీయ యూనిట్లు) | - | 1. సామాన్య పోష కాహార లోపమునకు<br>2. కండ్లలోతడి ఆరిపోయినప్పుడు<br>గమనికి: కుటుంబ నియంత్రణ కార్యక్రమము క్రింద విటమిన్ ఎ ద్రవము 1 నుంచి 5 సం॥ లోపు పిల్లలందరకు ఇస్తున్నారు | 2 మిల్లిలీటర్లు చొప్పున పిల్లల నాలుక మీద డ్రావరు సాయముతో వేయవలెను ఈ మోతాదును ప్రతి 6 మాసములకు 5 సం॥ వయస్సు నిండే వరకు మరల మరల మరల వేయవలెను. | | | |
| 18 | మల్టి విటమిన్ మాత్రలు (ఎ.బి.సి.డి) | - | 1. విటమినుల లోపమునకు<br>2. పోషకాహారలోపమునకు | 1 బిళ్ళ రోజుకి 3 సార్లు | 1 బిళ్ళ రోజుకి 3 సార్లు | 2 బిళ్ళ రోజుకి 3 సార్లు | 2 బిళ్ళ రోజుకి 3 సార్లు |
| 19. | రీహైడ్రేషన్ పొడి సోడియం క్లోరైడ్ 3.5 గ్రా. పొటాషియం క్లోరైడ్ 1.5 గ్రా. సోడియం బై కార్బోనేట్ 2.5 గ్రా. గ్లూకోస్ 20 గ్రా. | క్లోరోసాల్ లేక ఏరోసాల్ (ఐ.సి.యం.ఆర్) | డీహైడ్రేషన్ వున్నపుడు | ఓఆర్ఎస్ : ఒక లీటరు నీటిలో ఈ పొడరును కరిగించి కొద్ది కొద్దిగ, ఒక్కొక్కసారి, రోజంత యిది రోగికి యివ్వవలెను.<br>పిల్లలకు ప్రతి 10 నుంచి 15 నిమిషములకు 25 నుంచి 30 మిల్లి లీటర్లను ఇవ్వవలెను. | | | |

## ఆడ ఆరోగ్య కార్యకర్త వాడవలసిన అదనపు మందులు

| వరుస క్రమము | మందు (జాతియా సూత్రము | అసలు పేరు | ఉపయోగములు | మోతాదు, వాడు విధానము | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | **1-4 సం॥** | **5-9 సం॥** | **10-14 సం॥** | **15 సం॥ పైన** |
| 1. | కాల్షియం గ్లూకోనేట్ మాత్ర | కాల్షియం గ్లూకోనేట్ | 1. కాపర్ టి పెట్టిన తర్వాత యోని నుండి రక్తస్రావము<br>2. బహిష్టులో అత్యధికముగా యోని నుండి రక్తస్రావము<br>3. బహిష్టుల మధ్య కాలములో యోని నుండి రక్తస్రావము<br>4. గర్భిణీతోనున్నప్పుడు నడుమునొప్పి | - | - | - | 1 బిళ్ళ మాత్రమే |
| 2. | విటమిను 'సి' (100 మి.గ్రా) మాత్రలు | రెడాక్సన్ మాత్రలు | 1. కాపర్ టి లూపు పెట్టిన తర్వాత యోని నుండి రక్తస్రావము<br>2. బహిష్టు కాలములో అత్యధికముగా రక్తశ్రావము<br>3. బహిష్టు మధ్య కాలములో యోని నుండి రక్తస్రావము | - | - | - | 2 మాత్రల చొప్పున రోజుకు 2మార్లు |
| 3. | ప్రోక్లోరు పెరజీన్ 500 మి.గ్రా. క్లోరోఫినరమిస్ మేలిమేట్ 2 మి.గ్రా. పిరిడాక్సిన్ 5 మి.గ్రా. థయమీన్ 15 మి.గ్రా. | ఎమిడాక్సిన్ మాత్రలు | 1. గర్భిణితోనున్నప్పుడు వాంతులు<br>2. నోటి ద్వారా తీసుకొను గర్భ నిరోధక మాత్రలవల్ల (Oral Pills) కలిగిన వికారము (Nauses) | - | - | - | రోజుకు 1 నుండి 2 మాత్రలు |

| వరుస క్రమము | మందు (జాతియా సూత్రము | అసలు పేరు | ఉపయోగముల | మోతాదు, వాడు విధానము | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | 1-4 సం॥ | 5-9 సం॥ | 10-14 సం॥ | 15 సం॥ పైన |
| 4. | క్లోరీన్ హైడ్రేటి మిక్చర్ 1.3 గ్రా. | - | అతి తీవ్రముగా నున్న గుర్రపు వాతము (Toxenia of Pregnancy) | - | - | - | 1/2 గ్లాస్ నీటిలో 2 చెంచాలు మందు కలిపి |
| 5. | మిధైల్ ఎర్గోమెట్రీన్ 0.2 మి.గ్రా | మెథైర్జిన్ సూదిమందు | ప్రసవానంతర రక్తస్రావము | - | - | - | 1 మి.లీ. కండర ములోనికి సూది (Injection) ద్వారా |

ఆరోగ్యకార్యకర్త కిట్టులో తీసుకుపోవలసిన మందులు, తక్కిన మందులు ఉపకేంద్రము దగ్గర వుంచవలసినవి

## సంవత్సరములో పిల్లలకు లోనికి వాడు మందుల జాబితా

| క్రమ సంఖ్య | మందు | అసలు పేరు | ఉపయోగము | మోతాదు, వాడు విధానము సం॥ లోపు (పిల్లలకు) |
|---|---|---|---|---|
| 1. | బిస్మల్ కైపులిన్ మిక్చర్ | – | విరోచనములకు | అర్ధచెంచా, రోజుకి మూడు నుంచి నాల్లు సార్లు |
| 2. | కార్మినేటివ్ మిక్చర్ | – | కడుపులో నొప్పికి | రెండు చెంచాలు చొ॥న రోజుకి మూడుసార్లు |
| 3. | మెగ్నీషియమ్ హెడ్రాక్సయిడ్ మాత్రలు | మెగ్నీషియా పాలు | మలబద్ధకమునకు | సగము మాత్రను, నీటిలోగాని, పాలలో గాని కరిగించి యివ్వవలెను. |
| 4. | ఫెర్రిక్ అమ్మోనియమ్ సిట్రేట్ సిరప్ | – | రక్తహీనతకు, పోషకాహార లోపమునకు | పావు చెంచా రోజుకి రెండుసార్లు, పాలిచ్చిన తరువాత లేక ఏమైన తినుటకు పెట్టిన తరువాత |
| 5. | ఆస్పిరిన్, ఫినాసటిన్, కేఫిన్ మాత్రలు | ఎ.పి.సి మాత్రలు | మామూలు జలుబుకు జ్వరమునకు | పావు బిళ్ళ తేనెలోగాని నీటిలోగాని కరిగించి పాలిచ్చిన తర్వాత లేక ఏమైన తినిన తరువాత యివ్వవలెను. మొత్తము మోతాదు 24 గం॥లో 1 బిళ్ళను మించకూడదు. |
| 6. | టింక్చరు, కోడైన్‌కో | గ్లైకోడిన్ | పొడిదగ్గు గొంతులో నున నున్నవారికి | అర్ధచెంచా, రోజుకి మూడు సార్లు |
| 7. | సెడటివ్ యక్స్‌పెక్టరెంటు మిక్చరు | బెనడ్రిల్ ఎక్స్‌పెక్టరెంటు | కళ్లె గట్టిగా నుండి సులభముగా దగ్గుటకు వీలుకాకుండా దగ్గుచున్నపుడు | అర్ధచెంచా రోజుకి మూడుసార్లు |
| 8. | ఆల్కలైన్ మిక్చరు | – | మూత్రము ఎక్కువగా వచ్చునట్లు చేయుటకు | ఒక చెంచా, ప్రతి 4 నుండి 6 గంటలకు |

| క్రమ సంఖ్య | మందు | అసలు పేరు | ఉపయోగము | మోతాదు, వాడు విధానము సం॥ లోపు (పిల్లలకు) |
|---|---|---|---|---|
| 9. | రీహైడ్రేషన్‌పొడి | క్లోరోసాల్ (ఓరోసాల్) (ఐ.సి.ఎం.ఆర్) | డీహైడ్రేషన్ యున్నపుడు | ఒక లీటరు నీటిలో ఈపొడిన కరిగించి, 5 నుంచి 6 చెంచాలు ప్రతి 10నుంచి15 నిముషములకు. |

ఆరోగ్య కార్యకర్త కిట్టులో తీసుకొని పోవలసినవి. తక్కిన మందులు ఉపకేంద్రములో నుండును.

## పైపూతకు వాడు మందుల జాబితా

| క్రమ సంఖ్య | మందు (జాతీయ సూత్రము) | అసలు పేరు | ఉపయోగములు | వాడు విధానము |
|---|---|---|---|---|
| 1. | సాల్ఫానిలమైడు చర్మమునకు పూయు మందు (2 శాతము) నల్ఫానిలమైడు పొడిని వ్యాస్ లైన్‌లో కలిపినది) | – | 1. చీముపట్టిన గాయములకు<br>2. కాలిన బొబ్బలకు<br>3. దోక్కుపోయిన దెబ్బలకు | దెబ్బ తగిలిన భాగముపైన పూసి కట్టుకట్టవలెను. రోజుకి మూడుసార్లు. కాలినచో తక్కువసార్లు వాడవలెను. |
| 2. | నల్ఫానిలమైడు పైన చల్లుపొడి (Dusting Powder) | నెబానల్ఫ్ | 1. అప్పుడే తగిలిన శుభ్రమైన గాయములు<br>2. చిన్న కురుపులకు | గాయమును యంటిసెప్టిక్ ద్రవముతో శుభ్రపరచవలెను దూదితో వానిని తడి లేకుండ తుడవవలెను. గాయముమీద పొడిని చల్లవలెను గాజుగుడ్డతో కట్టుకట్ట వలెను లేక అలాగే వుంచవలెను. ఇలా రోజుకు రెండు మూడుసార్లు చేయవలెను. |

| క్రమ సంఖ్య | మందు (జాతీయ సూత్రము) | అసలు పేరు | ఉపయోగములు | వాడు విధానము |
|---|---|---|---|---|
| 3. | నల్ఫాసలిటమెడ్ కంటి లోను, చెవిలోను వేసుకొను చుక్కల మందు. (10 శాతము నల్ఫాసినమైడ్ పొడిని, శుభ్రపర్చిన మంచి నీటిలో కలిపిన ద్రవము) లేనిచో రోగిని ప్రాధమిక | లోకల్ | 1. కండ్ల కలక, ఇతర కంటి జబ్బులకు<br>2. కను రెప్పమీద వచ్చే "కురువునకు"<br>3. చెవి నొప్పికి<br>4. చెవిలో చీముకారునప్పుడు | బోరిక్ ద్రవముతో వ్యాధి సోకిన కంటిని శుభ్రపర్చి 2 చుక్కల మందును కంటిలో వేయవలెను<br>చెవి: వ్యాధిసోకిన చెవిని దూదిపించముతో శుభ్రపరచి 2 చుక్కల మందును చెవిలో వేయవలెను. ఇలా రోజుకు మూడుసార్లు చొప్పున 7 రోజుల వరకు వేయవలెను.<br>ఈ వైద్యము వలన బాద నివారణ ఆరోగ్య కేంద్రమునకు పంపవలెను. |
| 4. | టెట్రాసైక్లిన్ కంటి ఆయింట్‌మెంట్ (1 శాతము టెట్రాసైక్లిన్ మెత్తని లానోలిన్‌లో కలిపినది.) | – | 1. కండ్ల కలక ఎక్కువ బాధాకరముగ నున్నవుడు<br>2. ట్రకోమాకు. (కొయ్య కండ్లవ్యాధి) | వ్యాధిసోకిన కంటిని శుభ్రపరచి, కంటికి ఆయింటు మెంటును పెట్టవలెను. రోజుకి 4సార్లు చొ॥న 3 రోజుల వరకు చేయవలెను. |
| 5. | సిల్వర్‌నైట్రేట్ కంటి చుక్కల మందు (3 శాతము సిల్వర్ నైట్రేట్ ద్రవము) | ఆర్జిరాల్ | 1. పుట్టిన చంటిపిల్లలందరికి వచ్చు సెగవ్యాధి (గనేరియా) పిల్లల కండ్లకు సోకకుండా, మందు జాగ్రత్త చర్యగా<br>2. కండ్లకలకకు | పుట్టిన వెంటనే బిడ్డ కండ్లలోను 1 చుక్క చొప్పున మందు వేయవలెను. ఒక్కొక్క కంటిలో రెండు చుక్కల వంతున రోజుకి మూడు సార్లు చొ॥ 15 రోజుల వరకు వేయవలెను. |

| క్రమ సంఖ్య | మందు (జాతీయ సూత్రము) | అసలు పేరు | ఉపయోగములు | వాడు విధానము |
|---|---|---|---|---|
| 6. | పొటాసియమ్ పర్మాంగ నేటు స్ఫటికములు (1:1000 నీటిలో కరిగిన ద్రవము) | – | 1. పాముకాటుకి<br>2. గొంతులో పూతకు<br>3. పుండ్లు, చీముగడ్డలను శుభ్రపర్చుటకు. | పాము కరిచిన భాగమును కోసి దానిపై ఈ స్ఫటికమును వుంచవలెను.<br>చల్లని నీటిలో ఉదా రంగు వచ్చు వరకు స్ఫటికములను కలువవలెను. దీనిని పుక్కిలించుటకు, గాయములను కడుగుటకు వాడవలెను. ద్రవమున తయారు చేసిన వెంటనే వాడవలెను. |
| 7. | బోరిక్ యాసిడ్ పొడి | – | 1. గాయములను శుభ్రపరచుటకు (4 శాతము)<br>2. కండ్ల కలక వచ్చినపుడు కండ్లను శుభ్రపర్చుటకు (1 నుంచి 4 శాతం)<br>3. బొడ్డును, గాయమునకు కట్టుకట్టుటకు (శుభ్రపరచి) | 100 మిల్లిలీటర్ల తాజాగా కాచి చల్లార్చిన నీటిలో 3, 4 గ్రాముల (1 చెంచా)బోరిక్ యాసిడ్ పొడిని వేసి కరిగించి ద్రవమును చేయవలెను.<br>శుభ్రమైన దూది వుండును. ఆ ద్రవములో వేయ వలెను. వీటిని చర్మమునుగాని, కంటినిగాని శుభ్ర పర్చుటకు వాడవలెను.<br>గాయమును తుడిచి అరనిమ్ము దానిమీద పొడిని జల్లిడ్రెస్ చేయవలెను. గమనిక : 5 శాతముగాని, 5 శాతముపైగాని బోరిక్ యాసిడ్ను గాయమైన ప్రదేశములలో వాడరాదు. |

| క్రమ సంఖ్య | మందు (జాతీయ సూత్రము) | అసలు పేరు | ఉపయోగములు | వాడు విధానము |
|---|---|---|---|---|
| 8. | జింక్‌బోరిక్ చల్లుపొడి (జింక్ ఆక్సయిడ్ 25 గ్రా. బోరిక్ యాసిడ్ 25 గ్రా. స్టార్చ్ పిండి) | – | 1. బొద్దును, కట్టు కట్టుటకు<br>2. గాయములను పొడిగ వుంచి<br>3. దురదలకు, ఎక్జిమాకు | గాయమును శుభ్రపర్చి దానిపై ఈపొడిని చల్లి శుభ్రమైన గాజుగుడ్డ నుంచి బ్యాండేజి వేయవలెను. లేక ప్లాస్టరుతో అతికించవలెను. |
| 9. | మెగ్నిషియమ్ సల్ఫేటు | ఎప్సమ్ సాల్టు | మురికైన గాయములను డ్రస్ చేయుటకు, కాపుటకు | 4 చెంచాలు ఈ స్ఫటికమును కొద్దిగ మరుగుతున్న నీటిలో కలుపుము. స్ఫటికములు కరుగుటకు, సరిపోవునంతటి నీటిని మాత్రమే వాడుట వలన కొన్ని స్ఫటికములు కరగకుండా మిగులును. దీనిని కావుటకు. డ్రస్సింగ్ గాను వాడవచ్చును. |
| 10. | బెంజైయిల్ బెంజాయేట్ ఎమల్షను. (25 శాతము) | అస్కబియాల్ | గజ్జి (Scabics) | 1. బ్రష్‌ను, సబ్బును వుపయోగించి గజ్జి పొక్కులన్ని విడిపడునట్టుగా నీటితో స్నానము చేయవలెను.<br>2. చర్మము కొద్ది తడిగనున్నపుడు ఈ మందును తల, మెడను వదిలి, శరీరమంతయు పూయవలెను.<br>3. కొద్దిగ అరనిమ్ము.<br>4. ఈ మందు యింకొక పూత పూయము.<br>5. ఇలాగ 24 గంటుండనిమ్ము.<br>6. శుభ్రముగ సబ్బు నీటితో స్నానము చేయవలెను.<br>7. శుభ్రమైన బట్టలు మార్చి వేసికొనవలెను.<br>8. ఇలాగ 3 రోజులు చేయవలెను. సాధ్యమైతే బట్టలు, వడకలు, వుడక బెట్టి ఉతకవలెను. |

| క్రమ సంఖ్య | మందు (జాతీయ సూత్రము) | అసలు పేరు | ఉపయోగములు | వాడు విధానము |
|---|---|---|---|---|
| 11. | బెంజోయిక్ సాలిసిలిక్ ఆయింట్‌మెంట్ (మలాము) (బెంజాయిక్ యాసిడ్ 1.50గ్రా. సాలిసిలిక్ యాసిడ్0.75 వ్యానలైన్ బేస్ 25 గ్రా. | విట్‌పీల్డ్ ఆయింట్‌మెంట్ | తామర, మరియు ఫంగస్ వలన సోకు చర్మ రోగ ములకు. | వ్యాధిసోకిన, పొడిగనున్న చర్మభాగము మీద రోజుకి 4 సార్లు 1 వారము వరకు దీనిని పూయవలెను. |
| 12. | జన్షియను వైలేటు (2 శాతము బంషియను వైలేటు శుభ్రమైన నీటిలో నీటిలో కలిపినది) | – | 1. గాయములకు, బొబ్బలకు, వుండ్లకు.<br>2. కాలినపుడు (వ్యాస్‌లెస్‌తో కలిపి)<br>3. నాలుక, నోటిపూతలకు<br>4. ఫంగస్ వలన వచ్చు వ్యాధులకు ఉదా॥ త్రష్ | 1. వ్యాధి సోకిన భాగమును శుభ్రమైన నీటిలో కడుగ వలెను దూది వుండతో దీనిని వ్యాధిసోకిన భాగమునకు పూసి దానిపై డ్రస్ చేయవలెను. ఇలా రోజుకి మూడుసార్లు చేయవలెను.<br>2. దీనిని వ్యాస్‌లైన్‌తో కలిపి కాలిన ప్రదేశమున పూయవలెను. పొడిగాడ్రస్ చేయుము.<br>3. 4 దూది వుండతో వ్యాధి సోకిన మ్యూకస్ పొరపై దీనిని పూయవలెను. |
| 13. | మెర్క్యురోక్రోమ్ (2 శాతము మెర్క్యురిక్ క్లోరైడ్ ఆవిరి చేసి చల్లార్చిన నీటితో కలిపినది) | – | 1. తాజా కోతలకు, గీచుకు పోయినపుడు<br>2. బొద్దును డ్రస్ చేయుటకు | గాయమును శుభ్రమైన నీటితో కడిగి ఆరనిమ్ము. మెర్క్యురోక్రోమ్‌ను దూదితో పూయుము. శుభ్రముగా డ్రస్ చేయుము. లేక అలాగ యుండనిమ్ము. నోటిలో మెర్క్యురోక్రోమ్‌ను పూయకూడదు. |

| క్రమ సంఖ్య | మందు (జాతీయ సూత్రము) | అసలు పేరు | ఉపయోగములు | వాడు విధానము |
|---|---|---|---|---|
| 14. | టించరు అయోడిన్ (2.5 శాతము అయోడిన్ శుద్ధి చేసిన స్పిరిట్‌లో కలిపినది) | – | 1. చర్మము పెచ్చురేగినపుడు<br>2. చిన్న గాయములకు.<br>3. తామరకు. | చర్మమును శుభ్రపరచుము. ఆయోడిన్ టించరును దూది వుండతో వూయుము. రోజుకొకసారి శుభ్రపర్చి కట్టు కట్టవలెను. లేదా అలానే వుంచవలెను. టించరు ఆయోడిన్ నోటిలో వూయకూడదు. కొంత మంది రోగులకు ఆయోడిన్ వూసిన తరువాత పడక, దద్దురులు లేవవచ్చును. |
| 15. | టించరు. బెంజాయిన్ కో | – | 1. కొత్తగా తెగిన గాయములు<br>2. పైపై తగిలిన వాటికి<br>3. నలిగిన గాయములకు | అంటిసెప్టిక్ లోషన్‌తో శుభ్రపర్చి దూదితో తుడిచి ఆరనీయవలెను. గాయము పై నన్నని దూదిపొరనుంచి, టించరు బెంజాయిన్‌తో తడుపుము. స్పిరిట్ అవిరి అయి బెంజాయిన్ గాయమునకు. అంటివుండును. బాహ్యప్రదేశము నుండి గాయమును వేరుపరుచును. దీనిని 2 రోజులుంచి స్పిరిట్‌తో తీయవలెను. |
| 16. | యాంటి సెప్టిక్‌లోషను (క్లోర్ హైక్సాడిన్ గ్లూకోవేటు 1.5 శాతము, సెట్రిమైడ్ 3 శాతము) | సావ్లాన్ | 1. ఇంజక్షన్ సూది వేయు ముందు చర్మమును శుభ్రపరచుటకు<br>2. గాయములను, పుండ్లను శుభ్రపరుచుటకు.<br>3. కాన్పు సమయమున పెరినియం తుడుచుటకు<br>4. ఐయుడిని స్టెరిలైజు చేయుటకు | 1.2.3.: 2,5మి.లీటర్లు (నగము చెంచా) లోషన్‌ను 100 మి.లీటర్ల వేడి నీటిలో కలువవలెను. దూది పించములను లోషన్‌లో వేయవలయును. దెబ్బతగిలిన చర్మ భాగమును ఈ పించములతో తుడువవలెను. 4: 15 మి.లీటర్లు (3 చెంచాలు) లోషన్‌ను 10 మి.లీ. వేడినీటిలో కలుపవలెను ఐ.యు.డిలను వాడుటకు, ముందు కడిగి 24 గం॥ సొల్యూషన్‌లో నుంచివలెను. వాడక పోయిన వాటిని మరల లోషన్‌లో ఉంచి మరల స్టెరిలైజ్ చేయవలెను. |

| క్రమ సంఖ్య | మందు (జాతీయ సూత్రము) | అసలు పేరు | ఉపయోగములు | వాడు విధానము |
|---|---|---|---|---|
| 17. | మెథిలేటెడ్ స్పిరిట్ | – | 1. సూది వేయు ముందు చర్మమును శుభ్రపర్చుటకు<br>2. టించరు బెంజాయిన్ కట్టును తీసివేయుటకు. | మెథిలేటెడ్ స్పిరిట్‌తోగాని, యాంటిసెప్టిక్ లోషన్‌తో కాని చర్మమును తుడవకూడదు. ఎందుకనగా యివి వ్యాక్సిన్‌ను నాశనము చేయును. |
| 18. | తెల్లవ్యాస్‌లైన్ | – | 1. కాలినప్పుడు<br>2. రెక్టల్ జ్వరమానిని వాడుటకు ముందు పైన వూయుటకు (కందెనగా) | వ్యాస్‌లైనును, జన్‌షియన్ వైలేటు లోషన్‌తో కలిపి మలాముగ తయారు చేసి కాలిన భాగమునకు వూయవలెను. |
| 19. | క్యాలమెన్ లోషన్ (క్యాలమెన్ 15 శాతము జింక్ ఆక్సయిడ్ 5 శాతము, గ్లిసరిన్ 5 శాతమును గులాబి నీళ్లలో కలిసినది. | – | 1. దురదలకు, జిలలకు<br>2. "ఆర్టికేరియా" దద్దురులకు<br>3. తేనెటిగలు, కందిరీగలు కుట్టినప్పుడు | బాధవున్న భాగమునకు రోజు మూడు నుంచి నాలుగు సార్లు వూయవలెను.<br>గమనిక: ఈ మందు నీటని మూత గల్గియున్న వాటిలో నుంచి భద్రపరచవలెను. |
| 20. | మెథైల్ సాలిసిలేటు లినిమెంటు (మెథైల్ సాలిసిలేటు 13 మి.లీ. ఆరాఛిస్ నూనె 50 మి. లీటర్లతో) | – | 1. కండరముల నొప్పిక<br>2. కీళ్ళ నొప్పికి<br>3. బెణికినప్పుడు | బాధ వున్న శరీరభాగముపై ఈ లినిమెంటును వేసి మెల్లిగా రుద్దవలెను. ఆ భాగమును లింటు లేక గుడ్డతో గాని కప్పవలెను. కీళ్ళపైన ఎలాస్టిక్ బ్యాండేజి గట్టిగ నుంచి ఆ భాగమునకు విశ్రాంతి నియ్యవలెను. |

| క్రమ సంఖ్య | మందు (జాతీయ సూత్రము) | అసలు పేరు | ఉపయోగములు | వాడు విధానము |
|---|---|---|---|---|
| 21. | ఎఫ్రిడిన్ హైడ్రోక్లోరైడ్ 0.15గ్రా సోడియమ్ క్లోరైడ్ 75 గ్రా క్లోర్‌బ్యుటాల్ 75 మి.గ్రా నీరు 15 మి.లీ. | ఎఫిడ్రిన్ ముక్కులో వేయు చుక్కలు | ముక్కు దిబ్బడ వేసినపుడు | ఒకొక్క ముక్కు సిరలోనికి చుక్కలను వేయుము.<br>5 నుండి 9 సం॥లు : 1 నుండి 2 చుక్కలు<br>9 నుండి 14 సం॥లు : 2 నుండి 3 చుక్కలు<br>14 సం॥లు పై బడి : 3 నుండి 5 చుక్కలు<br>సూచన: 5 సం॥లోపు వయసున్న పిల్లల్లో ఎఫిడిస్ చుక్కల మందు వాడరాదు. |

# ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క నిత్యవసర మందుల పట్టిక

## యాంటిబయాటిక్స్ : (పెన్సిలిన్ గ్రూపు)

**(బ్యాక్టీరియా సూక్ష్మజీవులపై పనిచేయునవి)**

- ❖ అమాక్సిసిలిన్
- ❖ యాంపిసిలిన్
- ❖ బెంజితీన్ బెంజైల్
- ❖ సిఫజోలిన్
- ❖ సిఫాక్సిన్
- ❖ సిఫాక్సిడిమ్
- ❖ ప్రోకైన్ బెంజైల్ పెన్సిలిన్

## యాంటి ఫంగల్

**(ఫంగస్ సూక్ష్మజీవిపై పనిచేయునవి)**

- ❖ అమాక్సిసిలిన్
- ❖ క్లోట్రోమెక్సిజోన్
- ❖ నిస్టాటిన్
- ❖ పొటాషియం అయోడైడ్

## ఇతర యాంటి బయాటిక్స్

- ❖ అజిత్రోమైసిన్
- ❖ డాక్సీసైక్లిన్
- ❖ ఎరిత్రోమైసిన్
- ❖ జెంటామైసిన్
- ❖ నైట్రోఫూరన్‌టాయిన్
- ❖ స్ట్రెప్టోమైసిన్
- ❖ సల్ఫాడైజీన్ + ట్రైమిథోప్రిమ్

## యాంటి సెప్టిక్

**(చర్మముపై ఉన్న సూక్ష్మజీవులను నశింపజేయునవి)**

- ❖ క్లోరోహెక్సిడిన్
- ❖ ఇథనాల్
- ❖ పొవిడోన్ అయిడిన్

## యాంటి వైరల్స్

**(వైరస్ సూక్ష్మజీవిపై పని చేయునవి)**

- ❖ అబాకావీర్
- ❖ డైడానోసిన్
- ❖ ల్యామీవ్యూడిన్
- ❖ స్టావుడీన్
- ❖ నెవిరప్పీన్
- ❖ నెల్ఫినావీర్
- ❖ ఇండినావీర్
- ❖ లొపినావీర్

## యాంటి ఇన్‌ఫ్లేమేటరీ

**(నొప్పి వాపును తగ్గించునవి)**

- ❖ ఇబూప్రూఫెన్
- ❖ ఆస్ప్రిన్
- ❖ పెరాసిటమాల్
- ❖ నిమిస్యూలైడ్

## యాంటి హెలిమంతిక్స్

**(పొట్టలో పురుగులను నిర్మూలించునవి)**

- ఆల్‌బెండజాల్
- లివామిసోల్
- మెబండజోల్
- నిక్లోసోమైడ్
- పైరంటల్

## యాంటి పైరటిక్

**(జ్వరమును తగ్గించునవి)**

- పెరాసిటమాల్
- అసిటోఫినోమిన్

## యాంటి ఫైలేరియాసిస్

**(బోధకాలును నిర్మూలించునవి)**

- డైఇథైల్ కార్బోమిజీన్
- అయివర్‌మెక్లిన్
- సురామిన్ సోడియం

## యాంటి హైపర్‌టెన్షన్

**(అధిక రక్తపోటును తగ్గించునవి)**

- అమిడోపిన్
- అటినలాల్
- ఇనల్‌ప్రిల్
- హైడ్రలజిన్
- హైడ్రోక్లోరోథైయజైడ్
- మిథైల్‌డోపా
- సోడియంనైట్రోప్రూసైడ్
- క్యానామైసిన్
- స్ట్రెప్టోమైసిన్
- రిఫాంపసిన్ + ఐసోనియోజెడ్
- రిఫాంపసిన్ + ఐసోనియోజెడ్ + ఇథమబ్యూటాల్
- రిఫాంపసిన్ + ఐసోనియోజెడ్ + పైరజినమైడ్
- రిఫాంపసిన్ + ఐసోనియోజెడ్ + పైరజినమైడ్ + ఇథమబ్యూటాల్

## యాంటి మలేరియా

**(మలేరియా చికిత్సకు ఉపయోగించు మందులు)**

- క్లోరోక్విన్
- అమిడోక్విన్
- ఆర్టిమిథెర్
- డాక్సిసైక్లిన్
- మెఫ్లోక్విన్
- ప్రిమాక్విన్
- క్వినైన్
- సల్ఫాడాక్సిన్ + పైరిమిథిన్

## యాంటి లెప్రసి

**(కుష్ఠ చికిత్సకు ఉపయోగించు మందులు)**

- క్లోఫాజిమైన్
- డాప్‌సోన్
- రిఫాంపసీన్

(మలేరియాను నివారించునవి)

- ❖ క్లోరోక్విన్
- ❖ డాక్సిసైక్లిన్
- ❖ మెఫ్లోక్విన్

## యాంటి టి.బి

(క్షయవ్యాధి చికిత్సకు ఉపయోగించు మందులు)

- ❖ అమికసిన్
- ❖ రిఫాంపసిన్
- ❖ ఇథమబ్యూటాల్
- ❖ ఐసోనియాజిడ్ + ఇథమబ్యూటాల్

## జనరల్ అనస్తటిక్స్

(స్పృహను కోల్పోవునట్లు చేయు మందులు)

- ❖ హాలోథేన్
- ❖ కిటామిన్
- ❖ నైట్రాక్స్ ఆక్సైడ్
- ❖ థయోపెంటాల్

## లోకల్ అనస్తటిక్స్

(స్పృహను కోల్పోవునట్లు చేయు మందులు)

- ❖ బ్యూపివాకేన్
- ❖ ఎఫిడ్రిన్
- ❖ లిడోకేన్
- ❖ లిడోకేన్ + ఎఫినెఫ్రిన్

## ప్రీమెడికేషన్ మందులు

(శస్త్ర చికిత్సకు ముందు ఇచ్చు మందులు)

- ❖ అట్రోపిన్
- ❖ డైజీపామ్
- ❖ మార్ఫిన్
- ❖ ప్రోమిథజీన్

## యాంటి యాసిడ్

(జీర్ణాశయములోని మంటను తగ్గించునవి)

- ❖ అల్యూమినియం హైడ్రాక్సైడ్
- ❖ రానిటిడిన్
- ❖ మెగ్నీషియం హైడ్రాక్సైడ్

## యాంటి ఎమిటిక్

(వాంతులు తగ్గించునవి)

- ❖ మైటెక్లోప్రామైడ్
- ❖ ప్రోమిథిజీన్

## యాంటి డయేరియల్

(అతిసారము తగ్గించునవి)

- ❖ జింక్ సల్ఫేట్ (చిన్నపిల్లల్లో)
- ❖ కొడిన్ (పెద్దవాళ్ళల్లో)

## యాంటి కన్వల్‌సెంట్

(మూర్ఛలను తగ్గించునవి)

- ❖ కార్బామజిపిన్
- ❖ డైజీఫామ్
- ❖ ఇథోసస్సిమైడ్
- ❖ మెగ్నీషియం సల్ఫేట్
- ❖ ఫినన్‌టాయిన్

## కార్టికోస్టిరాయిడ్స్

- ❖ అమిలోరైడ్
- ❖ ఫ్లూరోసిమైడ్
- ❖ హైడ్రోక్లోరోథైయోజైడ్
- ❖ మ్యానిటాల్
- ❖ స్పైరినోలాక్లోన్

## అనల్జస్టిక్స్

**(నొప్పిని తగ్గించు మందులు)**

- ❖ ఇబూప్రూఫెన్
- ❖ పారాసిటమాల్
- ❖ ఆస్ప్రిన్

**(మత్తుని కలిగించి నొప్పిని తగ్గించు మందులు)**

- ❖ మార్ఫిన్
- ❖ కొడీన్

## బ్రాంకోడైలేటర్స్

- ❖ థియోఫిలిన్
- ❖ అమినోఫిలిన్
- ❖ పాల్బ్యూలమాల్
- ❖ ఎపినెఫ్రిన్

## మిడ్రియాటిక్

**(కనుపాపలను వెడల్పు చేయు మందులు)**

- ❖ అట్రోపిన్
- ❖ ఎఫినెఫ్రిన్

## మయాటిక్స్

**(కనుపాపలను ముడుచుకొను చేయు మందులు)**

- ❖ అసిటోజొలమైడ్
- ❖ పైలోకార్పిన్

## మజిల్ రిలాక్సెంట్

**(కండరములను సడలింపు చేయు మందులు)**

- ❖ ఆల్క్యురోనియం
- ❖ నియోస్టిగ్మిన్
- ❖ పైరోస్టిగ్మిన్

## హార్మోనల్

**(కుటుంబ నియంత్రణలో నోటి ద్వారా ఇచ్చు మాత్రలు)**

- ❖ ఇథినైల్ ఈస్ట్రోడియాల్ + లీవోనార్జిస్ట్రాల్
- ❖ ఇథినైల్ ఈస్ట్రోడియాల్ + నార్ఇతిస్ట్రోన్
- ❖ లివోనాజిస్ట్రోన్

**(పురుష హార్మోన్)**

- ❖ టెస్టోస్టిరాన్

## ఇంజక్షన్ ద్వారా ఇచ్చు హార్మోనులు

- ❖ నార్ఇతిస్ట్రోన్ + ఇనాన్‌టేట్

## స్త్రీహార్మోనులు

- ❖ ఇతినైల్ ఈస్ట్రిడియాల్
- ❖ నార్ఇతిస్ట్రోన్ + మెడ్రోఆక్సిప్రొజిస్ట్రాన్

## థైరాయిడ్ హార్మోనులు

- ❖ లివోథైరాక్సిన్
- ❖ పొటాషియం అయోడైడ్
- ❖ ప్రొపైల్‌థైయోరిసిల్

## వాటర్ ఎలక్ట్రోలైట్స్

**(నిర్జలీకరణములో వాడు లవణములు / మినరల్స్)**

- ❖ గ్లూకోజ్
- ❖ గ్లూకోజ్ + సోడియం క్లోరైడ్
- ❖ పొటాషియం క్లోరైడ్
- ❖ సోడియం లాక్టేట్
- ❖ నార్మల్ సిలైన్

## ఆక్సీటాక్సిన్

**(గర్భాశయమును సంకోచింపజేయు మందులు)**

- ఎర్గోమెట్రిన్
- మిఫీప్రిసిటోన్ + మిసోప్రెస్టాల్
- ఆక్సిటోసిన్

## వ్యాక్సిన్

**(వ్యాధి నివారణ టీకాలు)**

- బిసిజి వ్యాక్సిన్
- డిఫ్తీరియా వ్యాక్సిన్
- హెపటైటిస్ – ఎ వ్యాక్సిన్
- హెపటైటిస్ – బి వ్యాక్సిన్
- జె.ఇ. వ్యాక్సిన్
- మీజిల్స్ వ్యాక్సిన్
- పోలియో వ్యాక్సిన్
- మమ్స్ వ్యాక్సిన్
- టెటనస్ వ్యాక్సిన్
- రోటావైరస్ వ్యాక్సిన్

## సైకియాట్రీ మందులు

**(మానసిక వ్యాధులకు మందులు)**

- క్లోరోప్రోమజీన్
- ఫ్లూఫిజీన్
- అమీట్రిప్టలిన్
- ఫ్లూఆక్సిటిన్

## విటమిన్స్ మరియు మినరల్స్

- ఆస్కార్బిక్ యాసిడ్
- కాల్షియం గ్లూకోనేట్
- ఎర్గోకాల్సిఫిరాల్
- అయోడిన్
- నికోటినమైడ్
- పైరిడాక్సిన్
- రెటినాల్
- రైబోఫ్లేవిన్
- సోడియంఫ్లోరైడ్
- థైయామిన్

## ట్రాంక్యులైజర్

**(మానసిక ఆందోళనను తగ్గించు మందులు)**

- డైజీపామ్
- బెంజోడైజీపామ్

## అసలు ఇవ్వకూడని మందులు

- యాంటీ క్యాన్సర్ మందులు
- విటమిన్ – ఎ మందులు
- వాంతులకు ఉపయోగించు థాలిడమైడ్
- యాంటీ ఫంగల్
- యాంటీ హెలిమంథిక్

## అవసరమైనప్పుడు ఇవ్వవలసిన మందులు

- యాంటీ ఇన్ఫ్లామెంటరీస్ (ఉమ్మనీరును తగ్గించును చివరి నెలలో ఇవ్వకూడదు)
- టెట్రాసైక్లిన్ (పిండము యొక్క పళ్ళను పసుపు రంగుగా మార్చును
- స్ట్రెప్టోమైసిన్ (వినికిడిని తగ్గించును)
  క్లోరోమాఫినకాల్ (రక్తహీనతను కలుగజేయును)